యిందు నక్షత్రాంతరముంను దాహరణము - అశ్వినీ భరణీ కృత్తికాః పాదం మేషం-కృత్తికా త్రయః పాదాః రోహిణీ మృగశిరార్ధం వృషభం-మృగశిరార్ధం-ఆర్ద్రా-పునర్వసు త్రయో మిథునం-పునర్వసు పాదం పుష్యమి ఆశ్రేషాంత్యం కర్కాటకం- మఖపుబ్బ ఉత్తరాః పాదం సింహం - ఉత్తరా త్రయోః-పాదం హస్త చిత్రార్ధం కన్యా - చిత్రార్ధం స్వాతిః విశాఖ త్రయస్తులా-విశాఖ పాదం అనూరాధా జ్యేష్ఠాంత్యం వృశ్చికం మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ పాదం ధనుః - ఉత్తరాషాఢ త్రయః పాదాః శ్రవణ ధనిష్ఠార్ధం మకరం ధనిష్ఠార్ధం శతభిష పూర్వాభాద్ర త్రయః కుంభం-పూర్వాభాద్ర పాదం ఉత్తరాభాద్ర రేవత్యంతం మీనం- ఈ క్రమాన నే దెలుసుకొనేది అంశ లక్రమము-యిరువదేడు నక్షత్రములకు-౧౦౮- పాదములు గనుక తొమ్మి ది పాదములు మేషాది రాసులకు చున్నవి-ఉదాహరణము - అశ్వని మొదటి పాదమునకు మేషాంశము-రెండవ పాదమునకు వృషభాంశము - మూడవ పాదము నకు మిథునాంశము- నాలుగవ పాదమునకు కటకాంశము - భరణి మొదటి పాదమునకు- సింహాంశము- యీక్రమముగా - ౧౦౮ - పాదములకు తొమ్మిది ఆవర్తనాలు జూచుకునేది॥ ... . ॐ

మేషాదిరాసులు.

శ్లో॥ మేషో గౌర్మిథునం కర్కిః హరిః కన్యా వణిక్ తతః । కాపీ నక్రో ఘటో మీనో మేషాదితో భవేత్ ॥ టీ॥ మేషః- మేషము-గౌః - వృషభము. మిథునః మిథునము-కర్కిః-కర్కాటకము-హరిః-సింహము-కన్యా- కన్య-వణిక్- తుల- అళిః-వృశ్చికము-ధనుః ధనుస్సు-నక్రః-మకరము-కుంభః కుంభము - అంత్యః- మీనము-మేషాతః-మేష-మేషమే-ఆదికః- మొదలుకొని-భవేత్ - అగును॥

రాశ్యధిపతులు.

శ్లో॥ సింహస్యాధిపతిస్సూర్యః కర్కాటస్య నిశాకరః । మేషవృశ్చికయో ర్భౌమః కన్యామిథునయో బుధః । కోదండమీనయోర్మంత్రి తులావృషభయోర్భృగుః । నక్రస్య కుంభరాశేశ్చ నాయకస్సూర్యనందనః ॥ టీ॥ సింహస్య- సింహమునకు-సూర్యః-సూర్యుడు -అధిపతిః- ప్రభువు-కర్కాటస్య - కర్కాటకమునకు-నిశాకరః-చంద్రుడు-అధిపతిః-ప్రభువు-మేషవృశ్చికయోః- మేష- మేషమునకున్ను-వృశ్చికయోః-వృశ్చికమునకున్ను-భౌమః - అంగారకుడు-అధిపతిః - ప్రభువు కన్యామిథునయోః-కన్యా - కన్యారాశికిన్ని - మి

ధునరాశేః-మిధునరాశికిన్ని - బుధః-బుధుడు-అధిపతిః - ప్రభువు-కోదండ-ధ
నుస్సుకున్ను-మీనరాశేః-మీనరాశికిన్ని-మంత్రీ- బృహస్పతి-అధిపతిః - ప్ర
భువు-తులావృషభరాశ్యోః-తులా-తులకున్ను- వృషభరాశేః-వృషభమునకు
న్ను-భృగుః-శుక్రుడు- అధిపతిః-ప్రభువు-నక్రస్య- మకరరాశిన్ని- కుంభ
రాశేశ్చ- కుంభరాశికిన్ని - సూర్యనందనః- శనైశ్చరుడు-నాయకః - ప్రభు
వు- యీమేషాదిరాసులకు- క్రమముగా యీ అధిపతులనుజూచుకొనేది॥

మేషాదిరాశిఘటికాప్రమాణములు.

టీ॥ ప్రతిదేశములయందున్నఘటికా ప్రమాణములు వేరువేరులై యు
న్నవియెట్లన్నను - భూమి నిమ్నోన్నతమైనందువ ఆయా ప్రాంత్యముల
యందు మేషతులామాసప్రవేశములకు ధ్యాహ్నకాలసూర్యచ్ఛాయయుం
డగానపుడు సూర్యసిద్ధాంతప్రకారముద్వాదశాంగుళప్రమాణమైనశంకునే
ర్పాటుసేసి-గణితముచేయగా- ఆయాదేశములకు విషువచ్ఛాయబుట్టును-
అయావిషువచ్ఛాయవలన - ఆయాదేశములకు - మేషాదిఘటికాప్రమాణ
ములు- వేరువేరై యున్నవి - యీకల్యాణనగరమునందు విషువచ్ఛాయాప్ర
మాణము-౨-౮-౫-నఖమ్నా విషుచ్ఛాయా - అనేశాస్త్రరీత్యా- విషువచ్ఛా
యనువుంచిగణితము చేసిచూడగా - ఈదేశములకు నిశ్చయమైన మేషాదిఘ
టికాప్రమాణములు॥ ... ... *

శ్లో॥వస్వబ్ధిత ప్రాః శరశైలపక్షాగుణేందు రామాః గుణదైవతాని । కృ
శానుదంతాపసుఖాగ్నయస్సు వ్యమేషాదిషశ్వ్యత్రక్రమతఃపరేష్యః॥ అనే
ప్రమాణముచే॥టీ॥ మేషరాశికి -౪- ౮ -వృషభరాశికి ౪-౩౫-మిధునరాశికి
౫-౧౩-కటకరాశికి-౫-౩౩- సింహరాశికి ౫-౨౨-కన్యారాశికి-౫-౮-తులా
రాశికి-౬-౭-వృశ్చికరాశికి-౫-౨౨-ధనూరాశి-౫-౩౩-మకరరాశికి-౫-౧౩
కుంభరాశికి-౪-౩౫- మీనరాశికి-౪-౮- అనియీరీతిగానే మేషాదిలగ్న ప్ర
మాణములనుతెలియతగ్గది॥ ... ... *

కొందరు.

శ్లో॥మీనమేషౌ చతుర్దండీ గోకుంభౌ చతుగర్ధకం। పంచపాదోయుగ్మ
మృగౌ పంచార్ధం చాపకీటౌ కొపిః సింహకౌ పంచార్ధం పంచపాదస్తు
లాంగనే మేషాదీనాం తులగ్నా నాంమాన మేవం బుధైః॥ టీ॥ మీనమే
షములు-౪-ఘటికలుగలవి-గోకుంభౌ-వృషభకుంభములు-౪-౩౦-ఘటికయ

లుగలవి-యుగ్మన్నృగౌ-మిధునమకరములు-౫-౧౫-ఘడియలుగలవి చాపకర్కా సౌధనుఃకటకములు-౫-౩౦-ఘడియలుగలవి-కాన్నిపింహౌచ-వృశ్చిక-సింహ ములున్ను-౫ ౩౦ - ఘడియలు-తులాంగనే-తులాకన్యాలగ్నములు-౫-౧౫ ఘడియలుగలవి- అని- ఈప్రకారముగా మేషాదిలగ్న ప్రమాణమును తెలియవలెను-ఇదిదేశాంతరవిషయము॥ ... ... *

చరస్థిరద్విస్వభావ రాసులు.

శ్లో॥ చరస్థిరద్విస్వభావా మేషాదిః క్రమశోభవేత్॥ టీ॥ మేషాదిః-మేషము మొదలైనలగ్నములు- క్రమశః-వరుసగాను-చరద్విస్వభావాః-చర-చరమును-స్థిర-స్థిరమును-ద్విస్వభావః-ద్విస్వభావమును సేరుగలవి-భవేత్-అగును-అనగా-మేషము-చరము-వృషభము స్థిరము-మిధునము-ద్విస్వభావము-ఈవిధముగా-మేషము మొదలు- మీనపర్యంతము మూడుమూడు రాసులుగణన చేయగా చరస్థిరద్విస్వభావ రాసులసంజ్ఞదెలియుచున్నది॥ ... ... *

లగ్నములత్యాజ్యములు.

శ్లో॥ అజవృషభధనుఃకన్యకాదౌభుజంగః ఝషమకరతులీరేవృశ్చికాంతే చ రాహుః-మిధునఘటతులానాంసింహమధ్యే తుగృధ్రస్సకలమునిమతం స్యాత్సర్వకార్యేషు వర్జ్యం॥ టీ॥ అజవృషభధనుఃకన్యకాదౌ- మేష-వృషభ-ధనుః-కన్యాలగ్నములకు-ఆదౌ-లగ్నముదయించినది మొదలగగడియవరకు భుజంగః-భుజంగమనెడివర్జ్యము-ఝషమకరతులీరేవృశ్చికాంతే- మీనమకరకర్కాటవృశ్చికరాసులకు-అంతే-కడపటనరగడియకలదనగా-రాహుః-రాహుత్యాజ్యము - మిధునఘటతులానాం-మిధునకుంభతులాలగ్నములకు- సింహమధ్యే-సింహః-సింహమునకు-మధ్యే- ఈరాసులుదయించిన సగభాగమునకు- గృధ్రః-గృధ్రమనెడిత్యాజ్యము-సర్వకార్యేషు-సకలపనులయందు-వర్జ్యం త్యాజ్యము-సకలమునిమతం అంతరిబుషీశ్వరులమతము- స్యాత్-అగును॥

ఉచ్చనీచరాసులున్నూపరమోచ్చపరమనీచభాగలున్ను.

శ్లో॥ అజవృషభమృగాంగనాకులీరాఃఝషవణిజౌ చదివాకరాదితుంగాః దశశిఖిమనుయుక్తిథీంద్రియాంశైస్త్రిసవకవింశతిభిశ్చతేస్తనీచాః॥ టీ॥ అజ-మేషము-వృషభ-వృషభము-మృగ-మకరము-అంగనా-కన్యా- కులీరాః-కర్కాటకము ఝష-మీనము-వణిక్-తుల-ఈఏడురాసులు-దివాకర-సూర్యుడే- ఆది మొదలుగాగలిగిన-చంద్ర-కుజ-బుధ-గురు-శుక్ర- శనులకు- తుంగాః- ఉచ్చ

స్థానములు-దశ-మేషమునందు-౧౦-భాగములు-సూర్యునికి-ఉచ్చములు-అందు పదోభాగము-పరమోచ్చభాగము-తక్కిన-౨౦-భాగములుమిత్రభాగములు-వృషభమందు-చంద్రునికి-శిఖ-మూడుభాగములు-ఉచ్చభాగములు-అందు-మూడవభాగము-పరమోచ్చభాగము-తక్కిన-౨౭-భాగములుమూలత్రికోణభాగములు-మకరమునందు కుజునికి-ముసుయక్-౨౮-భాగములు-ఉచ్చభాగములు-అందు-౨౮-దోభాగము-పరమోచ్చభాగము-తక్కిన రెండుభాగములు-మిత్రభాగములు-బుధునికి-కన్యారాశిలో-ఉద్ద-౧౫-భాగములు-ఉచ్చభాగములు-అందు పదునైదవభాగము-పరమోచ్చభాగము-తర్వాత ౫-భాగములుమూలత్రికోణభాగములు-తర్వాత-౧౦-భాగములు-స్వక్షేత్రభాగములు-బృహస్పతికికటకరాశియందు-యింద్రియ-౫-భాగములు-ఉచ్చభాగములు-అందు-అయిదవభాగము-పరమోచ్చభాగము-తక్కిన-౨౫-భాగములు-మిత్రభాగములు-శుక్రునికి మీనరాశియందు-౨౭-భాగములు-ఉచ్చభాగములు-అందు యిరువైయేడోభాగము-పరమోచ్చభాగము-తక్కినమూడుభాగములు-మిత్రభాగములు-శనైశ్చరునికి-తులారాశియందు-౨౦-భాగములు-ఉచ్చభాగములు-అందు యిరువదోభాగముపరమోచ్చభాగము-తక్కిన-౧౦-భాగములు-మిత్రభాగములనిక్రమముగాదెలుసుకొనేది-తర్వాత-తత్-ఆజెప్పిన-ఏడురాసులయొక్క-అస్త-పడవస్థానము-నీచాః-సూర్యాదిగ్రహములకు-నీచస్థానములు-అందు దశాదిభాగములు-పరమనీచభాగములు-యెట్లన్నను-సూర్యునికి-తులారాశియందు-౧౦ భాగములు-నీచభాగములు-అందు పదోభాగము-పరమనీచభాగము-తక్కిన-౨౦-భాగములు-శత్రుభాగములు-చంద్రునికి-వృశ్చికరాశియందు-౩-భాగములు-నీచభాగములు-అందు మూడవభాగము పరమనీచభాగము-తక్కిన-౨౭-భాగములు-శత్రుభాగములు-కుజునికికటక-రాశియందు-౨౮-భాగములు-నీచభాగములు-అందుయిరువైయెనిమిదోభాగము-పరమనీచభాగము-తక్కిన-౨-భాగములు-శత్రుభాగములు-బుధునికి-మీనరాశియందు-౧౫ భాగములు-నీచభాగములు-అందు పదునైదవభాగము-పరమనీచభాగము-తక్కిన-౧౫-భాగములు-శత్రుభాగములు-బృహస్పతికిమకరరాశియందు-౫-భాగములు-నీచభాగములు-అందు అయిదవభాగము పరమనీచముతక్కిన-౨౫-శత్రుభాగములు-శుక్రునికికన్యారాశియందు-౨౭-భాగములునీచ

ములు - అందు-యిరువైయేడో భాగము-పరమనీచము-తక్కినమూడు-శత్రు భాగములు-శనైశ్చరునికి మేషరాశియందు-౨౦-భాగములు-నీచములు-అందు యిరువదో భాగము-పరమనీచము-తక్కిన-౧౦- భాగములు శత్రు భాగములని దెలుసుకొనేది॥ . ... *

మూలత్రికోణరాసులు.

శ్లో॥ సింహోగోమేషపాథోనధనుస్త్రౌలిఘటేషుచ। రవ్యాదేర్నఖబాణేషుం చరవిర్బాణోడశస్తథా। త్రిపంచదంశతిస్సంఖ్యా భాగోమూలత్రికోణగః॥

టీ॥ రవేః-సూర్యునికి - సింహా - సింహమందు-నఖ - ౨౦ - భాగములు- మూల త్రికోణములు-తక్కిన-౧౦ -స్వక్షేత్ర భాగములు - చంద్రునికి-గో- వృషభము౦దు-ముందు జెప్పిన- ౩-భాగములు-ఉచ్చములు-తర్వాత-౨౭-భాగములు-మూల త్రికోణములు-కుజస్య-కుజునికి-మేష-మేషమందు-రవిః - ౧౨ - భాగములు-మూలత్రికోణములు-తర్వాత - ౧౮- భాగములు-స్వక్షేత్రములు-బుధస్య-బుధునికి-పాథోన-కన్యారాశియందు-ముందు జెప్పిన-౧౫- భాగములు-ఉచ్చములు-తర్వాత - ౫ - భాగములు-మూలత్రికోణములు-తర్వాత-౧౦-భాగములు-స్వక్షేత్రములు-గురోః-బృహస్పతికి-ధనుః . ధనూరాశియందు దిశః-౧౦ భాగములు- మూల త్రికోణములు-తర్వాత - ౨౦ - భాగములు-స్వక్షేత్రములు-శుక్రస్య-శుక్రునకు-తౌళి-తులయం . - త్రిపంచ - ౧౫ - భాగములు-మూలత్రికోణములు-తక్కిన-౧౫- భాగములు-స్వక్షేత్రములు-శనేః-శనైశ్చరునికి-ఘట-కుంభరాశియందు-వింశతిః-౨౦-భాగములు- మూలత్రికోణములు-తక్కిన- ౧౦ - భాగములు-స్వక్షేత్ర భాగములని - యీక్రమముగా-విదుః-దెలియుదురు॥ ... ...*

మిత్రశత్రుసమగ్రహములు.

శ్లో॥ శత్రూ మందసితౌ సమశ్శశిసుతో మిత్రాణి శేషారవేస్తీక్ష్ణాంశుర్హిమరశ్మిజశ్చసుహృదౌ శేషాస్సమాశ్శీతగోః। జీవేందూష్ణకరాః కుజస్యసుహృదో జ్ఞోరిస్సితార్కీ సమౌ మిత్రే సూర్యసితౌ బుధస్య హిమగుశ్శత్రుస్సమాశ్చాపరే॥ టీ॥ రవేః సూర్యునికి మందసితౌ-శనిశుక్రులు శత్రువులు-శశిసుతః-బుధుడు-సమః-సముడు- శేషాః-మిగిలిన-చంద్రకుజగురువులు-మిత్రాణి-మిత్రులు-శీతగోః-చంద్రునికి-తీక్ష్ణాంశుః-సూర్యుడు-హిమరశ్మిజః-బుధుడు-సుహృదౌ-స్నేహితులు- శేషాః-మిగిలిన-కుజగురుశుక్రశనులు-సమాః సములు

కుజస్య-కుజునికి-జీవేందూష్ణకరాః-జీవ-బృహస్పతియు-ఇందు-చంద్రుడును-ఉష్ణకరాః-సూర్యుడును-సుహృదః-స్నేహితులు జ్ఞః-బుధుడు-అరిః-శత్రువు-సితార్కీ-శుక్రశనులు-సమాః-సములు-బుధస్య-బుధునికి-సూర్యసితౌ-సూర్య-శుక్రులు-మిత్రే-మిత్రులు-హిమగుః-చంద్రుడు-శత్రుః-శత్రువు-అపరే-మిగిలిన-కుజ-గురు-శనులు-సమాః-సములు॥ . . ..*

శ్లో॥ సూరేస్సౌమ్యసితావరీ రవిసుతో మధ్యః పరేత్వన్యథా సౌమ్యార్కీ సుహృదౌ సమౌ కుజగురూ శుక్రస్య శేషావరీ శుక్రజ్ఞౌ సుహృదౌ సమస్సురగురుస్సౌరస్య చాన్యేరయః యే ప్రోక్తాస్సుహృదస్త్రికోణ భవనాత్తే మీ మయా కీర్తితాః॥ టీ॥ సూరేః-బృహస్పతికి-సౌమ్యసితౌ-బుధ-శుక్రులు-అరీ-శత్రువులు-రవిసుతః-శనైశ్చరుడు-మధ్యః-సముడు-పరేతు-మిగిలిన-రవి-చంద్ర-కుజులు-అన్యథా-మిత్రులు-శుక్రస్య-శుక్రునికి-సౌమ్యార్కీ-బుధ-శనులు-సుహృదౌ-స్నేహితులు-కుజగురూ-కుజ-గురువులు-సమౌ-సములు-శేషా-మిగిలిన-రవి-చంద్రులు-అరీ-శత్రువులు సౌరస్య-శనైశ్చరునికి-శుక్రజ్ఞౌ-శుక్రబుధులు-సుహృదౌ-స్నేహితులు-సురగురుః-బృహస్పతి-సమః-సముడు-అన్యే-మిగిలిన-రవిచంద్రకుజులు-అరయః-శత్రువులు-ఇతి-ఇట్లని-త్రికోణభవనాత్-త్రికోణరాసులవల్లనుంచి-అమీ-ఈ-సుహృదః మిత్రులని-యేప్రోక్తాః-యేగ్రహములు పెద్దలచే చెప్పబడ్డవో-తే-ఆమిత్రాది గ్రహములు-మయా-నాచేతను-కీర్తితాః జెప్పబడ్డవి॥ ... ...*

క్రూరసౌమ్యపురుషస్త్రీనపుంసకజాతిభేదాద్గ్రహములు.

శ్లో॥ కాలామృతే - క్రూరా భానుతమశ్శనిధ్వజకుజాశ్శుక్రార్యసౌమ్యేందవస్సౌమ్యాస్సేపురుషాః కుజార్కిగురవః రాహ్వింద్వశుక్రాస్త్రియః-తచ్ఛేషాస్తునపుంసకా [illegible] విప్రాః కుజార్కౌ నృపౌ వైశ్యౌ చంద్రబుధౌ తదన్యకులజో మందస్తువర్ణేశ్వరః॥ టీ॥ భానుతమశ్శనిధ్వజకుజాః-సూర్యరాహుశనికేత్వంగారకులు-క్రూరాః-పాపగ్రహములు-క్రూరస్వభావముగల గ్రహములనెడితాత్పర్యము-శుక్రార్యసౌమ్యేందవః-శుక్రగురుచంద్రులు-సౌమ్యాః సౌమ్యగ్రహములు-యా-3-స్ను శుభగ్రహములనియెడితాత్పర్యము-కొందరిమతమునందు బుధునికి పాపగ్రహముతో చేరినప్పుడు-శుభత్వమున్ను క్షీణచంద్రునికి పాపిత్వమున్ను-పూర్ణచంద్రునికి-శుభత్వ

మున్న - జెప్పబడియున్నది యింతకు బాలబోధిని యనెడి గ్రంథమునందు దాహరణము॥ .. .. *

శ్లో॥ బుధః పాపయుతః పాపః క్షీణచంద్రస్తథైవచ॥టీ॥కుజార్కగురవః-కుజరవిగురువులు-పుమాంసః-పురుషగ్రహములు- రాహ్వంతశుక్రాః-రాహుచంద్రశుక్రులు స్త్రియః- స్త్రీస్వభావముగలవారు-తచ్ఛేషాః-తక్కినబుధశనికేతువులు-నపుంసకాః-నపుంసకస్వభావముగలవారు-- శుక్రగురూ-గురుశుక్రులు-విప్రౌ- బ్రాహ్మణగ్రహములు-కుజార్కౌ - రవి కుజులు-నృపౌ-క్షత్రియజాత్యధిపతులు -చంద్రబుధౌ-చంద్రబుధులు-వైశ్యౌ-వైశ్యజాత్యధిపతులు మందస్తు శనైశ్చరుడైతే-తదన్యకుజః-తత్ -ఆబ్రాహ్మణక్షత్రియవైశ్యకులములకంటె అన్యమైనకులమందుబుట్టిన-వర్ణేశ్వరః-శూద్రవర్ణాధిపతి - శూద్రవర్ణాధిపతి - అనగా శూద్ర కులాధిపతి యనెడి తాత్పర్యము॥ .. .. *

నవగ్రహముల యొక్క ధాత్వాదివర్ణములు.

శ్లో॥బృహజ్జాతకే॥రక్తశ్యామో భాస్కరో గౌరఇందుర్నాత్యుచ్చాంగో రక్తగౌరశ్చశుక్రః।దూర్వాశ్యామో జ్ఞో గురుగౌరగాత్రః। శ్యేతశ్శుక్రో భాస్కరిః కృష్ణదేహః॥టీ॥ భాస్కరః-సూర్యుడు-రక్తశ్యామలవర్ణమైనపొటలపువ్వువర్ణముగలవాడు - ఇందుః-చంద్రుడు-గౌరః-శ్వేతవర్ణముగలవాడు-వక్రః-అంగారకుడు-నాత్యుచ్చాంగః-అతిపొడుగైనవాడుగాక-రక్తగౌరః-పద్మపత్రంవంటియెరుపుగలవాడు-జ్ఞః-బుధుడు-దూర్వాశ్యామః-దూర్వాశ్యామలవర్ణముగలవాడు- గురుః-బృహస్పతి-గౌరగాత్రః-పసుపుఛాయగలవాడు-శుక్రః-శుక్రుడు- శ్వేతః- తెలుపువర్ణముగలవాడు-భాస్కరిః శనైశ్చరుడు-కృష్ణదేహః-నలుపువర్ణమైనదేహముగలవాడు॥ ... *

శ్లో॥ రాహుస్తుధూమ్రవర్ణశ్చ - చిత్రవర్ణోథ్వజస్స్మృతః॥టీ॥ రాహుస్తు-రాహువైతేను-ధూమ్రవర్ణః-ధూమ్రవర్ణము - ధ్వజః-కేతువుచిత్రవర్ణః-మంచిచిత్రవర్ణముగలవాడు॥ ... . *

శ్లో॥ త్రిదశత్రికోణచతురస్రసప్తమాన్యవలోకయంతి చరణాభివృద్ధితః-రవిజామరేజ్యరుధిరాః పరే చ యే - క్రమశో భవంతి కిల వీక్షణాధికాః॥టీ॥ రవిజ-శనైశ్చరుడు - త్రిదశ-తానున్నరాశికి-తృతీయదశమస్థానములందున్న గ్రహములను ఒకచరణాభివృద్ధితః పాదవృద్ధిచేత చూచును. జపలాదే

యంతి-జూచును-అనగా-శనైశ్చరుడు-మూడవ ఇంటిని న్నిపదో-యింటినిన్ని పాదదృష్టిచేత విశేషముగా జూచునని యెడి తాత్పర్యము-అమరేజ్యః- బృహస్పతి- త్రికోణ-తానున్నరాశికి పంచమనవమరాశులనున్ను - అందున్న గ్రహములనున్ను అర్ధదృష్టిచేతను విశేషముగా- అవలోకయంతి-జూచును-అనగా-గురువు అయినవాడు - ఇంటినిన్ని తొమ్మిదవ- ఇంటినిన్ని - అర్ధదృష్టిచేత-జూచునని యెడి తాత్పర్యము-రుధిరః-అంగారకుడు-చతురశ్రమ-నాలవరాశినిన్ని - అష్టమరాశినిన్ని - అందున్న గ్రహములనున్ను త్రిపాదదృష్టిచేత విశేషముగా-అవలోకయంతి-జూచును-అనగా- అంగారకుడు నాలవ రాశినిన్ని - యెనిమిదవ రాశినిన్ని విశేషముగా త్రిపాదదృష్టిచేత జూచునని తక్కిన గ్రహములు పూర్వోక్త గ్రహములున్న తాముండే రాశికి యేడవ రాశినిన్ని అందున్న - గ్రహములనున్ను చూతురని తాత్పర్యము॥ ... ...*

అంధకబధిరపంగురాశులు.

శ్లో॥ మేషాదిచాంధకం షట్కం చత్వారో బధిరాస్తథా।ద్వౌచపంగూనవిజ్ఞేయౌ।తద్భేదాః పరికీర్తితాః॥ టీ॥ మేషాది-మేషము మొదలుషట్కం - ఆరు రాసులు-అంధకం-గుడ్డిరాసులు-తథా- అటుతర్వాత-చత్వారః-నాలుగు రాసులు-బధిరాః-చెవిటిరాసులు-తథా-అటుతర్వాత-ద్వౌచ-రెండు రాసులున్ను - పంగూ-కుంటిరాసులని-విజ్ఞేయౌ-తెలియదగినవి-తద్భేదాః - ఆ రాసుల భేదములు-పరికీర్తితాః- చెప్పబడినవి॥ .. .. *

తాత్పర్యము-మేషము మొదలుకన్యారాశివరకు- గుడ్డిరాసులు పిమ్మట తులావృశ్చికధనుర్మకరరాసులు చెవిటిరాసులు- పిమ్మట కుంభ మీనములు కుంటిరాసులు ఈ రాసుల భేదములు తెలియజేయుచున్నాము.

శ్లో॥ అజోవృషోమృగేంద్రశ్చ అర్ధరాత్రే మహాంధకాః- యుగ్మాంగనాకుళీరాశ్చ మధ్యాహ్నే చాంధకాస్మృతాః - ఇత్యేవం కాలభేదేన శుభదాశ్చ ప్రకీర్తితాః॥ టీ॥ అజః- మేషము వృషః-వృషభము -మృగేంద్రశ్చ-సింహమును-మధ్యరాత్రే-అర్ధరాత్రియందు-మహాంధకాః- మిక్కిలి గుడ్డిరాసులు -యుగ్మాంగనాకుళీరాః-మిథునకన్యాకర్కాటకములు-మధ్యాహ్నేచ- మధ్యాహ్నకాలమందున్ను - అంధకాః- గుడ్డిరాసులని స్మృతాః- చెప్పబడినవి-ఇతి-ఇట్లు-ఏవం- ఈకాలభేదేన-కాలభేదము చేతను-శుభఫలములిచ్చువిగా-ప్రకీర్తితాః-చెప్పబడినవి॥ ... ... *

శ్లో॥ తులా చ వృశ్చికశ్చైవ బధిరౌ చాపరాహ్ణకే । రాత్రౌ చ బధిరౌ ప్రోక్తౌ మకరశ్చ ధనుర్గృహం ఉభయోస్సంధ్యయోః పంగూ। కుంభమీనౌ ప్రకీర్తితౌ॥ టీ॥ తులా చ-తులయును-వృశ్చికశ్చ- వృశ్చికమును- అపరాహ్ణకే-పట్టపగటియందు-బధిరౌ- చెవిటిరాసులుగా-ప్రోక్తౌ-చెప్పబడినవి-మకరము- ధనుర్గృహం-ధనుస్సున్ను రాత్రౌ చ-రాత్రియందున్ను-బధిరౌ చెవిటిరాసులుగా-ప్రోక్తౌ-చెప్పబడినవి-కుంభమీనౌ-కుంభమీనరాసులు- ఉభయోస్సంధ్యయోః-ప్రాతస్సాయంసంధ్యలయందు పంగూ-కుంటివియని-ప్రకీర్తితౌ-చెప్పబడినవి॥ .. ..

షడ్వర్గలక్షణమ్.

శ్లో॥ త్రింశద్భాగాత్మకం లగ్నం హోరా తత్పార్ధముచ్యతే। రాశిత్రిభాగో ద్రేక్కాణః నవాంశో నవభాగకః॥ ద్వాదశాంశో ద్వాదశాంశః త్రింశాంశ స్త్రింశదంశకః। షడ్వర్గలక్షణం ప్రోక్తం సర్వలగ్నేష్వయం క్రమః॥ టీ॥ లగ్నం - లగ్నము - త్రింశద్భాగాత్మకం-౩౦ భాగములుగలది- హోరా- హోర- తస్య- ఆలగ్నమునకు-అర్ధః-సగముగా-ఉచ్యతే-చెప్పబడుతున్నది- ద్రేక్కాణః- ద్రేక్కాణమనునది- రాశిత్రిభాగః-రాశి-లగ్నము-యొక్క- త్రిభాగః-మూడవభాగమైనది-నవాంశః-నవాంశమనునది-నవభాగకః-తొమ్మిదవభాగమైనది-ద్వాదశాంశః-ద్వాదశాంశమనునది-ద్వాదశాంశః-పదిరెండవభాగమైనది-త్రింశాంశః- త్రింశాంశమనునది- త్రింశదంశకః-ముప్పదవభాగమైనది- షడ్వర్గలక్షణం-షడ్వర్గలక్షణము - సర్వలగ్నేషు- సర్వలగ్నములయందు ప్రోక్తం-చెప్పబడినది సర్వలగ్నేషు-సర్వలగ్నములయందున - అయం- ఈ- క్రమః-క్రమము॥ .. .. *

హోరాద్రేక్కాణములు.

శ్లో॥ హోరార్కచంద్రయోరోజే యుగ్మభే చంద్రసూర్యయోః। లగ్నపంచనవత్రైనాథా ద్రేక్కాణపాః క్రమాత్॥ టీ॥ ఓజే - ఓజరాశియందు-అర్కచంద్రయోః-సూర్యచంద్రులయొక్క- హోరా-హోర-యుగ్మభే-యుగ్మరాశియందు-చంద్రసూర్యయోః-చంద్రసూర్యులయొక్క-హోరా-హోరా -అనగాలగ్నము రెండుభాగములుచేసి-బేసిరాశికి మొదటిభాగము సూర్యహోర - రెండవభాగము- చంద్రహోర-సమరాశికి మొదటిభాగము చంద్రహోర- రెండవభాగముసూర్యహోర యనితాత్పర్యము॥

లగ్నపంచనవమేశాస్త్రినాథాః- లగ్నపంచమనవమాధిపతులు - క్రమాత్ - వరుసగాను - ద్రేక్కాణాధిపాః - ద్రేక్కాణాధిపతులు-స్యుః-అగుదురు॥

శ్లో॥ చరేస్వపుత్రనవపాః-స్థిరేధర్మస్వపుత్రపాః-పుత్రధర్మస్వపాద్విస్వే - ద్రేక్కాణస్యప్రకీర్తితాః॥ టీ॥ చరే-చరరాశియందు - స్వపుత్రనవపాః-లగ్నపంచమనవమాధిపతులు ద్రేక్కాణాధిపతులు-స్థిరే స్థిరరాశియందు-ధర్మస్వపుత్రపాః - నవమలగ్నపంచమాధిపతులు ద్రేక్కాణాధిపతులు-ద్విస్వే - ద్విస్వభావరాశియందు -పుత్రధర్మస్వపాః-పంచమనవమలగ్నాధిపతులు ద్రేక్కాణాధిపతులని-ప్రకీర్తితాః-చెప్పబడ్డది॥ ... *

తాత్పర్యము - లగ్నమును మూడుభాగములుచేసి - చరస్థిరద్విస్వభావరాసులను దెలుసుకొని - అందు-చరరాశి- మొదటిభాగమునకు - స్వరాశ్యధిపతి ద్రేక్కాణాధిపతి రెండవభాగమునకు- తనరాశికి-పంచమరాశ్యధిపతి ద్రేక్కాణాధిపతి-స్థిరరాశికి- మొదటిభాగమునకు-తనరాశికి తొమ్మిదవరాశ్యధిపతి-ద్రేక్కాణాధిపతి- రెండవభాగమునకుతనరాశ్యధిపతి - ద్రేక్కాణాధిపతి మూడవభాగమునకు-తనరాశికి అయిదోరాశ్యధిపతి ద్రేక్కాణాధిపతి- ద్విస్వభావరాశికి - మొదటిభాగమునకు తనరాశికి అయిదవరాశ్యధిపతి ద్రేక్కాణాధిపతి- రెండోభాగమునకు-తనరాశికి ౯రాశ్యధిపతి ద్రేక్కాణాధిపతి-మూడోభాగమునకు- తనరాశ్యధిపతి ద్రేక్కాణాధిపతియని క్రమముగా-పన్నెండురాసులకు - ద్రేక్కాణాధిపతులను దెలుసుకొనేది-యిదే సిద్ధాంతవచనము యింకాకొందరిమతము జెప్పుచున్నాము॥ .. *

శ్లో॥ కేచిత్తు హోరాణాం ప్రథమాం భవస్య-పాంచం లాభాధిపతిర్ద్వితీయాం ద్రేక్కాణసంజ్ఞామపివర్ణయంతి।స్వద్వాదశైకాదశ రాశిపానాం॥ టీ॥ ఈ యర్థము- కాలామృతగ్రంథమునందు-విశదము చేయబోవుచున్నాము యిది పూర్వపక్షవచనము॥ . . . . *

నవాంశక్రమము.

శ్లో॥ మేషసింహధనుషి త్వజాదయః స్తౌలికుంభమిధునే తులాదయః। కన్యకామృగవృషేమృగాదయః మీనకర్కటకాలిషు కర్కటాదయః॥ టీ॥ మేషసింహధనుషి- మేషసింహధనుస్సులయందు- అజాదయః-మేషము మొదలుకొన్న నవాంశములు-తౌలికుంభమిధునే- తులాకుంభమిధునములయందు-తులాదయః-తుల మొదలుకొనిన నవాంశలు- కన్యకామృగవృషే-కన్యామకరవృ

వభములయందు-మృగాద్యాః-మకరము మొదలుకొనినవాంశలు-మీనకర్కాట
లిష్మ-మీనకటకవృశ్చికములయందు-కర్కటాద్యాః-కర్కాటకము మొదలు
కొనినవాంశలు-అనగాలగ్నముతొమ్మిది భాగములు చేసి- ముహూర్తకాలఘు
డియెలనయేనవాంశకాలమగునో అనవాంశను మేషసింహధనువులైన
త్రికోణరాసులకు మేషము మొదలుకొని ఆసంఖ్యానవాంశయని దెలుసుకొను
నది - అందుతులాకుంభమిధునములైనత్రికోణరాసులకు- తులారాశినవాం
శ మొదలుకొనిచూచుకొనవలసినది- కన్యామకరవృషభములైన త్రికోణరా
సులకు మకరనవాంశ మొదలుకొని చూచుకోవలెను - మీనకటకవృశ్చికము
లైనత్రికోణరాసులకు-కర్కాటకము మొదలుకొని చూచుకొవలసినదియని
తాత్పర్యము॥ ... ... *

ద్వాదశాంశక్రమము.

శ్లో॥లగ్నాదిషు ద్వాదశాంశభవనా ద్వాదశాంశపాః॥టీ॥ లగ్నాదిషు
లగ్నాదిద్వాదశ రాసులయందును-ద్వాదశాంశపాః- ఆద్వాదశాంశాధిప
పతులయినగ్రహములు- ద్వాదశాంశభవనాః-ద్వాదశాంశ రాసులుగలవారు
భవంతి- అగుచున్నారు - అనగాలగ్నము పన్నెండు భాగములు చేసి నిశ్చయము
మైనముహూర్తకాలమునకయాభాగములలోయేభాగముండునో అదిల
గ్నాదిఆసంఖ్యాద్వాదశాంశయనిన్ని ఆద్వాదశాంశాధిపతియనిన్ని తెలు
సుకొనేది- మేషరాశి మొదలుకొనిమీనరాశిపర్యంతమున్ను - వృషభరాశి
మొదలుకొనిమేషరాశివరకున్ను- మిధునరాశి మొదలుకొని వృషభరాశివ
రకున్ను - ఈక్రమముగా తక్కిన రాసులకున్ను చూచుకొనునది యని
తాత్పర్యము॥ ... ... *

త్రింశాంశలక్షణము.

శ్లో॥ కుజరవిజగురుజ్ఞశుక్రభాగాః పవనసమీరణకార్పిజూకలేయాః। అ
యుజియుజితు తే విపర్యయస్థాశ్శశిభవనాళిఝషాంత్యఋక్షసంధిః॥టీ॥ కు
జరవిజగురుజ్ఞశుక్రభాగాః-కుజశనిగురుబుధశుక్రుల యొక్క భాగములు - పవన
సమీరణకార్పిజూకలేయాః-౫-౫-౮-౭-౫-అయుజి-బేసిరాశియందు-క్రమ
స్థాః-క్రమముగానుండును-తే- ఆగ్రహభాగములు-యుజితు-సమరాశియం
దైతేను విపర్యాసముగా నుంటున్నవి - శశిభవనాళిఝషాంత్య ఋక్షసం
ధిః-కర్కాటకవృశ్చికమీనరాసుల యొక్క అంత్యకాలము రాశిసంధియనిన్ని

నక్షత్రసంధియనిన్ని అనబడును - అనగాలగ్నముముప్పది భాగములుచేసి-ఆభాగములను కుజునికి-౫-భాగములు-శనైశ్చరునికి-౫- భాగములుబృహస్పతికి-౮-భాగములు-బుధునికి-౭-భాగములు-శుక్రునికి-౫-భాగములు-యీప్రకారము పంచగా-ముహూర్తఘటికలెవని భాగములలోపుండునో ఆగ్రహము ను-లగ్నముచేసి రాశిమైనట్లయితే- కుజునిభాగములు మొదలుకొని క్రమము గానాభాగములుగలవారును త్రింశాంశాధిపతియని తెలుసుకోనది - ఆలగ్నముస మరాశిమైనట్లయితే శుక్రునిభాగము మొదలుకొని వ్యుత్క్రమముగానా భాగములుగలవారు - త్రింశాంశాధిపతియని తెలుసుకొందగినదనిభావము-కటక రాశ్యంత్యభాగమున్ను - సింహ రాశిపూర్వభాగమున్ను - వృశ్చిక రాశ్యంత్యభాగమున్ను - ధనూరాశిపూర్వభాగమున్ను - మీనరాశ్యంత్యభాగము న్ను - మేషరాశిపూర్వభాగమున్ను - రాశిసంధులనిన్ని - నక్షత్ర సంధులని న్ని తెలుసుకొనేది - నక్షత్రసంధులకుదాహరణము ॥ శ్లో॥ ఆశ్లేషాంత్యంమ ఘాపూర్వంజ్యేష్ఠాంత్యంమూలపూర్వకం। రేవత్యాశ్వినయోర్మధ్యే గండ దోషాఃప్రకీర్తితాః ॥ ఇంనుకుతాత్పర్యముకాలామృతగ్రంథమునందు విశద ముగా జెప్పియున్నది॥ ... ...*

పక్షచ్ఛిద్రములు.

శ్లో॥ అష్టమీద్వాదశీషష్ఠీచతుర్థీచచతుర్దశీ।పక్షచ్ఛిద్రాశ్చతిథయఃశు భకార్యేషునిందితాః॥టీ॥ అష్టమీ- అష్టమియు-ద్వాదశీ-ద్వాదశియు-షష్ఠీ-ష ష్ఠియు-చతుర్థీ - చతుర్థియు- పక్షచ్ఛిద్రాః - పక్షచ్ఛిద్రములుఃతిథాః- ఆతి థులు-శుభకార్యేషు- శుభకార్యములయందు - నిందితాః-నిందితములు - అ నగానీతిథులుపక్షచ్ఛిద్రములనిపేర్లుగలవిన్ని శుభకార్యములయందు కోరగా నివిన్ని అనుట॥ ... ...*

పంచపర్వములు.

శ్లో॥ కృష్ణాష్టమీచతుర్దశ్యప్యమావాస్యాచపూర్ణిమా।సంక్రాంతిఃపర్వ తిథయోమునిభిఃపరికీర్తితాః॥టీ॥ కృష్ణాష్టమి కృష్ణపక్షాష్టమియు - చతుర్దశ్య పి-కృష్ణపక్షచతుర్దశియు- అమావాస్యాచ - అమవసయును- పూర్ణిమా- పు న్నమయు-సంక్రాంతిః-సంక్రమణప్రవేశతిథియును - పర్వతిథయః-పంచ పర్వతిథులని-మునిభిః-ఋషీశ్వరులచేతను-పరికీర్తితాః- చెప్పబడినది॥ ...*

ఘటికాప్రమాణజ్ఞానము.

శ్లో॥ యావత్యశ్చరణప్రభాః ప్రతిదినం మేషాదిషట్కే క్రమాదోజ్యాశ్చైవ తులాదిషట్కే జలధిత్రిద్వ్యగ్నిరామాబ్ధయః॥ అర్ధీకృత్య దినప్రమాణఘటికాస్సప్తాహతా నాడికాస్తావత్యః పరపూర్వయోస్స్థితగతా యత్పూర్వసంఖ్యాభిధాః॥ టీ॥ ప్రతిదినం - ప్రత్యహమున్ను - చరణప్రభాః - పాదచ్ఛాయలు - యావత్యః - ఎన్నియడుగులో - తాను - ఆయడుగులయందు - మేషాదిషట్కే - మేషమాసము మొదలుగాగల ఆరుమాసములయందు - క్రమాత్ - వరుసగాను - జలధిత్రిద్వ్యగ్నిరామాబ్ధయః - ౪-౩-౨-౨-౩-౪-ఈ- సంఖ్యలను - యోజ్యాః - కూర్చదగినవి - తులాదిషట్కేచ - తులామాసము మొదలుగాగల - ౬ - మాసములయందును - క్రమాత్ - వరుసగాను - యోజ్యాః - పైన చెప్పిన ప్రకారము కూర్చదగినది - తాః - ఆ వేరు వేరుగా కూర్పబడిన సంఖ్యలను తీసుకొని - దినప్రమాణఘటికాః - అహఃప్రమాణ ఘటికలను - అర్ధీకృత్య - సగము జేసి - సప్తాహతాః - ౭ - చేత గుణించి - యత్పూర్వసంఖ్యాభిధాః - యే పూర్వధ్రువముల చేత కూర్పబడిన పాదచ్ఛాయాసంఖ్యలుగలవో వాట్లచేత నుపంచగా వచ్చిన - నాడికాః - గడియలు - యావత్యః - యెన్ని సంఖ్యలవుచున్నవో - తావత్యః - అన్నిగడియలు - పరపూర్వయోః - దినముయొక్క పూర్వాపరాహ్ణములయందు - స్థితగతాః - స్థితః - ఉండినవనిన్ని - గతః - గతించినవనిన్ని - ఉక్తాః చెప్పబడినవి॥ ... .*

తాత్పర్యము॥ సూర్యుని వెనకనుంచుకొని పాదచ్ఛాయలు వేసి - అవియెన్నియడుగులగుచున్నవో ఆయడుగులలో మేషమాసమునకు నాలుగు - వృషభమాసమునకు మూడు - మిథునమాసమునకు రెండు - కటకమాసమునకు రెండు - సింహమాసమునకు మూడు - కన్యామాసమునకు నాలుగు - తులామాసమునకు నాలుగు - వృశ్చికమాసమునకు మూడు - ధనుర్మాసమునకు రెండు - మకరమాసమునకు రెండు - కుంభమాసమునకు మూడు - మీనమాసమునకు నాలుగు - యీక్రమముగా నాయామాసధ్రువములను జేర్చి యొకస్థలమునందుంచుకొని - తర్వాత సద్యఃకాల అహఃప్రమాణము రెండుపాళ్లు చేసి అందులో నొకపాలును యేడింటిచేత గుణించియుంచి ధ్రువసమూహము చేతపంచగా వచ్చిన లబ్ధము గడియలగును - ఆగడియలు ప్రొద్దుతిరుగుటకు పిమ్మట చెల్లిన దినగడియలనిన్ని తెలుసుకోవలసినది - యీ ఘటికాప్రమాణము

నకుగణితములేకనత్యంతసులభముగ తెలియుటకు - వరరుచియనువారుకొన్ని
వాక్యములను జెప్పియున్నారు - ఎట్లన్నను-మేషే గిరిపు-వృషభే టసట - మిథు
నే కరలి-కటకే కరుబ - సింహే కయ - కన్యాకే రుబ తులాలనశ - వృశ్చికమూ
తాస-ధనుషి సిజల-మకరే కదాసి- కుంభే సితశ- మీనే శుభగ- యీ - ౧౨-
వాక్యములకున్న తాత్పర్యము - మేషమాసమందు మొదటపది తేదులవరకు
తాను వుంచినపాదచ్ఛాయ అడుగులలో ఆరు అడుగు తీసివేసి మిగిలిన అడుగు
లలో మేషమాసవాక్యమందున్న మొదటియక్షరమునకుగల ప్రమాణము తీసి
వేసి మిగిలిన ప్రమాణము నుంచుకొనునది - మేషమాసమునందు రెండోపది తే
దులకు రెండో అక్షర ప్రమాణము తీసి వేసేది - మూడోపది తేదులలోను మూడో
అక్షర ప్రమాణము తీసి వేసేది - వృషభ మాసమునందు వృషభ మాసమునం
దున్న మూడక్షరములును-పది తేదులకొక యక్షరము చొప్పున నక్షరమునకు
గల ప్రమాణము నుతీసి వేసితక్కిన యడుగులకుగల ఘడి ప్రమాణములు - ముం
దరం జెప్పబోయెడి ప్రకారము నిశ్చయము చేసుకొనేది-యీక్రమముగా పదిరెం
డుమాసములకున్ను జూచుకొనేయక్షర ప్రమాణమనగా - సాంకేతనిఘం
టునందు చెప్పిన ప్రకారము-అక్షరమునకు యే సంఖ్య వచ్చునో ఆ సంఖ్య పరక
లను తీసి వేసేది - ఎట్లన్నను-గియనే అక్షరమునకు మూడు సంఖ్య - అందు మూ
డు పరకలు పాతి కాపర్కి యీ క్రమముగా దెలుసుకొనేది॥ ... ... *

పాదచ్ఛాయ అడుగులకు గడియలు చూచే క్రమము.

శ్లో॥ సప్తత్యష్టపదా దేకానాడీ కాతత్ర వుచ్యతే। పంచాష్ట చత్వారింశద్వే
అష్టావింశత్త్రయస్తథా॥ ఏకోనవింశత్ చత్వారి చతుర్దశ్యాంతు పంచకం। దశా
ర్ధే నాడికా షట్చ అష్టకే సప్తనాడికాః। షట్పదే చాష్టకం వింద్యాచ్చతురర్ధే నవ
స్తకం। త్రికార్ధే దశకం వింద్యాద్ద్వ్యర్ధే ఏకాదశస్తథా। ఏకత్రిపాదో ద్వాదశ
కం పాదమేకం త్రయోదశ। చతుర్భాగార్ధ పాదేచ త్వేకపంచదశస్మృతాః

టీక॥ తాత్పర్యము ౭౦-అడుగులకు నొకగడియ-౪౫- అడుగులకు రెండు
గడియలు-౨౮-అడుగులకు మూడు గడియలు-౧౯-అడుగులకు నాలుగు గడియ
లు-౧౪-అడుగులకు అయిదు గడియలు-౧౦½-అడుగులకు ఆరుగడియలు ౮-అ
డుగులకు యేడు గడియలు-౬-అడుగులకు ఎనిమిది గడియలు-౪½-అడుగులకు తొ
మ్మిది గడియలు-౩½-అడుగులకు-పది గడియలు-౨½ అడుగులకు పదకొండు గ
డియలు-౧½-అడుగులకు పన్నెండు గడియలు - ౧ - అడుగుకు పదమూడు గడి

యలు-౪-అనగా కునప నాలుగు గడియలు-శూన్యచ్ఛాయ అయితే నుపమనై
దుగడియలని దెలుసుకొనేది॥... ... ...*
ఈవరరుచిమతము-యీగ్రంధకర్తమతమునకు కొంచ మెచ్చుతక్కువగా
వున్నందుననున్న - గణిత బాహుళ్యము లేక బోవుటవలననున్న యిక్కడ
నుదాహరించబడినది॥రాత్రియందు ఘటికా ప్రమాణకాలములను దెలు
సుటకైన నక్షత్ర స్వరూపములను జెప్పుచున్నాము॥ ... ... *

వరరుచివాక్యములు.

తురగముఖాశ్వినీ త్రీణి- భరణీ యోని త్రీణి - కృత్తికా క్షురావట్కంశకే
టంపంచరోహిణీ- మృగశిరా శీర్షణాత్రయం - ఆర్ద్రా ప్రవాళమేకం-పు
నర్వసు కులాలచక్రంపంచ-సరటా పుష్యా త్రీణి - అశ్లేషా సర్పాకారుతు-మ
ఖాందోళికాపంచ- పుబ్బ ఉత్తర నేత్ర ద్వయోః-హస్తా పాణినా పంచ-చిత్రా
మౌక్తికమేకం-స్వాతీమాణిక్యమేకం-విశాఖా కులాలచక్రంపంచ- అనూరా
ధా జ్యేష్ఠాంకుశ ఛత్రాకారత్రయం-మూలా వృశ్చికే-సరీపంచ-పూర్వా
షాఢా ఉత్తరాషాఢ ద్వే ద్వే చాకం-శ్రవణే మచ్ఛాకార త్రయం-ధనిష్ఠా శీర్షణా
త్రయం-శతభిషచ్ఛతతారయోః-పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర ద్వే ద్వే
ఖట్వాం - రేవతీ మత్స్యాకార త్రయం. ఈ-వరరుచి నక్షత్ర స్వరూపములు యె
ట్లన్నను- అశ్వినీనక్షత్రము- అశ్వముఖమువలెనె మూడు నక్షత్రములు
గలదై యుండును-భరణీనక్షత్రము యోనిరూపమువలె మూడు నక్షత్రములు
గలదై యుండును- కృత్తిక నక్షత్రము మంగలకత్తివలె నారు నక్షత్రములుగల
దై యుండును-రోహిణినక్షత్రము బండివలె అయిదునక్షత్రములుగలదై యుం
డును- మృగశిరానక్షత్రము-శిరస్సువలె మూడునక్షత్రము- గలదై యుండు
ను - ఆర్ద్రానక్షత్రము- పగడపు వర్ణముగలిగిన నొకనక్షత్రముగొప్పదై
యుండును - పునర్వసునక్షత్రము-కుమ్మరసారెవలె అయిదునక్షత్రములుగల
దై యుండును పుష్యమినక్షత్రము-తొండరూపమువలె మూడు నక్షత్రములుగ
లదై యుండును - ఆశ్లేషానక్షత్రము సర్పాకారమువలె నారు నక్షత్రములుగ
దై యుండును-మఖానక్షత్రము పాలకీవలె అయిదు నక్షత్రములుగలదై యుండు
ను-పుబ్బనక్షత్రము నేత్రములవలె రెండు నక్షత్రములుగలదై యుండును- ఉత్త
రనక్షత్రము నేత్రములవలె రెండు నక్షత్రములుగలదై యుండును - హ
స్తనక్షత్రము చేతివేళ్లవలె అయిదునక్షత్రములుగలదై యుండును - చిత్రాన

క్షత్రము-ముత్యమువలెయొకనక్షత్రముగలదైయుండును-స్వాతినక్షత్రము మాణిక్యమువలెయొకనక్షత్రముగలదైయుండును-విశాఖనక్షత్రము-కుంమ్మరసానవలె అయిదునక్షత్రములుగలదైయుండును - అనూరాధ జ్యేష్ఠలు అంగుళములవలెను త్ర్యాకారమైమూడునక్షత్రములుగలదైయుండును మూలానక్షత్రముగొంగసింహమువలె అయిదునక్షత్రములు గలదైయుండును-పూర్వాషాఢఉత్తరాషాఢలు రెండున్ను రెండు రెండు నక్షత్రములు ఒకచాకేమువలెయుండును - శ్రవణనక్షత్రము-మత్స్యాకారమువలె - మూడునక్షత్రములుగలదైయుండును - ధనిష్ఠానక్షత్రము- శిరస్సువలెమూడునక్షత్రములుగలదైయుండును - శతభిషనక్షత్రము నూరునక్షత్రములు నొకపుష్పమువలెయుండును-పూర్వాభాద్ర ఉత్తరాభాద్రలు రెండున్ను రెండు రెండు నక్షత్రములుగలిగిమంచపుకోళ్లవలె యుండును - రేవతీనక్షత్రము-మత్స్యాకారమువలె-మూడునక్షత్రములుగలదైయుండును॥ .. . . *

ఈక్రమాన నక్షత్రముల స్వరూపములనుకనిపెట్టి ఉచ్ఛనక్షత్రములను దెలుసుకొనేది॥ ... ... *

శ్లో॥ జేష్ఠాదీనామతిక్రమ్య పౌష్ణాదీనామనాగమే। ఆర్ద్రాదీనాంసమంతార్వాన్నషట్ద్వాదశక్రమాత్॥ టీ॥ నవ-తొంమిదియయిన - జ్యేష్ఠాదీనాం- జ్యేష్ఠ మొదలుగాగల-నక్షత్రములకు- ఉచ్ఛం- ఉచ్ఛమును-అతిక్రమ్య-దాటినపిమ్మట-ఉచ్ఛ-ఉచ్ఛము-షట్- ఆరైన-పౌష్ణాదీనాం-రేవతీ మొదలుగా గలనక్షత్రములకు-ఉచ్ఛం-ఉచ్ఛమునుకూర్చి-అనాగమే-రాహోర్యోక్కాగమందు-ఉచ్ఛ-ఉచ్ఛము-ద్వాదశ-పదిరెండు అయిన-ఆర్ద్రాదీనాం-ఆర్ద్ర మొదలుగాగలనక్షత్రములకు ఉచ్ఛం - ఉచ్ఛను-సమంపొంచియుండగా- ఉచ్ఛ-ఉచ్ఛము-అనగా జ్యేష్ఠ మొదలు తొమ్మిదినక్షత్రములును - ఉచ్ఛముదాటినపిమ్మట ఉచ్ఛము రేవతినక్షత్రము మొదలు ఆరునక్షత్రములువుచ్ఛసామీప్యమునుకూర్చివచ్చుచుండగానుచ్ఛము - ఆర్ద్రనక్షత్రము మొదలు పదిరెండునక్షత్రములువుచ్ఛయుండువుండేటప్పుడువుచ్ఛము-వుచ్ఛయనగా - తాను ఆకాశమును జూచేటప్పుడు తనముక్కుకుసూటిగల ప్రదేశముపుచ్ఛమునిక్రమముగా తెలుసుకోవడమనితాత్పర్యము॥ ... ... *

ఉచ్ఛనక్షత్రములను కనిపెట్టి మేషాదిరాసుల ప్రమాణముల లోచెల్లినగడియలను దెలుసుకొనేవివరము॥ ... ... *


వరగుచరాంశములు

శ్లో॥ శ్రోణా మేషరసా - శ్రవిష్ఠావృషభే నభ - శతభిషగ్వృషభే రామః - ప్రోష్ఠపాన్మిథునే పరః॥ అహిర్బుధ్న్యమిథునే భానుః - రేవతీకర్కి యుఙ్ఞః - అశ్వినీకర్కి రూప - భరణీకర్కి శాబ - రోహిణీసింహే గురుః కృత్తికాసింహే కాయ మృగశిరాకన్యానేయ - ఆర్ద్రాకన్యాయుతా - పునర్వసుతులానీలా - పుష్యతులాగమః ఆశ్లేషాతులాభోగి - మఖావృశ్చికేశల - ఫల్గునీవృశ్చికలతా - ఉత్తరాధనుర్నామ హస్తాధనుస్సభా - చిత్రాధనుస్సరేః - స్వాతీమకరేకామ - విశాఖామకరేవనం అనూరాధాకుంభేనాభిః - జ్యేష్ఠాకుంభేశాధా - మూలాకుంభేగచ్ఛ - పూర్వాషాఢామీనేకవిః - ఉత్తరాషాఢామీనేగాధ - యిందుకునుదాహరణము - శ్లో॥ శ్రోణామేషరసా - శ్రవణనక్షత్రము పుచ్ఛయందుండేను మేషలగ్నమునందు ౨౪ గడియ జెల్లును - శ్రవిష్ఠావృషభేనభ - ధనిష్ఠానక్షత్రము పుచ్ఛయందుండేను - వృషభలగ్నమునందు పాతికపరక గడియ చెల్లును - శతభిషగ్వృషభే రామః - శతభిషనక్షత్రము పుచ్ఛయందుండేను - వృషభలగ్నమునందు రెండున్నరపరకగడియ చెల్లును - ప్రోష్ఠపాన్మిథునేపరః - పూర్వాభాద్రనక్షత్రము - పుచ్ఛయందుండేను - మిథునలగ్నమునందు - ఒకటింపాలుగడియ చెల్లును - అహిర్బుధ్న్యమిథునేభానుః - ఉత్తరాభాద్రనక్షత్రము - పుచ్ఛయందుండేను - మిథునలగ్నమునందు నాలుగుగడియలు చెల్లును - రేవతీకర్కియుఙ్ఞః - రేవతీనక్షత్రము - పుచ్ఛయందుండేను కర్కాటకలగ్నమునందు - ఒకటిన్నర పరకగడియ చెల్లును - అశ్వినీకర్కిరూప - అశ్వినీనక్షత్రము పుచ్ఛయందుండేను - కర్కాటకలగ్నమునందు - రెండుంపరక గడియ చెల్లును - భరణీకర్కిశాబ - భరణినక్షత్రము - పుచ్ఛయందుండేను కర్కాటకలగ్నమునందు - అయిదుంపాతిక పరక గడియ చెల్లును - కృత్తికాసింహేకాయ - కృత్తికానక్షత్రము - పుచ్ఛయందుండేను - సింహలగ్నమునందు - ఒకటింపరక గడియ చెల్లును - రోహిణీసింహేగురుః రోహిణీనక్షత్రము - పుచ్ఛయందుండేను - సింహలగ్నమునందు - మూడుంపాలుగడియ చెల్లును - మృగశిరాకన్యానేయ - మృగశిరానక్షత్రము పుచ్ఛయందుండేను - కన్యాలగ్నమునందు - పరకగడియ చెల్లును ఆర్ద్రాకన్యాయుతా - ఆర్ద్రానక్షత్రము పుచ్ఛయందుండేను - కన్యాలగ్నమునందు - ఒకటింముక్కాలుగడియ చెల్లును - పునర్వసుతులానీలా - పునర్వసు నక్షత్రము పుచ్ఛయందుండేను - తులాలగ్నమునందు - పాతికపరక గడి

యు చెల్లును - పుష్యస్తులారామః - పుష్యమినక్షత్రము ఉచ్ఛ్రయందుంటేను తులాలగ్నమునందు - రెండున్నరావరకగడియ చెల్లును - అశ్లేషాతులాభోగి - ఆశ్లేషానక్షత్రము - ఉచ్ఛ్రయందుంటేను - తులాలగ్నమునందు - నాలుగుంపాతికావరక గడియ చెల్లును - మఖావృశ్చికకల - మఖానక్షత్రము - వుచ్ఛ్రయందుంటేను - వృశ్చికలగ్నమునందు - ఒకటింపాతికావరకగడియ చెల్లును - ఫల్గునీవృశ్చికలతా - పుబ్బానక్షత్రము వుచ్ఛ్రయందుంటేను వృశ్చికలగ్నమునందు - మూడుంముక్కాలుగడియ చెల్లును - ఉత్తరాధనునాగమ - వుత్తరానక్షత్రము - వుచ్ఛ్రయందుంటేను - ధనుర్లగ్నమునందు - అరావరకగడియ చెల్లును - హస్తాధనుష్యలా - హస్తనక్షత్రము - వుచ్ఛ్రయందుంటేను - ధనుర్లగ్నమునందు - మూడుంపాతికావరకగడియ చెల్లును - చిత్రాధనుశ్శరైః - చిత్తానక్షత్రము - ఉచ్ఛ్రయందుంటేను - ధనుర్లగ్నమునందు అయిదుంకాలుగడియ చెల్లును - స్వాతినకరేకాష్ఠ - స్వాతీనక్షత్రము - వుచ్ఛ్రయందుంటేను మకరలగ్నమునందు - ఒకటిన్నరావరకగడియ చెల్లును - విశాఖామకరేవనం - విశాఖానక్షత్రము - వుచ్ఛ్రయందుంటేను - మకరలగ్నమునందు నాలుగుగడియలు చెల్లును - అనూరాధాకుంభేనాభిః - అనూరాధానక్షత్రము వుచ్ఛ్రయందుంటే కుంభలగ్నమందరావరకగడియ చెల్లును - జ్యేష్ఠాకుంభకేధా - జ్యేష్ఠానక్షత్రము వుచ్ఛ్రయందుంటే కుంభలగ్నమందు ఒకటింముప్పాతికావరకగడియ చెల్లును - మూలాకుంభేగచ్ఛ - మూలానక్షత్రము ఉచ్ఛ్రయందుంటేను - కుంభలగ్నమునందు మూడుంముప్పాతికావరకగడియ చెల్లును - పూర్వాషాఢామీనేకవిః - పూర్వాషాఢానక్షత్రము - వుచ్ఛ్రయందుంటేను - మీనలగ్నమునందు - ఒకటింనరగడియ చెల్లును - ఉత్తరాషాఢామీనేగాధా - వుత్తరాషాఢానక్షత్రము వుచ్ఛ్రయందుంటేను మీనలగ్నమునందు - మూడుంముప్పాతికావరకగడియ చెల్లును - యీక్రమముగా దెలుసుకొనునది - యీవాక్యములయందు అంత్యానక్షత్రములైన రెంటిలోను - మొదటియక్షరమునకు గడియలున్ను రెండవయక్షరమునకు పరకలున్ను అని తెలుసుకొనునది॥ ... ...*

సంజ్ఞాప్రకరణము.

సంపూర్ణము.



శ్రీరస్తు.

జాతకర్మాది ముహూర్తప్రకరణము.



అథ జాతకర్మప్రకరణము.



శ్లో॥ ముఖావలోకేన సుతస్య జీవతః పితా ఋణముచ్యేత యతస్తదర్ణతః।
తతః క్షణాదీన్విగణయ్య తత్క్షణం విధీయ్యతే జన్మవిధిస్సుతోదయే॥

టీక॥ జీవతః-జీవించుచున్న - సుతస్య-కొమారుని యొక్క - ముఖావలోకేన- మోము చూచుట చేతను - పితా-తండ్రి - తదర్ణతః పితౄణమువలన నుంచి యతః-ఏ కారణమువలన విముచ్యేత-విడువబడునో-తతః-అది మొదలుకొని-క్షణాదీన్- క్షణాది కాలములను - విగణయ్య - ఎంచి-తత్ క్షణం - ఆ చొప్పున-సుతోదయే-కొమారుడు బుట్టుటయందు-జన్మవిధిః-జాతకర్మ -విధీయ్యతే-విధింపబడుచున్నది - అనగా తండ్రి పుట్టిన కొమారుని ముఖము జూచుటవలన తన పితౄ ఋణముక్తుడెటువలెనగుచున్నాడో అటువలెనే యెప్పుడు క్షణాదికాలములను యెంచి చూచునో - అప్పుడే తాను జాతకర్మము చేయతగినదని తాత్పర్యము॥ ... ... *

శ్లో॥ పుత్రజన్మని యజ్ఞే చ తథా సంక్రమణే రవేః। రాహోశ్చ దర్శనే స్నానం ప్రశస్తం నాన్యథా నిశి॥ టీ॥ పుత్రజన్మని-పుత్రోత్పత్తియందున్నూ యజ్ఞే-యజ్ఞమందున్నూ-తథా- ఆప్రకారము రవేః-సూర్యుని యొక్క - సంక్రమణేచ-సంక్రమణపుణ్యకాలములయందున్నూ- రాహోశ్చ దర్శనే- గ్రహణములయందున్నూ-స్నానం-రాత్రి స్నానము-ప్రశస్తం-ప్రశస్తము-అన్యథా-తక్కిన నిశి-రాత్రియందు-స్నానం-స్నానమున్ను-న. ప్రశస్తము కాదు- అనగా కొమారుడు కొమార్తె బుట్టినకాలములయందున్నూ యజ్ఞాంత కాలములయందున్నూ సంక్రమణప్రవేశపుణ్య కాలములయందున్నూ సూర్యచంద్రగ్రహణములయందున్నూ స్నానము ముఖ్యము-యివి రాత్రియందు ప్రాప్తమైతేనప్పుడే స్నానము జేయుటము ముఖ్యమని తాత్పర్యము॥ ... ... *

శ్లో॥ గ్రహణోద్వాహసంక్రాంతియాత్రాసు ప్రసవేషు చ। దానం నై
మిత్తికం జ్ఞేయం రాత్రావపి న దూష్యతి॥ టీ॥ గ్రహణోద్వాహసంక్రాంతి
యాత్రాసు ప్రసవేషు-గ్రహణ-గ్రహణకాలమందనియు-ఉద్వాహ-వివా
ములయందనియు-సంక్రాంతి-మేషాదిసంక్రమణకాలములయందనియు-యా
త్రాసు-యాత్రలయందనియు ప్రసవేషు-పుత్రపుత్రికోత్పత్తికాలములయం
దనియు-నైమిత్తికం-నిమిత్తమువల్లవచ్చినదని-జ్ఞేయం-తెలియదగినది-రాత్రా
వపి-రాత్రియందనియు-నైమిత్తికం దానం-నిమిత్తమువల్ల వచ్చిన దానము-న
దూష్యతి-దూషింపదగినది కాదు. అనగా నైమిత్తికదానములకు రాత్రియందు
దోషము లేదని తాత్పర్యము॥ ... .*

శ్లో॥ యావన్నచ్ఛిద్యతే నాళం తావన్నాప్నోతి సూతకమ్। ఛిన్నే నాళే
తతః పశ్చాత్సూతకం తు విధీయతే॥ టీ॥ నాళం-బొడ్డుతీగె - యావన్నచ్ఛిద్య
తే-ఎంతకాలము కోయరో-తావత్-అంతపర్యంతము సూతకం-జాతాశౌచ
ము-నాప్నోతి-లేదు-తతః-అటుతర్వాత-నాళే ఛిన్నే సతి బొడ్డుతీగె కోయ
బడినదగా-పశ్చాత్-అటుతర్వాత-సూతకం తు-జాతాశౌచము
న్ను-విధీయతే-విధింపబడినది. అనగా శిశువు పుట్టినపిమ్మట యెంతపర్యంత
ము బొడ్డుతీగె కోయరో అంతపర్యంతము పురుడు లేదని తాత్పర్యము॥ ..*

శ్లో॥ దృష్ట్వా తతశ్చ విధివత్సచేలస్నానమాచరేత్। దత్వా గోభూహి
రణ్యాది పశ్చాల్లగ్నం నిరీక్షయేత్॥ టీ॥ తతః-అటుతర్వాత-దృష్ట్వా-శిశువు
ను చూచి-విధివత్-యథాశాస్త్రముగాను-సచేలస్నానం-వస్త్రముతోటి
స్నానమును-ఆచరేత్-చేయదగినది-గోభూహిరణ్యాది-గోదానభూదాన
బంగారు మొదలయిన దానములను-దత్వా-ఇచ్చి-పశ్చాత్-పిమ్మట-లగ్నం
జనించిన కాలలగ్నమును-నిరీక్షయేత్ చూడతగినది. అనగా శిశువు పుట్టినపి
మ్మట-కట్టువస్త్రములతో స్నానము చేసి గోదానము మొదలయిన దానములు
చేసి పిమ్మట జాతకుని యొక్క భావఫలములు జూడవలసినదని తాత్పర్యము॥ *

శ్లో॥ తస్మిన్ జన్మముహూర్తేపి సూతకాంతేథ వా శిశోః। జాతకర్మ చ కర్త
వ్యం పితృపూజనతత్పరైః॥ టీ॥ తస్మిన్-ఆ ప్రసిద్ధమయిన-జన్మముహూర్తేపి-
జనన కాలముహూర్తమందైన-అథవా-అటుగాక పోయినట్టయితే-శిశోః-
శిశువు యొక్క-సూతకాంతే-పురుడు తీరినకాలమందైన-పితృపూజనతత్ప
రైః-మాతృపితృపూజాసక్తులైనవారిచేత జాతకర్మ చ-జాతకర్మము-కర్తవ్యా

చేయదగినది-అనగా శిశువు పుట్టినప్పుడైనా పురుడు తీరినపిమ్మటనైనా నామ
కరణకాలమందైనా జాతకర్మము చేయవచ్చునని తాత్పర్యము॥ ... ... *

నామకరణము.

శ్లో॥ నామకర్మదశమేథవాహని ద్వాదశేహని-శుచిష్వావాఽథియుతే॥ స్వోచ్చ
మిత్రభవనేషు సద్గ్రహైస్సాద్వృశైర్యది విలోకితాశ్శుభాః॥ టీ॥ దశమేహని- ద
శమదివసమునందైనా-అథవా - అటుగాక-ద్వాదశేహని-పదిరెండవదివస
మునందైనా-శుచిష్వావా శుభదివసములయందైనా - శుభాః- శుభఫలప్ర
దములైన-సద్గ్రహాః-శుభగ్రహములు-స్వోచ్చమిత్రభవనేషు- తమతమస్వోచ్చ
మిత్రక్షేత్రములయందు- తాదృశైః - ఇటువంటిశుభగ్రహములచేతను-వి
లోకితాయది - చూడబడినట్లాయెనా-నామకర్మ - నామకరణము- విధీయతే-
చేయదగినది - అనగానామకరణము దశమదివసమందైనను పదిరెండవదివస
మందైనను జేయుటమంచిది - అటుగాకున్న శుభదినములయందు సూర్యాది
గ్రహములు తమతమవుచ్చమిత్ర స్వక్షేత్ర కేంద్రకోణములలో గూడియు
న్నకాలములయందు నామకరణము జేయుట మంచిదని తాత్పర్యము ఈ శ్లో
కార్థమందు నామకరణము దశమదివసమందైనా ద్వాదశదివసమందైనా జే
యుటమంచిదని చెప్పియున్నదిగదా యిట్లున్న నితరగ్రంథములకు విరుద్ధమై
యున్నందున యీవచనమునకు పూర్వపక్షవచనముగ నిర్ణయము చేసి సిద్ధాంతవచన
మును వ్రాయుచున్నాము॥ ... . *

కాలామృతే.

శ్లో॥ జాతానంతరమేవనామకరణం శస్తం ద్వాదశేహ్నిస్ఫుటంవా ప్రస్సై
పసమాప్తురంతుయువతేః కార్యంతతోవ్యత్యయం। శుద్ధిర్జాతకపచనామ్ని
సకలైస్తద్వాదశే షోడశే ద్వావింశే త్రింశకేహ్ని విహితంజాతివ్యవస్థాం
వినా॥ ఈ॥ శ్లోకముయొక్క తాత్పర్యమిక్కడ సూచనగా తెలియజేయుచున్నాము
పదకొండవదివసమునందు - బ్రాహ్మణులకున్ను-పదిరెండవ దివసము
నందు క్షత్రియులకున్ను-పదునారవదివసమునందు - వైశ్యులకున్ను - యి
రువదిరెండవదివసమునందు - శూద్రులకున్ను- యీక్రమముగ-నామకరణ
ము జేయుటమంచిది - అటుగాన-యిరువదవదివసమునందు - బ్రహ్మ- క్షత్రి
య- వైశ్య - శూద్రులకు జాతివ్యవస్థనిమిత్తము లేకనామకరణము జేయుట
మంచిదని భావము॥ ... ... *

శ్లో॥మిత్రాదిత్యమఖోత్తరాశతభిషక్స్వాతీధనిష్ఠాచ్యుత ప్రాజేశాశ్వీశశాంకపౌష్ణదినకృత్పుష్యేషు రాశౌస్థిరే ॥ భిత్రావ్యంచదశీంవిహాయ నవమీంశుద్ధేష్టమేభార్గవ జ్ఞాచార్యామృతపారవారధివసేనామానికుర్యాచ్ఛిశోః॥టీ॥ మిత్రాదిత్యమఖోత్తరాశతభిషక్స్వాతీధనిష్ఠాచ్యుత ప్రాజేశాశ్వీశశాంకపౌష్ణదినకృత్పుష్యేషు-మిత్ర-అనూరాధ - ఆదిత్య - పునర్వసు-మఖ-మఖ-ఉత్తర-ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలు-శతభిషక్-శతభిషము-స్వాతీ-స్వాతీ-ధనిష్ఠా-ధనిష్ఠ-అచ్యుత-శ్రవణము-ప్రాజేశ- రోహిణీ అశ్వి-అశ్విని-శశాంక-మృగశీర్ష-పౌష్ణ-రేవతి-దినకృత్-హస్త- పుష్య-పుష్యమి-ఈనక్షత్రములయందున్ను-స్థిరే- స్థిరమైన-రాశౌ-రాశియందున్ను- భిద్రా-పత్తుభిద్రతిథులున్ను - పంచదశీం పౌర్ణమాస్యున్ను- నవమీ - నవమిని-విహాయ- విడిచిపెట్టి-అష్టమే-ఎనిమిదవస్థానము-శుద్ధేసతి-గ్రహవర్జితముగుచుండగానున్ను భార్గవజ్ఞాచార్యామృతపారవారదివసే-శుక్రబుధగురుసోమకుజవారములయందున్నుపితాతండ్రి-శిశోః-శిశువునకు-నామాని-మాసనామనక్షత్రనామవ్యవహారనామములను-కుర్యాత్ చేయవలసినది॥*

శ్లో॥దైవపూర్వం నరాఖ్యం హిశర్మవర్మానుభావతః॥సుశ్రీయుతంనామపూర్వం రేఖాంతంపవనోత్తరైః॥ టీ॥ దైవపూర్వందేవతావాచకశబ్దముపూర్వమందెగలిగినట్టిన్ని పూర్వం-వ్యవహారనామంబునకాదియందు-సుశ్రీయుతం శుభకరమైనశ్రీకారముతోగూడినట్టి-నామ-నామధేయము-సుపవనోత్తరైః-సంస్కృతభాషావర్ణములచేత - రేఖాంతం-పంక్తితీరుడనుక - శర్మవర్మానుభావాః- బ్రాహ్మణక్షత్రజాతులకువిహితంబులైనశర్మవర్మగుప్తదాసంబులనుంది-నరాఖ్యం హి-హస్తముచేత వ్రాయవలసినదియనుట॥ ... . *

శ్లో॥కృష్ణోనంతోచ్యుతశ్చక్రీవైకుంఠోథజనార్దనః॥ఉపేంద్రయజ్ఞపురుషౌ వాసుదేవస్తథాహరిః॥గోవిందఃపుండరీకాక్షోమాసనామాన్యనుక్రమాత్। కేచిన్నక్షత్రనామానిమర్వంతివిదితాగమాః॥టీ॥కృష్ణః-కృష్ణుడు - అనంతః అనంతుడు-అచ్యుతః-అచ్యుతుడు-చక్రీ-చక్రి-వైకుంఠ-వైకుంఠుడు-జనార్దనః-జనార్దనుడు-ఉపేంద్రః-ఉపేంద్రుడు-యజ్ఞపురుషః-యజ్ఞపురుషుడు-వాసుదేవః వాసుదేవుడు-హరిః హరి-గోవిందః- గోవిందుడు- పుండరీకాక్షః పుండరీకాక్షుడు- యీపదిరెండున్ను అనుక్రమాత్ -వరుసగాను - మాసనామాని చైత్రాదిద్వాదశమాసనామంబులనియెఱుంగవలయు- కేచిత్ - కొందరైన

విదితాగమాః-శాస్త్రవేత్తలు-నక్షత్రనామాని- నక్షత్రనామంబులనున్న-
కుర్వంతి-చేయుచున్నారు- అనగా తండ్రి కుమారునికి నామకరణము సేయున
పుడు మునుపుగా నిందు చెప్పియున్న కృష్ణుడు మొదలయినపదరెండు నామధే
యములను తెలుసుకొని చైత్రాదిమాసంబులలో నేమాసంబునందో ఆమాస
మును వ్రాయవలసినది-యీప్రకారముగా నే నక్షత్రనామవ్యవహారనామం
బులను వ్రాయవలసినదనుట॥ .. .. *

స్త్రీణాం తు.

శ్లో॥ మార్గశీర్షే చ వాగ్దేవీ పుష్యే పద్మావతీ భవేత్। శ్రీదేవీ చైవ సావిత్రీ
భూమిః కల్యాణికా స్మృతా। సత్యభామా పుణ్యవతీ రూపిణీ చేంద్రమత్యపి। చం
ద్రావతీ చ లక్ష్మీశ్చ స్త్రీనామకరణే విదుః॥ టీ॥ మార్గశీర్షే- మార్గశీర్షమాసమునం
దు-వాగ్దేవీ-వాగ్దేవి-పుష్యే-పుష్యమాసమునందు- పద్మావతీ-పద్మావతి- శ్రీ
దేవీ- మాఘమాసమునందు శ్రీదేవి-సావిత్రీ-ఫాల్గుణమాసమునందు-సావిత్రి
భూమిః-చైత్రమాసమునందు-భూదేవి- కల్యాణీ-వైశాఖమాసమునందు-క
ల్యాణీ-సత్యభామా- జ్యేష్ఠమాసమునందు-సత్యభామ-పుణ్యవతీ-ఆషాఢమా
సమునందు-పుణ్యవతి-రూపిణీ- శ్రావణమాసమునందు-రూపిణి - ఇంద్రమతీ-
భాద్రపదమాసమునందు ఇంద్రమతి- చంద్రావతీ-ఆశ్వయుజమాసమునందు
చంద్రావతి-లక్ష్మీః- కార్తీకమాసమునందు లక్ష్మి-వీటిని- స్త్రీనామకరణే- స్త్రీ
ల యొక్క నామకరణమందు- మాసనామానీతి-మాసనామంబులని- విదుః-
పెద్దలు తెలుసుకొనుచున్నారు॥ .. .. *

శ్లో॥ కుమారస్యాభివృద్ధ్యర్థం కుర్యాద్బ్రాహ్మణభోజనం॥ టీ॥ కుమార
స్య - కుమారునకు-అభివృద్ధ్యర్థం - ఉత్తరోత్తరాభివృద్ధిగలుగుటకొరకు- బ్రా
హ్మణభోజనం-బ్రాహ్మణులకు భోజనంబు పెట్టుటను-పితా-తండ్రి-కుర్యాత్
చేయవలయు॥ ... . *

శ్లో॥ ద్వ్యక్షరం వా చతురక్షరం వా విసర్గితో వాంత్యలకారరేఫమ్। తన్నా
మనామాదికమేకచిత్తస్ఫుటం వదేద్దక్షిణకర్ణరంధ్రే॥ టీ॥ తండ్రి యగువాడు-
ఏకచిత్తః-నిశ్చలచిత్తుండై - విసర్గితో వాంత్యలకారరేఫం-వ్యవహారనామము
యొక్క-అంత్యమునకు పూర్వమునందు విధింపబడినలకారరేఫము ల
గలిగినట్టియు ద్వ్యక్షరం వా రెండు వర్ణములుగలదిగానైనను - చతురక్షరం వా
నాలుగు వర్ణములుగలదిగానైనను-వ్యవహారనామమును- తన్నామనామాదికం॥ ఆ

శిశువుయొక్క-మాసనక్షత్ర నామపూర్వకంబుగా- దక్షిణకర్ణరంధ్రే - శిశువుయొక్క కుడిచెవిరంధ్రమున - స్ఫుటం- వ్యక్తమగునట్లు-వదేత్ - చెప్పవలయుననుట॥ .. .. *

శ్లో॥ అష్టమస్థా గ్రహాస్సర్వే నేష్టాస్తే నామకర్మణి। ధనపుత్రసుహృద్భ్రాతృనవమే న శుభశ్శశీ। పాపాస్త్రిషష్ఠలాభస్థాః నామకర్మణి పూజితాః। ద్వాదశేహని కర్తవ్యమ్ శిశోర్నిష్క్రమణం గృహాత్ ॥ టీ॥ నామకర్మణి నామకరణమందు- సర్వే గ్రహాః-సూర్యాదినవగ్రహములు- అష్టమస్థాః- అష్టమస్థానమందున్నవార్లైచున్న నేష్టాః ఇష్టఫలంబులనిచ్చువారు గారు-సశుభః-శుభగ్రహయుక్తుడై ధనపుత్రసుహృద్భ్రాతృనవమే ద్వితీయపంచమచతుర్థతృతీయనవమస్థానములందు -స్థితః-ఉన్న-శశీ-చంద్రుడును-త్రిషష్ఠలాభస్థాః-తృతీయషష్ఠలాభస్థానములందున్న-పాపాః-సర్వంగారకశనిరాహుకేతువులున్న నామకర్మణి నామకరణమందు-పూజితాః పూజింపబడినవారు-అనగా శుభఫలంబులనిచ్చువారనుట॥ ... ... *

ద్వాదశేహని-పదిరెండవదివసమునందు-గృహాత్ -సూతికాగృహమువలననుండి - శిశోః చిన్నవానియొక్క-నిష్క్రమణం-బయలువెడలించుట-కర్తవ్యం- చేయదగినది॥ .. .. *

అథ కంచుకధారణం.

శ్లో॥ అశ్వినీత్వష్ట్రపౌష్ణేజ్యమిత్రోత్తరకరానిలే। సితసౌమ్యేజ్యవారేషు చంద్రతారాబలాన్వితే। శుభేముహూర్తేపూర్వాహ్ణే జయేపూర్ణదినే తథా। కేంద్రత్రికోణగాస్సౌమ్యాః పాపాస్త్ర్యాయారిరాశిగాః। శిశూనాం ధారయేత్తత్ర కంచుకం చిత్రవర్ణకమ్॥ టీ॥ అశ్వినీ-త్వష్ట్రపౌష్ణేజ్యమిత్రోత్తరకరానిలే - అశ్వని-చిత్త- రేవతి-పుష్యమ్యనూరాధోత్తరోత్తరాషాఢోత్తరాభాద్రాహస్తస్వాతులయందును సితసౌమ్యేజ్యవారేషు- శుక్రబుధగురువారములయందు-చంద్రతారాబలాన్వితే-చంద్రతారాబలములతోగూడినట్టి శుభముహూర్తే శుభముహూర్తమునందు పూర్వాహ్ణే పగటిమొదటిభాగమునందు-జయే-జయతిథులయందు- పూర్ణదినే సంపూర్ణదినములందు సౌమ్యాః-శుభగ్రహములు కేంద్రత్రికోణగాస్సంతః - కేంద్రత్రికోణస్థానములను బొందియుండగాను-పాపాః-పాపగ్రహములు- త్ర్యాయారిరాశిగాస్సంతః-తృతీయైకాదశషష్ఠస్థానములను బొందియుండగానున్న శిశూనాం

బాలురకు - చిత్రవర్ణకం-నానావిచిత్రవర్ణములుగల-కంచుకం-చొక్కాయను-
ధారయేత్ -తొడిగింపవలయు॥ ... ... *

డోలారోహణమ్.

శ్లో॥ తృతీయేపంచమే మాసి తస్మాత్ సేనాశుభదినే । ధాత్రు మూలోత్త
రత్రీణితిర్యగ్భేషు ద్విదైవభే ॥ చంద్రతారాబలయుతే చాష్టమేశుద్ధిసంయు
తే । డోలామారోపయేద్బాలం ద్విజపుణ్యాంగనాదిభిః॥ టీ॥ తృతీయే మూడ
వమాసమునందైనను- పంచమేమాసి - ఐదవమాసమునందైనను-తస్మాత్ సే
వా- ఆశిశువుజనించినమాసమునందైనను-శుభదినే శుభదినమునందు - ధా
త్రు మూలోత్తరత్రీణితిర్యగ్భేషు-రోహిణీమూలోత్తరోత్తరాషాఢోత్తరా
భాద్ర తిర్యఙ్ముఖనక్షత్రములయందును-తిర్యఙ్ముఖనక్షత్రంబులనగి- రేవతీ-పు
నర్వసు-హస్త-చిత్త-స్వాతి-అశ్విని-మృగశీర్షానూరాధా జ్యేష్ఠలనుట- ద్విదైవ
భే-విశాఖానక్షత్రమునందును-చంద్రతారాబలయుతే- చంద్రతారాబలసం
పన్నంబైనశుభముహూర్తంబునందును-అష్టమే- ఎనిమిదవస్థానము-శుద్ధిసం
యుతేసతి- గ్రహవర్జితంబగుచుండగానున్న - ద్విజపుణ్యాంగనాదిభిః- బ్రా
హ్మణులు తెరవలు మొదలగువారిచేత- బాలం-శిశువును-డోలాం- ఉయ్యాలను-
ఆరోపయేత్ - ఎక్కింపవలయుననగా-శిశువును-ఉయ్యాలమీద-గూర్చుండ
బెట్టియూచవలయుననుట॥ ... ... *

అథాన్నప్రాశనం.

శ్లో॥ షష్ఠేష్టమేవా దశమే చ మాసి సంవత్సరే వాదివసే ప్రవృద్ధే పక్షేసి
తే వ్యోమ్ని విశుద్ధిభాజి- బాలాన్నభుక్తిర్విహితా మునీంద్రైః॥ టీ॥ షష్ఠే- ఆర
వమాసమందైనను - అష్టమేవా- ఎనిమిదవమాసమందైనను- దశమే చ మా
సి-పదవమాసమందైనను-సంవత్సరే వా-సంవత్సరాంతమునందైనను-దివసే-పగటి
యందును-ప్రవృద్ధేపక్షే-శుక్లపక్షమునందును-సితే శుక్రుడు-వ్యోమ్ని-ఆకాశ
మునందు-విశుద్ధిభాజిసతి-మిక్కిలి పరిశుద్ధుండై ప్రకాశించుచుండగాను-
బాలాన్నభుక్తిః- బాలురకు అన్నప్రాశనము-మునీంద్రైః - ఋషీశ్వరు
లచేత-విహితా చెప్పబడినది॥ .... *

శ్లో॥ దేవతాపురతస్తస్య ధాత్ర్యుత్సంగగతస్య చ । అలంకృతస్య భూషా
భిస్సన్నపాత్రే చ హాంఛితే । మధ్వాజ్యకనకోపేతే ప్రాశయేత్పాయసం శుభం॥
టీ॥ దేవతాపురతః- దేవుని యెదుట- ధాత్ర్యుత్సంగగతస్య చ-అన్నప్రాశనము-సే

యువానితొడయందు మగూర్చుండిసట్టియు-భూషాభిః-ఆభరణములచేత-అలం కృతస్య-అలంకరింపబడిన-తస్య - ఆశిశువునకు-మధ్వాజ్యకనకోపేతే-తేనె నెయ్యి-బంగారులతోగూడిన-వాంఛితే-ప్రియమైన- అన్నపాత్రే-సువర్ణర జితాదివికారంబైనభోజనపాత్రంబునందు-స్థితం - ఉంచిన శుభంకర మైన-పాయసంజీరాన్నమును ప్రాశయేత్ -భక్షింపజేయవలయును - అన గాబాలురకునన్నప్రాశనముసేయునెడలమేనమామ మొదలగువారు శిశువునుదమతొడమీదగూర్చుండబెట్టుకొని సువర్ణాదివికారంబైనపాత్రం బునందుపాయసంబునుంచి దానియందునెయ్యి-తేనెయునుమిశ్రముచేసి అట్టిపాయసంబునుసువర్ణాభరణాదులచేతదేవునెదుటనాశిశువునకునూత నాన్నప్రాశనముసేయవలయుననితాత్పర్యము॥ ... ... *

శ్లో॥ ఆదిత్యసౌమ్యవసుతిష్యకరానిలాశ్విమిత్రాఖ్యవిష్ణువరుణోత్తర భానిచిత్రా। బాలాన్నభోజనవిధౌదశమేచశుద్ధే। భిద్రాన్వివర్జ్యనవమీంతి థయశ్శుభాస్స్యుః॥ టీ॥ ఆదిత్య- సౌమ్య- వసుతిష్యకరానిలాశ్విమిత్రాఖ్య- విష్ణువరుణోత్తరభాని-ఆదిత్య-పునర్వసు-సౌమ్య-మృగశీర్ష-వసు-ధనిష్ఠ-తిష్య పుష్యమి-కరహస్త- అనిలస్వాతి- అశ్వి - అశ్వని-మిత్రాఖ్య-అనూరాధ-వి ష్ణుశ్రవణమువరుణశతభిషము - ఉత్తరభాని - ఉత్తరోత్తరాషాఢోత్తరాభా ద్రలున్ను-చిత్రా చిత్తానక్షత్రమును దశమేచ- అన్నప్రాశనలగ్నమునకు- బదియవదియగుస్థానము-శుద్ధేసతి- గ్రహరహితంబగుచును దగానున్ను- భి ద్రా-భిద్రతిథులనున్నునవమీంచ-నవమినిన్నివిహాయ-విడిచి- తిథయః-మిగి లినతిథులును-బాలాన్నభోజనవిధౌ-బాల-బాలురయొక్క అన్నభోజనవిధౌ అన్నప్రాశనవిధియందు-శుభాశ్శుభఫలంబులనిచ్చునవి-స్యుః-అగుచున్నవి॥

శ్లో॥ వారాశ్శుభాశ్చగురుచంద్రసితేందుజానాం। మేషాదిమీనరహితా విహితాసిభాని భుక్తౌశిశోశ్శుభకరాఃపరిహృత్యసౌమ్యం- భౌమంసితంనవ మనైధనసప్తమేషు॥ టీ॥ శిశోఃశిశువుయొక్క- భుక్తౌ- అన్నప్రాశనవిధి యందు-గురుచంద్రసితేందుజానాం గురుసోమ-శుక్రబుధులయొక్క వారా శ్చవారములును శుభాః-శుభకరములైనవి- మేషాళీ-మీనరహితాని-మేషవృ శ్చికమీనరాసులచేత - వర్జితములైనభాని-రాసులును హితాని - అష్టఫలము లనిచ్చునవినవమనైధనసప్తమేషు నవమాష్టమసప్తమస్థానములయందుసౌ మ్యం బుధుని- భౌమం అంగారకుఁ సితంశుక్రుని - క్రమముగాపరిహృత్య

విడిచిపెట్టి యితరస్థానములం దున్న సూర్యాదినవగ్రహములును శుభక
రాః- శుభములను జేయువారనుట - ఇతరములైన కాలామృతాది గ్రంథముల
యందైన - నన్నప్రాశనలగ్నంబునందు పాపగ్రహంబులుండినను విశేష
దోషంబనియును - శుభగ్రహంబులుండినను విశేషశుభఫలంబనియును ప్రతి
పాదింపబడియున్నదిగాన నిచ్చట నట్టి విషయమును దెలియజేయనికతంబున
కాలామృతశ్లోకంబిచ్చట వ్రాయబడుచున్నది॥ .. .. *

శ్లో॥ కుష్టీలగ్నగతే వాతనుకళే చంద్రే సదాభిక్షుకః పూర్ణేందౌ బ
హుసత్రకోవనిసులేప త్ర్యాంశే జ్ఞానవాన్ - జీవేజబహుభోగవాన్ భృగు
సుతే దీర్ఘాయురకాంక్షత్మజే - వాతాంగీత మసిద్ధ్వజేప్య నశనీ బాలాన్న
భోక్తా భవేత్॥ ... ...*

ఈశ్లోకార్థము కాలామృతవ్యాఖ్యయందు విశేషముగా వివరింపఁ
బడియున్నదిగనుక నిచ్చట సూక్ష్మముగా దెలియజేయబడెను॥ · *

నవవస్త్రధారణమ్

శ్లో॥ హస్తోత్తరావాయు పునర్వసుతిష్యమిత్రత్వాష్ట్రద్విదైవవిధివారు
ణపౌష్ణభేషు - రిక్తాః క్రియాళి హరిచాపఝషార్కభౌమవారాన్విహాయ నవ
వస్త్రముశంతిధార్యం॥ టీ॥ హస్తోత్తరావాయుపునర్వసుతిష్య మిత్రత్వాష్ట్ర
ద్విదైవవిధివారుణపౌష్ణభేషు - హస్త - హస్త - యందనుడు ఉత్తరాఉత్తరోత్తరా
షాఢోత్తరాభాద్రలయందును - వాయు - స్వాతియందును - పునర్వసు - పునర్వసు
నక్షత్రమందును - తిష్య పుష్యమియందును మిత్ర అనూరాధయందును - త్వాష్ట్ర
చిత్తయందును - ద్విదైవ విశాఖయందును - విధి - రోహిణియందును - వారుణ - శత
భిషయందును పౌష్ణభేషు - రేవతియందును - రిక్తాః - రిక్తతిధులందున - క్రియాళిహ
రిచాపఝషార్కభౌమవారాన్ - క్రియ - మేషమును - అళి వృశ్చికమును - హ
రిసింహమును - చాప ధనుస్సును - ఝష మీనమును - అర్క - ఆదివారమును భౌ
మవారాన్ అంగారకవారమును విహాయ విడిచిపెట్టి మిగిలిన తిథిరాశివా
రములయందు నవవస్త్రం నూతనవస్త్రము ధార్యం - ధరింపదగినదియని ఉశంతి
పెద్దలుచెప్పుచున్నారనుట॥ ... ...

కేశఖండనమ్

శ్లో॥ అశ్వీపుష్యపునర్వసూమృగశిరస్స్వాత్యంతవిష్ణుత్రయం చంద్ర
జ్ఞామరపూజ్యశుక్రసహితాః పూర్ణాజయాఖ్యాశ్శుభాః పూర్వాహ్ణే శుభల

గ్నహోరదివసేయుగ్మే చమాసే శిశోః కేశచ్ఛేదనమిష్టదం మునివరైరు
క్తంవరాహాదిభిః॥టీ॥ అశ్వీ-అశ్వినియు-పుష్య పునర్వసూ-పుష్య పునర్వసునక్ష
త్రములును-మృగశిరస్స్వాత్యంతధనిష్ఠాత్రయం మృగశీర్ష-స్వాతి-రేవతిశ్ర
వణధనిష్ఠశతభిషములును-చంద్రజ్ఞామరపూజ్యశుక్రసహితాఃచంద్రబుధగు
రుశుక్రవారములతో గూడిన-పూర్ణాః-పూర్ణతిథులును-జయాఖ్యాఃజయతిథులు
నుశుభాః కేశఖండనమునకు శుభకరములైనవియగును [illegible] పూర్వాహ్ణే
పగటిపూర్వభాగమునందును శుభలగ్నహోరదివసే శుభగ్రహాధిపత్యము
గల-లగ్న-లగ్నమునందును హోర-హోరాగయందును దివసే-దినమునందును
యుగ్మేమాసేచ సమమాసమునందును శిశోః-శిశువునకు-కేశచ్ఛేదనం-కేశఖం
డనము-ఇష్టదం-శుభప్రదంబని-వరాహాదిభిః వరాహమిహిరులు మొదలుగా
గల-మునివరైః ఋషిశ్రేష్ఠులచేత-ఉక్తం చెప్పఁబడినదియనుట॥ ... ...*

అథకర్ణవేధః.

శ్లో॥ మాసేషష్ఠేసప్తమేవాష్టమేవా వేధ్యౌకర్ణౌద్వాదశేషోడశేహ్ని-మ
ధ్యేవాహ్నః పూర్వభాగేనరాత్రౌ-నక్షత్రే ద్వేతిథీ వర్జయిత్వా॥టీ॥
ద్వాదశే-శిశువుపుట్టిన దినమునకు పండ్రెండవదివసమునందైనను - షోడశే
హ్ని-పదియారవదివసమందైనను-అథవా అటుగాకపోయిన-షష్ఠేమాసే-
ఆరవమాసమందైనను-సప్తమేవా-ఏడవమాసమునందైనను-అష్టమేవా-ఎ
నిమిదవమాసమునందైనను మధ్యేవా-మధ్యాహ్నకాలమందైనను-అహ్నః
పూర్వభాగే-అహ్నః-పగటియొక్క-పూర్వభాగే-పూర్వభాగమునందైన
ను-ద్వేనక్షత్రే రెండునక్షత్రములను - ద్వేతిథీ-రెండుతిథులను - వర్జయి
త్వా విడిచిపెట్టి-అనఁగా [illegible] నక్షత్ర [illegible] ను-శిశోః-శిశువు
యొక్క-కర్ణౌ-చెవులు వేధ్యౌ-కుటవఁబడవలెను [illegible] రాత్రౌ-రాత్రికాలమునందు
నకర్ణవేధనముగూడదనుట॥ ... . *

శ్లో॥ హరిహరకరచిత్రాసౌమ్యపౌష్ణోత్తరాఖ్యా - [illegible]ఘటాళి
సింహలగ్నే వివర్జే- శశిబుధగురుకావ్యవాసరే [illegible] హితిథి
షుశుద్ధే నైధనే కర్ణవేధః॥టీ॥ హరిహరకరచిత్రాసౌమ్య పౌష్ణోత్తరాఖ్యా ఇతి
వసుహస్తశ్రవణ [illegible] హస్తచిత్రా మృగశీర్ష రేవత్యుత్తరోత్తరాషాఢో
త్తరాభాద్రా పుష్యపునర్వసు ధనిష్ఠాద్వయం [illegible] - ఘటాళిసింహలగ్నైః
కుంభవృశ్చికసింహలగ్నములచేత - వివర్జిత విడువఁబడిన యితరలగ్నము

లయందు-శశిబుధగురుశుక్రాణ్వారే-సోమబుధగురుశుక్రవారములయందును పర్వరిక్తా రహితతిథిషు-పర్వ - పంచపర్వములచేతను రిక్తతిథుల చేతను రహిత - వర్జితములైన-తిథిషు ఇతరతిథులయందు నైధనే-కర్ణవేధలగ్నంబునకెనిమిదవస్థానము-శుచేసతి గ్రహవర్జితంబగుచునుండగా నుకర్ణవేధః- కర్ణవేధము-కార్యః చేయదగినది యనుట॥ ... ... *

శ్లో॥కర్ణవేధనలగ్నస్య నేష్టాస్సర్వేష్టమేస్థితాః - ఉక్తేనైవవిధానేనకుర్యాత్కర్ణస్య వేధనం- అనుక్తమపికుర్యాచ్చేత్కర్ణచ్ఛేదో భవిష్యతి॥టీ॥ కర్ణవేధనలగ్నస్య-కర్ణవేధనలగ్నమునకు-అష్టమే-ఎనిమిదవస్థానమునందు-స్థితాః ఉన్న- సర్వే - గ్రహములును- నేష్టాః అష్టవములనిచ్చువారుగారు-ఉక్తేనైవవిధానేన-ఈవెనుకజెప్పబడినవిధిచేతనే-కర్ణస్య వేధనం-కర్ణవేధనంబను-కర్మమును-కుర్యాత్ చేయవలయును-అనుక్తం-ఈ చెప్పబడినవిధికంటే వ్యతిరిక్తముగాను-కుర్యాచ్చేత్ - చేసినను-కర్ణచ్ఛేదః కర్ణ-చెవులయొక్క ఛ్ఛేదః- తెగిపోవుట-భవిష్యతి-కాగలదనుట॥ ... ...*

చౌలవిధిః

శ్లో॥తృతీయవర్షేవ్యథపంచమేబ్దేగతత్రిభాగేప్రవదంతిచౌలమ్। ఉదగ్గతేర్కేగురుశుక్రతేజః - ప్రకాశితంవ్యోమ్ని చ శుక్లపక్షే॥టీ॥ తృతీయవర్షేపి-మూడవసంవత్సరమునందైనను- అథ- అటుగాకపోయిన పంచమేబ్దే ఐదవసంవత్సరమునందైనను-గతత్రిభాగే తగడచినట్టి-త్రిభాగే-మూడుభాగములుగలిగిన-పంచమ-సంవత్సరమునందున-అర్కే-సూర్యుడు-ఉదగ్గతేసతి ఉత్తరాయణమునుబొందియుండగాను - వ్యోమ్ని- ఆకాశమునందు-గురుశుక్రతేజః గురుశుక్రులతేజమ్ము - ప్రకాశితంసత్ -ప్రకాశించుచునుండగాను - శుక్లపక్షేచ శుక్లపక్షమునందు-చౌలమ్ - చౌలకర్మము-కార్యమ్-చేయదగినదియని- ప్రవదంతి చెప్పుచున్నారు॥ ... ...*

శ్లో॥ఆదిత్యసౌమ్యవసువైష్ణవపౌష్ణతిష్య - త్వాష్ట్రాశ్వి చండకిరణేషుదివా ప్రశస్తమ్-స్వాతివిధాతృవరుణో త్తరభాంశమధ్యా - న్యాహుర్నిశాస్వపిన చతురకర్మ కార్యమ్॥టీ॥ ఆదిత్యసౌమ్యవసువైష్ణవపౌష్ణతిష్య త్వాష్ట్రాశ్విచండకిరణేషు- ఆదిత్య-పునర్వసుయందును-సౌమ్య-మృగశిరయందును-వసు-ధనిష్ఠయందును- వైష్ణవ - శ్రవణనక్షత్రమునందును-పౌష్ణ - రేవతియందును-తిష్య పుష్యమియందును-త్వాష్ట్ర-చిత్తయందును-అశ్వి-అశ్వినియందును-చండకిర

శేషు-హస్తయం౦ నుంకివా పగటియందు-చౌలమ్-చౌలము-ప్రశస్తమ్-ప్ర
శస్తంబైనది-యనియును-స్వాతీ ధాతృవ జ్యేష్ఠభాని-స్వాతీరోహిణీశత
భిషక్ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలును ధ్యా చూడాకర్మంబునందున ద్వ
మనక్షత్రంబులనియు-నిశాస్వపి-రాత్రియందును-చూడాకర్మచౌలకర్మ మనకా
ర్యమ్-చేయదగినది గాదనియును - ఆహుః పెద్దలు చెప్పిరటను॥ ... *

శ్లో॥ షష్ఠ్యష్టమీప్రతిపద స్సిథయశ్చరిక్తా విజ్యార్కశ్చ శశాంకగురు సోమజ
భార్గవాణాంవా రాంశకోదయవిలోకనమిష్టమాహుః క్షౌరేతు కర్మణిశుభం
నదిశంతిచాన్యే॥ టీ॥ క్షౌరేటుకర్మణి యందు ర్మమునందె న-షష్ఠ్యష్టమీ ప్రతిప
దః-షష్ఠ్యష్టమీప్రతిపత్తులనెడు-తిథయశ్చ-తిథులును-రిక్తాః-రిక్తతిథులును వ
జ్యార్కాదివిడువంగినవి-శశాంకగురుసోమజభార్గవాణాం చంద్ర గురు బుధశు
క్రులయొక్క-వారాంశకోదయావిలోకనం-వారవారములను-అంశకఅం
శలనన్న ఉదయలగ్నములనున్న విలోకనమ్ దృష్టులనున్న ఇష్టం అభీష్టఫలం
బులనిచ్చువాటినిగా ఆహుః-చెప్పుదురు అన్యే యితరములైనపాప గ్రహము
లయొక్క వారాంశలగ్నదృష్టులైనశుభమ్ శుభఫలము నదిశంతి ఇవ్వ
వనియర్థంబరుట॥ ... ... *

శ్లో॥ కర్కటాంగనామిథునమీనతులోక్షనక్రాః పూజ్యాః క్రియాలిహరి
చాపఘటాజఘన్యాః - తేపిస్వవీర్యశుభఖేటయుతా విధేయాచవులెఖటో
శుభయుతోపినిషిద్ధ ఏవ॥ టీ॥ చౌలేచూడాకర్మమునందు కర్కటాంగనామిథు
నమీనతులోక్షనక్రాః-కర్కాటకకన్యా - మిథునమీనతులా వృషభ మకరరా
సులు పూజ్యాః - ఉత్తమంబులు - క్రియాలిహరిచాపఘటాః-మేషవృశ్చిక
సింహధనుః-కుంభరాసులు జఘన్యాః అధమములు తేపి - ఆయధమములైన
మేషవృశ్చికసింహ ధనుఃకుంభరాసులును-స్వవీర్య - శుభఖేటయుతా చేత్
స్వవీర్యతనయొక్కబలములతోటిన్ని శుభ ఖేటశుభగ్రహములతోటిన్ని యు
తా శ్చేత్ గూడుకొనియున్నట్టయితే విధేయా చేయదగినవి-అయినప్పటికిన్ని
ఘట కుంభ రాశిశుభయుతోపి-శుభగ్రహసహితంబైనప్పటికిన్ని - నిషిద్ధఏవ
చూడాకర్మంబునందు నిషేధింపబడినదియనుట॥ ... . *

శ్లో॥ త్రికోణకేంద్రాయగతేషుసౌమ్యే- ష్వాయారితుశ్చికాచమా
త్రితేషుపాపేషుసుశోభనేషు కేశిశూనాం చౌలంప్రశస్తంమునిభిఃప్రదిష్టమ్॥
టీ॥ సౌమ్యేషు సౌమ్యగ్రహములు త్రికోణకేంద్రాయగతేషు సత్సు త్రికో

ణపంచమనవమదశస్థానములయందును- కేంద్ర-లగ్నచతుర్థసప్తమ-దశ
మస్థానములందున్ను-అష్టమ- ఎనిమిదవస్థానమునందును-గతేషు-గతములై-పొంది
యుండగాను-పాపేషు-పాపగ్రహములు-ఆయత్రికష్టితత్రిషు - పదక
కొండారుమూడవ స్థానములను - ఆశ్రితేషుసత్సు- ఆశ్రయించియుండగాను
న్ను-అష్టమకేంద్రే- ఎనిమిదవస్థానము-శుద్ధేసతి - గ్రహవర్జితంబగుచునుండగాను
న్ను-శిశూనాం-శిశువులకు-చౌలం-చౌలకర్మ ప్రశస్తం-ప్రసిద్ధమైనదిగాను-
ముభిః- ఋషిపుంగవులచేత- ప్రదిష్టం- చెప్పబడినదియగుట॥ .. .. *

శ్లో॥ సూనోర్మాతరిగర్భిణ్యాం చూడాకర్మ నకారయేత్। యదికుర్యాద్వి
పత్తిస్స్యాద్దంపత్యోశ్చశిశోర్వా॥ టీ॥ సూనోః-శిశువుయొక్క-మాతరి-త
ల్లి-గర్భిణ్యాం-సత్యాం గర్భముగలదియగుచుండగా- చూడాకర్మ - చూడాక
ర్మము-నకారయేత్ -చేయగూడదు-కుర్యాద్యది-చేసినచో-దంపత్యోశ్చ-దంపతుల
కునైనను-శిశోర్వా-శిశువునకైనను-విపత్తిః-ఆపద-స్యాత్ -అగునని తెలి
యవలయునదుట, ... *

అక్షరస్వీకరణమ్.

శ్లో॥ ఉదగర్కే-పంచమేబ్దేపంచమేహాశిపంచమే। నవసేపచబాలానా
మక్షరగ్రహణంస్మృతమ్॥ టీ॥ ఉదగర్కే-సూర్యుడుత్తరాయణమును-బొంది
యుండగానున్న పంచమేబ్దే-ఐదవసంవత్సరమునందు-పంచమేహాని- ఐద
వదూసమునందు-పంచమేవసేపిచ- ఐదవవసమునందైన-బాలానాం- గ్ర
హణధారణ-పటువులైన- బాలురకు- అక్షరగ్రహణం- అక్షరస్వీకరణముస్మృ
తం మునులచేతజెప్పబడినది॥ ... ... *

శ్లో॥ ఉదగ్గతేభాస్వతిపంచమేబ్దే ప్రాప్తేక్షరస్వీకరణంశిశూనాం। సరస్వ
తీంవిఘ్నవినాయకంచగురూన్సనాద్యైరభిపూజ్యకుర్యాత్॥ టీ॥ భాస్వతి సూ
ర్యుడు-ఉదగ్గతేసతి- ఉత్తరపుదిక్కును పొందియుండగానున్న-పంచమేబ్దే
ఐదవసంవత్సరము ప్రాప్తేసతి-సంప్రాప్తమగుచుండగా-సరస్వతీం సా
ధ్వీనిన్ని-విఘ్నవినాయకం-గణాధిపతిన్ని- గురూన్ సనాద్యైః- పాయస
ము మొదలైన-ద్రవ్యములచేత అభిపూజ్య- పూజించి-శిశూనాం - బాలుర
కు-అక్షరస్వీకరణం-అక్షరస్వీకారమును-కుర్యాత్ - చేయవలయునదుట॥ *

శ్లో॥ హస్తాదిత్యసమీరమిత్రపురజిత్త్వాష్ట్రాశ్విచిత్రాచ్యుతే। స్వా రా
రాఢరుజవాసరాదిరహితేలాకౌచరేబోధ్యే।పఠేత్ స్పృక్కశాకరేప్ర

పఠంతి శ్రావిహోయసాస్త్రమీం। వర్జ్యిమష్టమశుద్ధిభాజి భవనే ప్రోక్తాక్షురస్య కృతిః॥
టీ॥ హస్తాత్త్రయ సమీ మిత్ర పుష్య జిత్త్వాష్ట్రాశ్విచిత్రాశ్రవ్య తేషు-హస్తపున
ర్వసు-స్వాతిపూర్వాభాద్రా రేవత్యశ్వినీచిత్రాశ్రవణములయందు- ఆర్కా
రార్కివాసరాద్విహీతే-శుభగ్రహవారములచేతవిడిచినంబలైన-
వారములయందు- అనగా శుభగ్రహవాసరములయందు- చరేరాశౌ-
చరరాశియందున-ఉదయేపత్తే-ఉదయపడమునందున్న- పూర్వాహ్ణశా
కరే-పూర్వాహ్ణంబ ప్రస్తుతసి-అశుద్ధుండగానున్న-ప్రతిపదం ఉదయ
ప్రతిపత్తిసన్న లగ్నాదిరిక్తతిథులనున్న- అష్టమీం- ఉభయాష్టమలను
న్నమిష్టం- ఉభయపక్షములనున్న-విహాయ విడచిపెట్టి-లగ్నమశుద్ధిభాజి-
అష్టమశుద్ధిపొందినటువంటి భవనే-లగ్నమునందును-క్షురస్య కృతిః- క్షౌర
కర్మము ప్రోక్తా-చెప్పబడినది॥ .. . . *

ఆథోపనయనప్రకరణమ్,

శ్లో॥ ఉక్తే ద్వాదశవర్షమాద్యేష్టమే ప్రాగ్నిసాధుచ్యతే మౌంజీబంధః॥
అధ్యాయస్త్రీసుతా వ్యాసంస్థే చేద్వాగీశే వృద్ధిలో త్రాంశబంధః టీ।
గర్భాష్టమాద్వాదశవర్షేగర్భాష్టమేషు- బ్రాహ్మణమునకీ తేత్యాది బ్రాహ్మణుల
కును చెప్పబడిన-సంవత్సరములయందును-ఉక్తరీత్యా-చెప్పబడిన-వసంతాది
ఋతువులయందును-విప్రాదీనాం- బ్రాహ్మణక్షత్రియవైశ్యులకు-మౌంజీబం
ధః- ఉపనయనము. ఉచ్యతే చెప్పబడుచున్నది-వాగీశే-బృహస్పతి- అధ్యా
యస్త్రీపుత్ర-సంస్థేచేత్ శిశోజన్మనక్షత్రమనకు త్రికోణ వ్రతయులాదిస
ప్తమనవపంచమస్థానములందుండినట్లాయెనా- శిశోః - బాలునకు-మౌంజీ
బంధః- ఉపనయనము-శ్రేష్ఠ- అనగని తెలియవలయుననుట॥ .. ... *
శ్లో॥ ఋగ్వేదాధిపతిర్గురుర్యజుర్వేదాధిపస్సితః। సామవేదాధిపోభౌ
మశ్శశిజోథర్వణాయకః॥టీ॥ జీవః బృహస్పతి-ఋగ్వేదాధిపః- ఋగ్వే
దంబునకధిపతియని-సితః-శుక్రుండు-యజుర్వేదాధిపః-యజుర్వేదంబు
నకధిపతియని-భౌమః-అంగారకుడు-సామవేదాధిపః-సామవేదంబునక
ధిపతియని-శశిజః- బుధుడు- అథర్వణనాయకః-అథర్వణవేదంబునకధిప
తియనియుం తెలియవలయుననుట॥ . .. . *
శ్లో॥ చంద్రాదిత్యోత్తరాశ్విశ్రవణమృగకరత్వాష్ట్రపౌష్ణానిమిత్ర
ప్రాజాపత్యేషు సౌమ్యాగురుశశిభృగువారాస్యం తకేషు। త్యక్త్వాన
ధ్యాయరిక్తాపిత్ర్యతిథిషు యమారామయామాస్యరాశౌ గోజోపాంత్యాత్

నాకర్త్యు తులమిథునభేష్వష్టమే దామిన్యర్కే టీ॥ చంద్రాదిత్యోత్తర [illegible] శ్రవణాః సుముహుర్త్వక్షేషు పూర్ణా [illegible] ఋక్షత్రయం జేశార్కేషు - మృగశీర్షపుష్య హస్తోత్తర [illegible] ఉత్తరాభాద్రా శ్వినీ-శ్రవణ-ధనిష్ఠ-స్వాతి-చిత్ర-రేవతి హస్తానూరాధా-రోహిణీ-పుష్యములయందును - సౌమ్యములగు - శశ [illegible] ద్వారా [illegible] కేమ బుధగురు-సౌమ శుక్రాంగారకముల యొక్క -రాసులయందును- [illegible] యందును-త్యక్తానధ్యాయరిక్తాపిత్[illegible]-త్యక-ని డిచి పెట్టబడిన-అనాధ్యాయ-ఇత్యనైమిత్తికానాధ్యాయములు [illegible] రిక్త తిథులున్ను- పిత్రుతిథియు- శ్రావణమాసములున్ను- గలతిథులయందు-యామా [illegible] యుక్తాన్యదా- శన్యంగా కసూర్యలతో గూడిన [illegible] సులకంటె- న న్యంబులైన రాసులందు [illegible] - గోజో [illegible] నాకేతు-మిధునభౌ మ-వృషభ-మేష-కుంభ-కన్యా- కటక- తులామిథున రాసులయందును - అష్టమే [illegible] ఉపనయనలగ్నంబున కెనిమిదవలగ్నంబు- శుద్ధేసతి గ్రహాన్వితం బగుచునుండగా- ఉపనయనం ఉపనయనము- [illegible] గనవలయును.

గ్రంథాంతరే.

శ్లో॥ మైత్రహస్తత్రయే విష్ణుత్రయే పౌష్ణోత్తరాత్రయే। ధాత్ర్యదిత్యేందు జ్యేష్ఠాశ్వి [illegible] ఖేషూత్తమం వ్రతం॥ టీ॥ మైత్రహస్త త్రయే-అనూరాధా-హ స్త-చిత్ర-స్వాతులయందున్ను-విష్ణుత్రయే-శ్రవణ-ధనిష్ఠా-శతభిషములయం దున్ను-పౌష్ణోత్తరాత్రయే-రేవతీ ఉత్తరా [illegible] భాద్రలయందున్ను ధాత్ర్యదిత్యే రోహిణీమృగశీర్షలయందున్ను-అదితి జ్యేష్ఠా-పునర్వసు-పు [illegible] ములయందున్ను దస్రభే-అశ్వినియందున్ను- వ్రతం-ఉపనయనవ్రతము ఉత్తమంబు-ముఖ్యమైనదియనుట॥ ... .

శ్లో॥ చూడాజేబంధ [illegible] తే బ్రాహ్మణానాం జన్మనా గర్భాధానాజ్జన్మతో వాష్టమే బ్దే। భూమీశానామేకాదశే [illegible] వైశ్యానాం [illegible] తద్వదేవ॥ టీ॥ బ్రా హ్మణానాం- బ్రాహ్మణులకు-గర్భాధానాత్ - గర్భాధారణము మొదలుకొని యైనను-జన్మతో వాపుట్టినది మొదలుకొనియైనను - అష్టమే-యెనిమిదవ దైన-అబ్దే-సంవత్సరమునందు ఉపనయనజేబంధః - వ్రతబంధము శస్తతే ప్రశం సింపబడుచున్నది- [illegible] ఈ చెప్పినగర్భాధానజన్మవిధ ప్రకారము - ఏకా దశే పదునకొండవదియగు. అబ్దే- సంవత్సరమునందు భూమీశానాం-క్షత్రి యులకున్ను- తద్వదేవ - ఆవిధముగానె-ద్వాదశే- పండ్రెండవసంవత్సరమం దు

నంత-వైశ్యాదులకు శుక్లపక్షమున్ను-మౌంజీబంధః-ఉపనయనము శస్యతే ప్రశంసింపబడుచున్నదియని యర్థమనుట॥ ... ... *

శ్లో॥ ఋతుర్వసంతస్స్యాద్విప్రాణాం గ్రీష్మో నృపాణాం చ శరద్విశాం చ। ప్రత్యక్షబంధే యది వా ఖిలానాం మాఘాది షట్శుభదాస్తు మాసాః॥ టీ॥ విప్రాణాం-బ్రాహ్మణులకు-వసంత ఋతుః-వసంత ఋతువున్ను-నృపాణాం తు-క్షత్రియులకు-గ్రీష్మః-గ్రీష్మ ఋతువున్ను-విశాం-వైశ్యులకు శరత్తున్ను-శరదృతువున్ను ప్రత్యక్షబంధే-ఉపనయనవ్రతమునందు శుభదః-శుభప్రదంబైనది-యది వా-పక్షాంతరంబునందు-అఖిలానాం-సమస్త బ్రాహ్మణాదివర్ణములకున్ను మాఘాదయః మాఘమాసము మొదలైన షట్శుభమాసాః-ఆరు మాసములున్ను-శుభదాః శుభకరంబులు-భవంతి-అగుచున్నవియని యెఱుంగవలయుననుట॥ ... ... *

శ్లో॥ చంద్రో మాతా పితా సూర్యః ప్రాణాశ్చైవ బృహస్పతిః। తస్మాద్బలత్రయం మాన్యం లగ్నే వా గోచరేపి వా॥ టీ॥ చంద్రః-చంద్రుడు-మాతా-మాతృకారకుడు-సూర్యః-సూర్యుడు-పితా-పితృకారకుడు-బృహస్పతిః-గురుడు ప్రాణాశ్చైవ-ప్రాణకారకుడున్ను-భవతి-అగుచున్నాడు-తస్మాత్-అందువలన-లగ్నే వా-ఉపనయనలగ్నమునందైనను గోచరేపి వా గ్రహచారమునందైనను-బలత్రయం చంద్రరవిగురుబలములు-మాన్యం-గ్రాహింపదగినవి యనగా విచారింపదగినవియనుట॥ ... ... *

శ్లో॥ శాఖేశ రవిః వర్ణేశ గురూణాం బలభార్గవకమ్। తథాప్యేషాం గురుబలం ముఖ్యమాచార్యశిష్యయోః॥ టీ॥ శాఖేశ రవి వర్ణేశ గురూణాం స్వశాఖాధిపరవివర్ణాధిపబృహస్పతుల యొక్క బలభార్గవకమ్ బలము భార్గవమంను గలుగునట్లుగా-ఉపనయనముహూర్తము విచారింపదగినది--తథాపి-అట్లైనను ఈ చెప్పినస్వశాఖాది పరవివర్ణాధిప బృహస్పతులలోపల గురుబలమ్ బృహస్పతిబలము ఆచార్యశిష్యయోః ఆచార్యవటువులకు ముఖ్యమ్ ఆవశ్యకంబుగా నుండవలయుననుట॥ ... ... *

శ్లో॥ ఉక్తేపి వర్షే బలీ గురుశ్చేత్ త్యాజ్యం ప్రశస్తే వ్రతబంధకర్మ। అనుక్తవర్షేపి సబలప్రదోపి నైవైతయోర్బలం బలీయః॥ టీ॥ ఉక్తేపి వర్షే-ఉపనయనార్హంబుగాఁ జెప్పఁబడిన గర్భాష్టమాదిసంవత్సరమునందు గురుడు-బృహస్పతి-నబలీచేత్ స్థానాదిబలయుక్తుడు గాకపోయినట్లాయె

నాశాంత్యా బృహస్పతిః వ్యయస్థైన పూజాహోమాదిశాంతిచేత-క్రతుబం
ధకర్మ-ఉపనయన వ్రతము. ప్రశస్తమ్-ప్రసిద్ధంబగును-అబ్దాంతప్రోక్షే-చెప్ప
బడని-సంవత్సరమునందున్నః- ఆబృహస్పతి-బలప్రతోపి బలయుక్తుండైనను-
నైవ-సమర్థుండు గాడు-తయోః-ఆసంవత్సర-బృహస్పతి-బలంబులలోపల అ
బ్దబలం-సంవత్సర-బలముబలీయః-బలవత్తరమైనదియని తెలియవలయుననుట॥

శ్లో॥ జన్మాంతనిధనస్థోపి పూజయా శుభదో గురుః-ఉక్తాబ్దే చేతను క్తేతున
శుభో బలవానపి॥ టీ॥ ఉక్తాబ్దే - ఉక్తసంవత్సరంబునందు -గురుః-బృహస్పతి-
జన్మాంత్య నిధనస్థోపి వటువుకు జన్మద్వాదశాష్టము స్థానములయందుండెనను
పూజయా-జప హోమాదిపూజచేత శుభదః శుభఫలప్రదుండు-భవతి- అ
గుచున్నాడు- అను క్తేతు-చెప్పంబడని సంవత్సరమునందైన సః ఆబృహస్ప
తి-బలవానపి బలవంతుడైనను- నశుభః - శుభప్రదుడు గాడని తెలియవల
యుననుట॥ .. .. *

శ్లో॥ కోదండకర్కమీనేషు స్థితోపి శుభదో గురుః - తద్రాశిభాగసంస్థో
పి శుభదః ప్రోచ్యతే స్వయం॥ టీ॥ గురుః-బృహస్పతి- కోదండకర్కమీనేషు-ధ
నుః కటకమీనరాసులయందు-స్థితోపి-ఉన్నవాడై చున్న శుభదః-శుభప్రదుం
డు-భవతి-అగుచున్నాడు-సః-ఆబృహస్పతి-స్వయంతాను తద్రాశిభాగసం
స్థోపి-అధనుః కటకమీనరాసులయొక్క - అంశలయందున్నవాడైన అశుభదః -
అశుభప్రదుండని ప్రోచ్యతే-చెప్పబడుచున్నాడనుట॥ ... ...*

శ్లో॥ స్వోచ్చే స్వమిత్రే స్వగృహే త్రికోణే జన్మా తోయ వ్యపనీతకాలే-
శిశోశ్చతుర్థే నిధనే తృతీయే వ్యయే కర్మాంత్య సంస్థోపి శుభప్రదస్స్యాత్ ॥ టీ॥ ఉప
నీతకాలే ఉపనయనకాలమునందు-జీవః-బృహస్పతి-శిశోః-శిశువుయొక్క-
జన్మరాశికి-చతుర్థే-నాలుగవయింటను-నిధనే- ఎనిమిదయింటను తృతీయే-
మూడవయింటను-కర్మాంత్యసంస్థోపి-కర్మ-పదింటను-అంత్య- పండ్రెండింట
నను-సంస్థోపి-ఉన్నవాడైనను-స్వోచ్చే తన ఉచ్చయందైనను-స్వమిత్రే-త
నమిత్రక్షేత్రమందైనను స్వగృహే-తన-యింటనైనను - త్రికోణే-తనమూ
లత్రికోణమునందైనను-Xతోయది-పొందియుండినట్లాయెనా-శుభదః శుభఫ
లంబులనిచ్చువాడు-స్యాత్-అగును॥ .... *

శ్లో॥ ద్వితీయా చ తృతీయా చ పంచమీ సప్తమీ తథా - త్రయోదశీ చ దశమీ
ప్రశస్తా తిథయో వ్రతే॥ టీ॥ వ్రతే-ఉపనయన వ్రతమునందు-ద్వితీయా-వి

దియయును తృతీయా తదియయును-పంచమీ-పంచమియును సప్తమీ-సప్తమి యును త్రయోదశీచ - త్రయోదశియును-దశమీ-దశమియును-తిథయః- ఈ తిథులు ప్రశస్తాః-ప్రసిద్ధంబులని తెలియవలయుననుట॥ .. .. *

శ్లో॥ పూర్వపక్షశ్శుభః ప్రోక్తః కృష్ణశ్చాంత్యత్రికం వినా- కృష్ణపక్షేపి త త్త్రింశే త్రయోదశ్యపి కేచన॥టీ॥ వ్రతే-ఉపనయనవ్రతమునందు-పూర్వ పక్షః-శుక్లపక్షము-శుభః-శుభకరంబని- ప్రోక్తః - చెప్పబడినది-కృష్ణశ్చ - కృ ష్ణపక్షమున్ను-అంత్యత్రికం వినా- మూడవపంచకము విడిచి శుభః-శుభప్ర దంబగుననుకేచన - కొందరు గ్రంథకర్తలు - కృష్ణపక్షే - కృష్ణపక్షమందు- తత్త్రింశేపి ఆకృష్ణపక్షపు మూడవపంచకంబునందును త్రయోదశ్యపి త్ర యోదశియందు-శుభా-శుభకరంబని చెప్పుచున్నారనుట॥ .. .. *

శ్లో॥ ఆపంచమ్యాః ప్రతిపదయః పరాస్సర్వ గతినిందితాః త్యాజ్యానధ్యాయది వసాన్ వర్జయేదౌపనాయనే॥టీ॥ ఆపంచమ్యాః-పంచమి మొదలుకొని పరాః-కృ ష్ణపక్షసంబంధములైన తిథయః- పదిదినములున్ను అతినిందితాః-మిక్కిలి నిం దింపబడినవి-స్యుః అగుచున్నవి-గనుక నా తిథులన్నిన్ని త్యాజ్యానధ్యాయదివసాన్- నిత్యనైమిత్తికానధ్యాయదినములనున్ను-ఔపనాయనే-ఉపనయనవ్రతము నందు - వర్జయేత్ త్యజింపవలసినది అనగా నీశ్లోకమందుఁ జెప్పబడిన తిథు లను వర్జించి యితరములైన తిథులయందు నుపనయనము సేయఁదగినదియ ని తెలియవలయుననుట॥ ... ... *

అనధ్యాయాః.

శ్లో॥ నైమిత్తికాస్త్వనధ్యాయాః ధృతిపాతార్ధమీరితాః అష్టమ్యాంచ చ తుర్దశ్యాం పూర్ణిమాయాం కుహూతిథౌ - సంధ్యయోర్గర్జితే నైవ స్వాధ్యా యః ప్ర పత్యపి ప్రాక్ర్వ కాత్రే యదా మేఘోచ్చగర్జతి వాపరే న వేదా ధ్యయనం కార్యం సర్వదైవమహానిశి॥టీ॥ ధృతిపాతార్ధమ్-ధృతి-వైధృతీనా మయోగము-పాతార్ధమ్ పాత- వ్యతీపాత మహాపాతలు వీటితోఁ గలసిన నస ము యొక్క-అర్ధమ్-సగము నైమిత్తికాః నైమిత్తికంబులనెడు - అనధ్యా యాః-అనాధ్యాయంబులని - ఈరితాః-చెప్పబడినవి గనుక నైమిత్తికాన ధ్యాయంబులయందును- అష్టమ్యాంచ-అష్టమియందును-చతుర్ద శ్యాంచ-చతుర్దశులయందును పూర్ణిమాయామ్-పున్నమయందును కుహూతిథౌ అమవసయందును సంధ్యయోః-సాయం ప్రాతస్సంధ్యల

యందును గజచ్ఛాయే ఉత్తరాయణమునందును ప్రతిపత్స్వపి ఉభయప్రతిపత్తు లయందును- అనగానీ- చెప్పబడిన అనధ్యాయములయందును- స్వాధ్యాయః- అధ్యయనము నైవకర్తవ్యం- చేయతగదు అని యర్థము. అంతేగాక పూర్వరాత్రే పూర్వరాత్రియందును- యత్ర చాపేవమునందు- యెప్పుడు మేఘః మేఘము గజచ్ఛాయా- ఉత్తరమునకు అని ... మహాః... అ ర్ధరాత్రసమయమందును- సర్వదైవ- సమస్తప్రదేశములచేతను వేదా ధ్యయనమ్- వేదము నుచ్చరించుట- నకార్యం చేయతగినది గాదని మేఘములుగల యుననుట॥ ... ... *

శ్లో॥ త్రయోదశీ సప్తమీ చ చతుర్థీ యదా ... రాత్రౌ స్పృశేదసౌ ప్రదోషే తత్ర మానవః॥ టీ॥ త్రయోదశీ- త్రయోదశియు సప్తమీ చ- సప్తమియును చతుర్థీ- చవితియును- కలయా- ఒక ఘడియచేతనైనను- రాత్రౌ రాత్రియందు స్పృశతి యది- స్పృశించినట్లాయెనా- అది ప్రదోషమనబడును- తత్ర ప్రదోషే అట్టి త్రయోదశ్యాది ప్రదోషకాలమునందు- మానవః- నరుడు- మవ్వని అధ్యయనము సేయక మహావనమున బట్టియున్నవాడు- స్యాత్- కావలయునుట

శ్లో॥ వినర్తునా వసంతేన కృష్ణపక్షే గళగ్రహే । ఉపనీతస్స్వనధ్యాయే పునస్సంస్కారమర్హతి॥ టీ॥ వసంతేన ఋతునా వినా- వసంతఋతువు విడిచిపెట్టి యితర ఋతువులయందైనను కృష్ణపక్షే కృష్ణపక్షమునందైనను- గళగ్రహే- గళగ్రహాదులయందైనను- అనధ్యాయే- అనధ్యయనదినమందైనను- ఉపనీతః ఉపనయనసంస్కృతుండైనచిన్నవాండు- పునః మరల సంస్కారం- పునరుపనయనసంస్కారమునుగూర్చి- అర్హతి- తగుచున్నాడనగా మరలనుపనయనమును- జేసికొనవలయుననుట॥ . ... *

శ్లో॥ యే చైత్రవైశాఖసితే తృతీయే మాఘే చ సప్తమ్యథ ఫాల్గునే చ । మాంజీవ్రతం తాసు కృతం వసిష్ఠగార్గ్యా మునీంద్రవర్యాః॥ టీ॥ చైత్రవైశాఖ మాసములయొక్క- శుక్లపక్షసంబంధములైన- తృతీయే- తదియలు- ఏన్నా- మాఘే చ- మాఘమాసమునందు- అథ- అటుపిమ్మట- ఫాల్గునే చ ఫాల్గునమాసమునందు- సప్తమీ- శుక్లపక్షసప్తమి యా- యే దోతాసు- ఆతిథులయందు- మాంజీవ్రతం- పునరుపనయనవ్రతము- శుభప్రదంబైనదానిగా- వసిష్ఠగార్గ్యాః మునీంద్రవర్యాః- వసిష్ఠగార్గులు మొదలైన మునిసత్తములు- వదంతి- చెప్పుచున్నారనుట॥ .. .. *

శ్లో॥ ఆచార్యకావ్యసౌమ్యానాం వారాశ్శస్తాశ్శుభోదయే-వారౌతు మధ్యఫలదావితరౌనింద్యౌ వ్రతే టీ॥ వ్రతే-ఉపనయనమునం -శుభోదయే-శుభఫలంబు గలుగ జేయు-విషయమై- ఆచార్యకావ్యసౌమ్యానామ్-గురుశుక్రబుధులయొక్క-వారాః-వారములు శస్తాః ప్రశస్తంబులైనవియనియు-వారౌతు-భాన్విందువారంబులైతే- మధ్యఫలదౌ-మధ్యమఫలదాయకంబులనియు- ఇతరౌ- మిగిలినకుజమందవారములు-నింద్యౌ - నింద్యంపబడినవియని యెఱుంగవలయుననుట॥ ... ... *

శ్లో॥ మందవారే మౌంజిబంధం యఃకుర్యాత్ స వటునాశనమ్ అంగారకే మౌంజిబంధం యజమానో మృతోభవేత్ ॥టీ॥ యః- ఎవ్వండైనను-మందవారే-శనివారమునందు-మౌంజిబంధమ్ ఉపనయనమును-కుర్యాత్ -చేసినటులైతే-వటునాశనమ్ ఉపనీతవటువుయొక్క నాశనము సంభవించును - అంగారకే-కుజవారమునందు మౌంజిబంధం - ఉపనయనమును- కుర్యాచ్చేత్ -చేసినటులైతే- యజమానః-వటువుయొక్క తండ్రి మృతః మృతినిబొందినవాఁడు - భవేత్ - అగుననుట॥ . ... *

శ్లో॥ సహస్రగుణయుక్తేపి మందవారే కుజే తథా - శుభం సకృన్నకుర్వీత కుర్యాచ్చేన్మరణంధ్రువం॥టీ॥ సహస్రగుణయుక్తేపి- వెయిసద్గుణంబులతోఁ గూడియుండినప్పటికిని మందవారే-శనివారమునందును-శుభకర్మ-శుభకార్యము-సకృత-చేయఁగూడదు-కుర్యాచ్చేత్ - ఒకవేళ చేసినట్లైతే మరణమ్ నాశనము-ధ్రువమ్-నిశ్చయంబనుట॥ . ... *

శ్లో॥ అహ్నః ప్రమాణస్తు త్రిభాగ్యం శేషం దైవికం-ద్వితీయే మానుషం కార్యం తృతీయాంశేపి పైత్రుకం॥టీ॥ అహ్నః ప్రమాణన్తు - పగటియొక్క ప్రమాణమునైతే-త్రిధా మూడువిధంబులుగ -విభాగించి-తత్ర-ఆమూడుభాగంబులలో-ఆద్యంశేపి మొదటిభాగమునందు-దేవతాకార్యములున్ను-ద్వితీయే- రెండవభాగమునందు-మనుష్యకార్యములున్ను - తృతీయాంశేపి-మూడవభాగమునందును - పైత్రుకమ్-పితృదేవతాకార్యములున్ను - కార్యం చేయఁదగినవియనుట॥ ... . *

శ్లో॥ ఏకస్మిన్ కేంద్రగే జీవే శుక్రే వా సౌమ్యకేంద్రజాః - దోషాః నాశమాయాన్తి సమ్యాగీరథీజలాత్ ॥టి॥ ఏకస్మిన్ జీవే- ఒక బృహస్పతియైనను- ఏకస్మిన్ శుక్రేవా - ఒక శుక్రుండైనను- కేంద్రగే - కేంద్రములుంబొంది

యుండినట్లాయెనా-పాపకేంద్రగాః- పాపగ్రహములు-కేంద్రములందున్నం
దువల్లజనించిన-దోషాః- సకలదోషములున్న భాగీరథీజలంతో గంగోదకము
వల్ల-పాపమివ-పాపంబులు నాశనమగు - వినాశనముపొందు - అనూరాంశ- పొందు
చున్నవియనుట॥ .. .. *

శ్లో॥ మిత్రరాశిగతే జీవే మిత్రేవా పాపకేంద్రగాః। హరేత్సర్వాన్ దోషాన్
పాశ్చ సర్వగా ఘురాశయః॥ టీ॥ జీవే-గురుండైనను-శుక్రోవా శుక్రుండైన
ను-మిత్రరాశిగతే-మిత్రక్షేత్రగతుండైనట్లాయెనా-పాపకేంద్రగాః
పాపగ్రహములు కేంద్రములయందుండగాచేసి పుట్టిన-దోషాః-సమస్తదోషా
ములుహరేత్ విష్ణుదేవునియొక్క - స్మరణాత్ - స్మరణచే - అఘరాశయి
వ-పాపపుంజంబులవలె-నశ్యంతి-నశించుచుండునను॥ . ... *

శ్లో॥ అమిత్రనవాంశస్థే శాఖాశేన త్రికోణగే। దోషావినాశమాయాంతి
గ్రీష్మేషు సలిలం యథా॥ టీ॥ శాఖాశేచ-స్వశాఖాధిపతియైనను-అతిమిత్రనవాం
శస్థే-అతిమిత్రనవాంశయందుండినను-అతిమిత్రుఁడనగా మిత్రమిత్రత్వంబు
నటునవాంశంబనగా-త్రింశద్భాగాత్మకంబైన రాశిలో తొమ్మిదవభాగం
బనుట - త్రికోణగే పతి-పంచమనవమ త్రికోణములయందుండిన-దోషాః-స
మస్తదోషంబులున్ను-గ్రీష్మేషు-వేసవికాలములయందు-సలిలం యథా-జ
లమట్లు-వినాశం-వినాశముగాంచును పొందుచున్నవియనుట॥ .. *

శ్లో॥ యత్రైకాదశగస్సూర్యస్స్వర్కే చామిత్రరాశిగః। హంతిలగ్నో
ద్భవందోషమన్యాంతనామివకేసరీ॥ టీ॥ యత్ర - ఏయే పరిణయనముహూర్తం
బందైనను- ఏకాదశగః-ఏకాదశస్థానమందుండు-సూర్యః- సూర్యుండైనను-మిత్రరాశిగః-సుహృత్క్షేత్రగుండైన-చంద్రో-వై-చంద్రుండైనను
లగ్నోద్భవం- ఆముహూర్తమునందు పుట్టిన-దోషం దోషమును-హంతి-కొ
ట్టుచున్నాడు-అందుకు దృష్టాంతంబెట్లంటె -కేసరీ-మృగేంద్రము-అన్యాంతనామి
వ-పూర్ణతమనెనపేనుగలపట్టిచెంపెడి విధముగ కొట్టుచుండునట్లు॥ . *

శ్లో॥ అతిమిత్రగతస్సూర్యశ్చంద్రో వా యది లాభగః। హంతి దోషచయా
త్సర్వాత్పాపసంఘం హరేద్వ్రతః॥ టీ॥ అతిమిత్రగేహే-అతిమిత్రక్షేత్రంబునం
దుండిన-సూర్యః-సూర్యుండైను-లాభగో యది-పదనకొండవయింటనుండిన
చంద్రోవా-చంద్రుండైనను-దోషచయం-పాపసంఘంలతద్వ్రత-పాపసమూహం
బులవలె-హంతి-కొట్టుచున్నాడనుట॥ .. .. *

శ్లో॥ త్రిషష్ఠలాభగో భౌమశ్శశీ వాయదితుంగగః। సర్వదోషచయంహం
తిపాపం పంచాక్షరీయథా॥ టీ॥ త్రిషష్ఠలాభగోయది తృతీయషష్ఠలాభస్థాన
ములను బొందియుండినట్లాయనా-భౌమః-అంగారకుడున్న తుంగగోయది-
ఉచ్చంగతుఁడైనట్లాయెనా-శశివా-చంద్రుండైనను-సర్వదోషచయం-సక
లదోషపుంజములను పంచాక్షరీ-శివపంచాక్షరీమహామంత్రము-పాపంయ
థా-కిల్బిషమునువలెను-హంతి-కొట్టివేయుచున్నాడు॥ ... ...*

శ్లో॥ స్వకమిత్రగతో భౌమశ్శశీవాయదిలాభగః। హంతిదోషచయంస
ర్వంపినాకీ త్రిపురంయథా॥ టీ॥ స్వకమిత్రగతోయది-స్వక్షేత్రమిత్రక్షేత్ర
గతుండైనను-భౌమః-అంగారకుఁడున్న - లాభగోయది-లాభస్థానగతుండై
నను-శశివా-చంద్రుండైనను-సర్వం-సమస్తంబైన-దోషచయం-దోషసంఘ
మును-పినాకీ-రుద్రుండు త్రిపురంయథా-త్రిపురాసురులభంగి-హంతి-నశిం
పజేయుచున్నాడనుట॥ .. .. *

శ్లో॥ లగ్నాత్త్రిషష్ఠగస్సూర్యస్స్వతుంగస్థో భవేద్యది-నాశయత్యఖిలా
న్దోషాంస్స్వోదయాత్తిమిరంయథా॥ టీ॥ లగ్నాత్-ఉపనయనలగ్నముకంటె
త్రిషష్ఠగః తృతీయషష్ఠస్థానములనుఁబొందిన-సూర్యః- సూర్యుడు-స్వతుం
గస్థః-తనయొక్క-యుచ్చయందుండినవాడు-భవేద్యది - అయినట్లాయెనా-అ
ఖిలాన్ సమస్తములైన-దోషాన్- దోషములను-స్వోదయాత్ - తనయుదయ
మువల్ల-తిమిరంయథా-చీకటినివలె-నాశయతి-నశింపజేయుచుండుననుట॥ *

శ్లో॥ కేంద్రత్రికోణగస్సౌమ్యో మిత్రరాశ్యంశగోయది। పాపకేంద్రకృ
తాన్దోషాన్హంతిభం కేసరీయథా॥ టీ॥ కేంద్రత్రికోణగః-కేంద్రత్రికోణము
లయందుండిన-సౌమ్యః బుధుఁడు-మిత్రరాశ్యంశగోయది మిత్రక్షేత్రాం
శములనుఁబొందినట్లైతే-పాపకేంద్రకృతాన్-పాపగ్రహములు- కేంద్రము
లనున్నందునజనించిన-దోషము - ఇభంయథా - ఏనుగునువలెనని తెలియ
వలయుననుట॥ ... ...*

శ్లో॥ లగ్నాధిపోవాంశపతిర్బలిష్ఠః కేంద్రత్రికోణత్రిభవేస్థితోపి। లగ్నా
స్యకేంద్రేష్వశుభస్థదోషాన్హంతిసౌమ్యైర్యుతవీక్షితోవా॥ టీ॥ లగ్నాధి
పోవా - ఉపనయనలగ్నాధిపతియైనను -అంశపతిః-ఉపనయనలగ్ననవాంశా
ధిపతియైనను-బలిష్ఠః-బలవంతుఁడై-సౌమ్యైః-శుభగ్రహములతోఁడఁగూడి
నైనఁజూడఁబడియైనను-కేంద్రత్రికోణ కేంద్రకోణములయందు - స్థితః-ఉ

న్నవాఁడై - త్రిభవేత్స్థితోపి - తృతీయగలాభస్థానంబులయందుండినప్పటికిని లగ్నాన్యకేంద్రేష్వశుభస్థదోషాః - లగ్నంబుకంటె నితరంబులైన - కేంద్రంబులయందుఁ బాపగ్రహంబులుండినట్టి దోషంబులనెల్లను - నిహంతి - నశింపఁ జేయుచున్నాఁడనుట॥ ... .*

శ్లో॥ విద్యాంవటోస్సనశ్యేత్తాంమందభౌమౌద్వితీయగౌ। అన్యోన్యమథవాష్టస్థౌ ద్వాదశస్థౌతుబంధనం॥ టీ॥ ద్వితీయగౌ - ఉపనయనలగ్నంబునకు ద్వితీయస్థానంబుననున్న - మందభౌమౌ - శన్యంగారకులు - వటోః - వటువుయొక్క - విద్యాం - విద్యను - వినశ్యేత్తాం - నశింపఁజేయుచుందురు గనఁగా వచ్చినవిద్య మరచిపోవునట్లును - నూతనవిద్య రాకయుండునట్లును జేయుచుందురనుట. తౌ - ఆశన్యంగారకులు. అన్యోన్యం - పరస్పరమున్నొకనితోనొకఁడు - అష్టస్థౌ - అష్టమస్థానగతులైనను. అథవా - అటుగాకపోయినను - ద్వాదశస్థౌతు - పదిరెండవస్థానమందునుండినవారైనను - బంధనం వటువునకు బందీకరణము మొదలైనయశుభఫలములను జేయుచుందురనుట॥ ... . *

శ్లో॥ కుజార్కజౌ బంధనదౌ వ్యయస్థౌ విద్యాప్రదౌ వా ధనబంధుసంస్థౌ। వ్యయస్థమర్కం క్షితిజో విపశ్యన్నాచార్యమంధం కురుతే బలాఢ్యః॥ టీ॥ కుజార్కజౌ - అంగారకశనులు - వ్యయస్థౌ - పండ్రెండవయింటనున్నవారలగుచున్న - బంధనదౌ - వటువునకుఁ గారాగృహప్రవేశము మొదలగునరిష్టములనుగలుగఁజేయువారు - స్యాతాం - అగుచున్నారు - ఇచ్చట స్యాతామను క్రియాపదంబధ్యాహరించుకొనఁదగినది - ధనబంధుసంస్థౌ - ద్వితీయచతుర్థస్థానంబులనున్నట్టి - తౌ - ఆయంగారకశనులు విద్యాప్రదౌ - వటువునకు సకలవిద్యలనిచ్చువారగుచుందురు - బలాఢ్యః - బలవంతుఁడైన - క్షితిజః - అంగారకుఁడు - వ్యయస్థం - వ్యయస్థానస్థితుండైన - అర్కం - సూర్యుని - విపశ్యన్ - చూచుచున్నవాఁడగుచున్న - ఆచార్యం - తండ్రిని - అంధం గ్రుడ్డివానినిగా - కురుతే - చేయుచున్నాఁడనుట॥ ... ... *

శ్లో॥ వ్యయస్థంరవిమార్కిర్వా స్వదృష్ట్యా యదిపశ్యతి। శిష్యవిద్యాంబలీహన్యాద్వా బలీకోగర్విత॥ టీ॥ బలీ - బలవంతుఁడైన - ఆర్కిర్వా - శనియైనను - వ్యయస్థం - పదిరెండవ యింటనున్న - రవిం - సూర్యుని - స్వదృష్ట్యా తనతృతీయసప్తమదశమదృష్టులలోపల నేదృష్టిచేతనైన - పశ్యతియది - చూచుచుండినట్లాయెనా - శిష్యవిద్యాం - వటువుయొక్క విద్యను - హన్యాత్ - కొట్టుచుం

దుష్ట - గ్రహ - ణమందఁడు - బలహీ - స్థాననాశపుచ్చ హీనుండై వెనకచెప్పిన ప్రకా
రంబుండిన త్రైతే - శిశువు పటు వ్యాధి - రోగ - పీడ వెట్టునాఁడనుననుట॥......*

లగ్నచంద్రఫలం.

సారస్వే.

శ్లో॥ ప్రాతేయాంశ్వేయ లగ్నసంస్థే ఽపి పాపయుతేపి నేత్రరోగీ। ప్రతీశ
సౌమ్యగ్రహాన్వర్గేపి ఖంగోపిని ర్గ్వాత్య గ్రహహీనః॥ టీ॥ వ తుపయుతేపి శుక్లప
క్షంబైనప్పటికిన్ని ప్రాతేయాంశ్వే - చంద్రుఁడు సౌమ్యగ్రహవర్గేపి - శు
భగ్రహంబు దృష్టమును బొందియున్నప్పటికిన్ని - లగ్నసంస్థేయు - పాపయుతమైన
లగ్నమందుండినట్లాయెనా - ప్రతీ పాపనీడుఁ టుపు - నరోగి వ్యాధిగ్రస్తుఁడు
నౌ - ఖంగోపి - కుర్మాగ్రజుడు - ... - స్తుతి - గృహహీనః - వేద
చోదితకర్మానుష్ఠానహీనుండును - బవేత్ - అగునని తెలియవలయుననుట॥*

కార్యసే.

శ్లో॥ సోస్వప్న సంస్థోపి సీతాంశు స్వోత్సవం యదిలగ్నగః। తంకరోతిశిశుం ది
వ్యంసతతంయరోగిణం॥ టీ॥ శీతాంశుః - చంద్రుఁడు - స్వోచ్చసంస్థోపి - త
నయుచ్చస్థానంబందున్నప్పటికిన్ని లగ్నగోయది - పాపయు లగ్నగతుఁడై
నట్లాయెనా ప్రథనం - పటు వైన - తం శిశుం - ఆశిశువును - దివ్యం - దరిద్రునిగా
ను - సతతం - ఎల్లప్పుడున్ను - రుజరోగిణం - బహురోగపీడితునిగానున్ను - క
రోతి - సేయుచున్నాఁడనుట॥ .... *

తత్రవ్యవస్థాసంగ్రహః.

శ్లో॥ ప్రాతేయరశ్మిర్యది లగ్నసంస్థో వేతుపయుతే శుభకృన్నితాంతం। సోపి
హాసౌమ్యగ్రహవర్గగశ్చేద్బహుర్వ్యయారోగ్యధనాని దద్యాత్॥ టీ॥ అహో - ఈ
వచనయున ప్రకవిషయమై - వలతుపయుతె - శుక్లపక్షంబునందు - ప్రాతేయరశ్మిః -
చంద్రుఁడు - లగ్నసంస్థోయది - పాపనయనలగ్నంబునందుండినట్లాయెనా - ని
తాంతం - మిక్కిలిన్ని - శుభకృత్ - శుభము సేయునాఁడనుచుండును - సోపి
ఆలగ్నస్థుడైనచంద్రుండును - సౌమ్యగ్రహవర్గగశ్చేత్ - శుభగ్రహషడ్వర్గ
మునఁజెందినట్లైనను - వటో - వాయువ్యనరు - బహుధాన్యారోగ్యధనాని - విశే
షంబుగా నానారోగైశ్వర్యసౌఖ్యంబులను - దద్యాత్ - యిచ్చు
చుండుననుట॥ ....*

లగ్నదోషాపగ్రః.

గార్గ్యః.

శ్లో॥ లగ్నే కుళీరే గురుచంద్రసంస్థే మేషే సితజ్ఞౌ వృషభే పతంగే - శేషైస్త్రిషష్ఠాయగతైర్హి సాస్యాద్ద్విజోపనీతస్సముపైతి లక్ష్మీమ్॥ టీ॥ లగ్నే కుళీరే గురుచంద్రసంస్థే - కటకలగ్నమునందు గురుచంద్రులు గలసియుండగానున్న - మేషే సితజ్ఞౌ - మేషలగ్నమునందు శుక్రబుధులుండగానున్న వృషభే పతంగే వృషభలగ్నమునందు సూర్యుండుండగానున్న - శేషైః మిగిలిన గ్రహైః శన్యాదిగా గ్రహములు - త్రిషష్ఠాయగతైః స్థితైః తృతీయ షష్ఠలాభస్థానములను బొందియుండగాను - ద్విజః - ఎవడైనను ఉపనీతః ఉపనయనసంస్కృతుండై - స్యాత్ - అగునో - సః - వాడు - లక్ష్మీమ్ - సంపదను - సముపైతి - పొందుచున్నాడనుట॥ ... ... *

శ్లో॥ కేంద్రే సురేజ్యే భవనే పతంగే చంద్రే శుభాంశే యది నీతవిప్రో వాగీశ్వరీ తస్య ముఖే నటంతి ప్రజ్ఞా యశో భాగ్యమనేకధా చ॥ టీ॥ అమరేజ్యే - బృహస్పతి - కేంద్రే - కేంద్రములయందుండగాను - పతంగే - సూర్యుడు - భవనే - ఉపనయనలగ్నమునందుండగాను - చంద్రే - చంద్రుండు - శుభాంశే - శుభగ్రహాంశము గలవాడై - తృతీయో నాడవయుంటను - భవ - గుండగానున్న - ఉపనీతః - ఎవండుపనీతుండగునో - తస్య - వానియొక్క - ముఖే మొగమునందు - వాగీశ్వరీ సరస్వతీదేవి - ప్రజ్ఞా - బుద్ధి - లక్ష్మీ - సంపద - అనేకధా - అనేకములైనవి - సదా చ - ఎల్లప్పుడున్న - సుధా - పత్రకాముగా నివసించియుండునో - తథా - ఆప్రకారముగానే వసంతి - నివసించియుండుననగా నిచ్చట చెప్పిన గ్రహస్థితిగల లగ్నమునందు ఉపనయనసంస్కృతుండైన బాలునకు సకలవేదవేదాంగశాస్త్రవిద్యాసపురాణములు వశ్యముగా వచ్చుననిభావము॥ . . . ... *

శ్లో॥ లగ్నే సితః కర్మణి దేవపూజ్యో భవే ద్రవిశ్శీతకరశ్శుభాంశే హ్యావ్రత శాస్త్రాణ్యభివర్ధయంతి విప్రస్య తస్యైవ శుభేంద్రియాణి॥ టీ॥ లగ్నే ఉపనయనలగ్నమందు - సితః - శుక్రుండును - కర్మణి - కర్మస్థానమందు - దేవపూజ్యః - బృహస్పతియును - శుభాంశే శుభనవాంశయందు - రవిః సూర్యుడును - శీతకరః చంద్రుడును - భవేచ్చేత్ ఉండిన యెడల - హ్యస్తశాస్త్రాణ్యపి - వటువు యొక్క హస్తగతంబులై సకలవేదశాస్త్రంబులను - వర్ధయంతి - బహిస్థితంబులయియున్న విభవింపించుచుండు నెట్లనిన - ఇంద్రియాణి - కరణములు - జ్ఞానేంద్రియంబు - ప్ర

యత్నశ్చైవ-ఇష్టమైనయుత్సవంబులచేత యథా-ఏప్రకారముసాంగముగుచుం డునో తథా-ఆప్రకారంబనియూహింపవలయుననుట॥ ... ... *

శ్లో॥ భృగౌమీనేవృషేవాపిజీవేకేంద్రత్రికోణగే- కర్కిచాపఝషేతస్మిన్యోగశ్శుభతరాహ్వయః॥ టీ॥ భృగౌ-శుక్రుడు-మీనేవృషేవాపి-మీనరాశియందైనను వృషభరాశియందైననుండగాను - జీవే-బృహస్పతి-కేంద్రత్రికోణగే-కేంద్రత్రికోణములయందుండగానైనను-తస్మిన్-ఆబృహస్పతి-కర్కిచాపఝషే-కటకధనుర్మీనరాసులయందుండగానైనను- శుభతరాహ్వయః- అత్యంతశుభంబనియెడు-యోగః-సుయోగము-వటువునకుం బుట్టుచుండుననుట॥ ... ... *

శ్లో॥ జీవఃకావ్యోపివాయస్యమౌంజీబంధనలగ్నగః - తస్యవిద్యాప్రభూతాస్యాద్వివాహశ్చాచిరాద్భవేత్ ॥టీ॥ జీవః-గురుండైనను- కావ్యోపివా-శుక్రుండైనను-యస్య ఎవనియొక్క-మౌంజీబంధనలగ్నగః- వుపనయనలగ్నమునుం బొందియుండునో-తస్య- వానికి-విద్యా- విద్య-ప్రభూతా-ప్రచురంబైనది-స్యాత్-అగుననగా విశేషవిద్యలు వచ్చును - అచిరాత్ -శీఘ్రముగా-వివాహశ్చ- పెండ్లియును-భవేత్ -అతిత్వరితమున-అగుననుట॥ ... *

శ్లో॥దోషేబలవిహీనేచగుణేచబహుబలైర్యుతే - అపవాదబలైర్దోషప్రధ్వంసాభావకశ్శుభః॥ టీ॥ దోషే-దోషము-బలవిహీనేచ-బలముతక్కువదియగుచునుండగా- గుణేచ-గుణము బహుబలైర్యుతే- బలముగలిగినదియగుచునుండగాను-శుభః-శుభము అపవాదబలైః-విశేషశాస్త్రబలములచేత-దోషప్రధ్వంసాభావః- దోషముయొక్క ప్రధ్వంసాభావముగలదియనగా నాశనముగలది- ప్రాగభావంబనియు- ప్రధ్వంసాభావంబనియు నన్యోన్యాభావంబనియు నత్యంతాభావంబనియు నభావంబులు నాల్గువిధంబులు గలవని న్యాయశాస్త్రమునందు జెప్పియున్నదనుట - అనగానే ముహూర్తంబునకైనను దోషస్వల్పతయు గుణాధిక్యము గలిగియున్న పక్షంబునందు సకలదోషంబులు నశించి విశేషశుభము గలుగునని తాత్పర్యము॥ ... ... *

మాతరిగర్భిణ్యాముపనయననిషేధః.

శ్లో॥కర్తుర్భార్యాగర్భిణీచేద్వాస్తుకర్మోపనాయనం- షణ్మాసాత్పరతస్సోపి నకుర్యాదితి శౌనకః॥టీ॥ కర్తుః-వుపనయనకర్తయొక్క-భార్యా-జాయ-గర్భిణీ చేత్ గర్భవతియైనట్లాయెనా-షణ్మాసాత్పరతః - ఆరుమాసములకుపైనను

సోపి - ఆయజమానుఁడు-వాస్తుకర్మోపనాయనం- గృహనిర్మాణారంభోపన యనములను-నకుర్యాత్ -చేయఁగూడదనిశౌనకమహాముని మతము-అనగా వటువుయొక్క-తల్లిగర్భముతోఁడనుండిననారుమాసములకు బూర్వముపనయ నము సేయవచ్చునుగాక-యా ఆఱుమాసములకుపరముపనయనమున్నువాస్తు కర్మారంభమున్ను సేయఁగూడదనితాత్పర్యము॥ ... ... ❋

శ్లో॥రజస్వలాచేద్వటోర్మాతా ఇడావాచఃతఃపురా-నైవోపనయనంకార్య మ్యగతశ్చేచ్ఛుభంజగుః॥టీ॥వటోః-శిశువుయొక్క-మాతా-తల్లి ఇడావా చనతఃపురా-పుణ్యాహవాచనదేవతాహ్వానములకంటెఁబూర్వమందు - రజ స్వలా-బహిష్టురాలైనట్టాయెనా- వుపనయనం- వుపనయనవ్రతము - న కా ర్యం-చేయఁదగినదిగాదు-ఆగతశ్చేత్ -స్వస్తిపుణ్యాహవాచన దేవతాహ్వాన ములకంటెఁబరమందైన-వుపనయనం-వుపనయనము-శుభం-మంగళప్రదం బని-జగుః- కొందరుపలికిరనుట॥ .... ❋

రజస్వలాదోషభంగః.

శ్లో॥ అలబ్ధేచ ముహూర్తస్యరజోదోషేచమాతరమ్। స్త్రియంసమ్పూ జ్యతత్కుర్యాన్మౌంజీబంధనముత్తమమ్॥ టీ॥ సుముహూర్తస్య- ఉపనయన ముహూర్తంబునకు-రజోదోషే-రజస్సంబంధమైనదోషము - అలబ్ధేసం ప్రాప్తంబుగాకపోవుచుండగా-మాతరం స్త్రియమ్-తల్లిని-సంపూజ్య- పూ జింపజేసి-శిశోః-శిశువునకు-ఉత్తమమ్ శ్రేష్ఠంబైన-మౌంజీబంధనం- ఉప నయనమును-కుర్యాత్ -తండ్రియైనవాఁడు సేయువలయుననుట॥ ...... ❋

శ్లో॥శాఖాధిపతివారశ్చశాఖాధిపబలంశిశోః। శాఖాధిపతిలగ్నంచ దు ర్లభంత్రితయంవ్రతే॥టీ॥వ్రతే-ఉపనయనవ్రతమునందు- శాఖాధిపతివా రశ్చ-స్వశాఖాధిపతియొక్క -వారమును-శాఖాధిపబలం-స్వశాఖాధిపతియొ క్క-బలమును- శాఖాధిపతిలగ్నంచ-స్వశాఖాధిపుని రాశియును - త్రితయం -ఈమూఁడును-శిశోః-శిశువునకు-దుర్లభం - సాధారణంబుగా లభింపదనుట॥

శ్లో॥ననైధనం నైధనశుద్ధిలగ్నం న నైధనగ్రంనచతన్నవాంశం। ననైధనై శోనచవాంత్యకేశోలగ్నే ప్రశస్తంఖలు రాత్రినాథః॥ టీ॥ నైధనం-వటువు యొక్క- జన్మనక్షత్ర రాశికెనిమిదవలగ్నముగూడదు- నైధనశుద్ధిలగ్నం-వు పనయనలగ్నంబష్టమశుద్ధిగలిగియుండవలసినది- ననైధనగ్రం - నైధనతార గూడను-నచతన్నవాంశం- ఎనిమిదవనవాంశంబుయుక్తంబుగాదు - ననైధ

హైశో రాత్రినాథః - అష్టగుచంద్రుఁడు శుభుండగుడు - నభవాంత్యకేశః
వ్యాశచంద్రుఁడు శుభుఁడుగాఁడు - ఈప్రకారము - యుపనయనలగ్నం
బునందు - షడశ సంఖ్య - ప్రసిద్ధంబైన గ్రహ సంగతిగలిగి యుండవలయునవుట॥

కేంద్రగత పాపగ్రహఫలమ్.

శ్లో॥ జీవేశే ... నాశనం। మందేశు గుధిరోదో
షఃకకో ... యోదోష శ్శిఖోర్యాస్యవి
నాశనం। కేతౌ కేంద్రేతూగ్రదోషో ద్విజాత్యు బుద్ధినాశనం। పంచదోషేతరం
లగ్నంశు ... పనాయనే। ద్వాదశస్థం ... భౌమః పశ్యన్నాచార్యనేత్ర
హృత్॥ టీ॥ జీ - అం ... - కేంద్రస్థితే చేత్ - కేంద్రమునందుండినట్లా
నా - ... దోషః - ... పేరుగలదోషము - ... దోషము - శి
ష్యాచార్య ... నాశనం - తండ్రిగోమార్గ్ల ... మందే - శనైశ్చరుఁడు తే
కేంద్రగతే చేత్ - కేంద్రమందున్నవాఁడైతే - రుధిరోదోషః - రుధిరనామకంబగు
దోషము - సః - ఆదోషము - ... వటువునకు మిక్కిలి వ్యాధి నిగలిగించు
ను - రాహౌ - రాహువు - కేంద్రగతే చేత్ - కేంద్రగతుఁడైనపక్షమందు - రంధ్రా
హ్వయోదోషః - రంధ్రంబనెడు దోషము - సః - ఆదోషము - శిఖోర్యాస్యవి
నాశనం - వటువునకు ... - విరోగము ... సంపాదించును - కేతౌ కేతువు -
కేంద్రగతే చేత్ - కేంద్రగతుండైనను - ఉగ్రదోషః - ఉగ్రంబను దోషము -
సః - ఆదోషము - ద్విజాబుద్ధినాశనం - వటువుయొక్క - విద్యాబుధన
మును - ఆయువును నశింపజేయును గాన - ఉపనాయనే - ఉపనయనవ్రతమునం
దు - పంచదోషేతరం - చెప్పినయైదు పాపగ్రహ కేంద్రదోషంబులు గలగ
ని - లగ్నం - ముహూర్తంబు - శుభదం ... - ఇచ్చునది యగు ... క -
భౌమః - కుజుఁడు - ద్వాదశస్థః - పన్నెండవ ... ముహూర్తంబునకు ... వ
యుంటమున్న - పిం - సూర్యని - పశ్యన్ - చూచినట్లాయనా - ఆచార్య నేత్ర
హృత్ వటుజనకుని కన్నులు లేనివానిగాఁ జేయునట॥ , . *

శ్లో॥ సర్వత్ర శుభ ... ఫలషష్టాష్ట ... నాశనాజే
వస్సర్వత్ర శుభకృత్సదా॥ టీ॥ శుక్ర ... - ... షష్టాష్టమ ... నా - ఉప
నయనలగ్నంబునకుం బదునకొండవాఁడవ యైనమిశ వస్థానములను విడిచి పెట్టి
సర్వత్ర - ఇతరస్థానంబులలోపల నెచ్చటనుండినను - శు... - శుభఫలంబుల
నిచ్చుచుండును - జీవః - బృహస్పతి - షష్ఠాష్టవ్యయవినా - ఆరవయెనిమిదవ స్థాన

ములనుఁ బడిచి-సర్వత్ర - అకేంద్రములైన స్థానములలో నెచ్చటనుండినను సదా-ఎల్లప్పుడును-శుక్రకృత-దోషము బోయువాడట॥ .. .. *

శ్లో॥ విశేషాన్నైధనస్థానే నేష్యంతే సర్వగ్రహాః। ఆచార్యంతంతు ఘాతఘ్నం శిష్యంచఘ్నం శుభేతరాః॥ టీ॥ నైధనస్థానే-ఉపనయనముహూర్తంబునకష్టమమందున్న గ్రహాః- గ్రహంబులన్నియు-సర్వదా - ఎల్లప్పుడును- విశేషాత్ - ఎంతమాత్రమున్ను - నేష్యంతే - ఇష్టంబులైనవి గావు-అష్టమస్థానమందున్న గ్రహంబులు శుభులైనప్పటికిన్ని మేలు చేయక యశుభయంబైన కీడునుం జేయుచుందురనియెల్లంగలు-శుభాః-శుభగ్రహంబులష్టమస్థానగతంబులైనట్లైతే తమాచార్యం - ఆవటుపుతండ్రిని- ఘ్నంతి చంపుచున్నారు-శుభేతరాః - పాపగ్రహంబులష్టమస్థానగతంబులైనట్లాయెనా శిష్యం శిశువును ఘ్నంతి చంపుచున్నారనుట॥ ... ... *

అథైకస్మిన్నేకవివాహోపనయనే.

శ్లో॥ వివాహోపనయాయత్ర ఏకస్మిన్దివసే యది। మేఖలాబంధనస్యాగ్రే ప్యగ్రేవైవాహికంశుభః॥ టీ॥ యత్ర-ఎచ్చటనైనను- ఏకస్మిన్దివసే-ఒకదివసమునందు- వివాహోపనయనౌ యది - వివాహోపనయనములు రెండున్ను జేసినప్పుడుగా నమునందుగా మేఖలాబంధనం - ఉపనయనము-పకంఅనంతరమునందు-వైవాహికం - వివాహము జేయవలసినదియే-శుభః- పెద్దలుపలికిరనుట॥... .. .. *

శ్లో॥ చౌలోపనయసీమంతజాతనామాన్నపుంసవే। చాతుర్వ్రతేఘ్యాపాకర్మం సోదరాణాం యుగపత్త్యజేత్॥ టీ॥ చౌలోపనయసీమంతజాతనామాన్నపుంసవే-చౌల- చూడాకర్మమందున్ను - ఉపనయ - ఉపనయనమునందున్ను- సీమంత-శీమంతమునందును-జాత - జాతకర్మమందున్ను - నామ - నామకరణమందున్ను - అన్న - అన్నప్రాశనమునందు - పుంసవే - పుంసవనమునందున్ను - చాతుర్వ్రతే- వేదవ్రతచతుష్టయంబునందున్ను - అపాకర్మం-నూతన శ్రావణహోమకర్మయందున్ను-సోదరాణాం - ఒకోదరులైన పుత్రులను-యుగపత్ - ఏకకాలమునందు - త్యజేత్ - విడవవలసినదియనగాఁ దండ్రికొడుకో మాళ్లకు చౌలోపనయనాదులు జేయునెడల నొకొక్కనికిం దొకొక్కనికి నొకసారిగా నిద్దరికి ముఖ్యముగాఁ జేయఁగూడదని తాత్పర్యము॥ ... ... *

వేదారంభః,

శ్లో॥ హస్తాశ్వియుక్శ్రవణనిత్ర్యసమీరమిత్రచిత్రాదితిత్రిపురజేత్ర్యజలాసు రేవు । శస్తోత్తరామలసమ్యగ్విపౌష్ణభేషు ప్రోక్తంనవ శ్రుతిసమాగమనం ద్విజానాం॥ టీ॥ హస్తాశ్వియుక్శ్రవణనిత్ర్యసమీరమిత్రచిత్రాదితిత్రిపురజేత్ర్యజలాసు రేవు - హస్తాశ్వినీ శ్రవణపుష్య వాయుస్వనూరాధా చిత్రా పునర్వసు స్వాతిపూర్వాభాద్రాశ్లేషాధామూలా నక్షత్రములయందును-శస్తోత్తరాకమలసమ్యగ్విపౌష్ణభేషు-ప్రశస్తంబులైనయుత్తరోత్తరాషాఢోత్తరాభాద్రా రోహిణీ రేవతులయందును-ద్విజానాం - బ్రాహ్మణులకునవ శ్రుతిసమాగమనం-నూతనవేదారంభణము-ప్రోక్తం-చెప్పబడినదియనుట॥ . . . *

శ్లో॥ రిక్తాష్టమీపంచదశీనిషిద్ధా త్రయోదశీ సప్తమికా చ మధ్యా। విద్యాగమే యాప్సితమంత్రిణాంస్యుర్వారోగయంశాద్యాసమిందుభాన్వోః। టీ॥ యాప్సితమంత్రిణాం - కోరబడిన వేదమంత్రములుగల బ్రాహ్మణులకు - విద్యాగమే- వేదశాస్త్రాదివిద్యారంభమందు-రిక్తాష్టమీ-చతుర్థీనవమీచతుర్దశ్యష్టములున్ను - పంచదశి పూర్ణిమయును - నిషిద్ధాః - నిషేధింపఁబడినవియనగానధమంబులనుట- త్రయోదశీ - త్రయోదశియును-సప్తమికాచ-సప్తమియును-మధ్యా- మధ్యమంబులు-స్యాతాం- అగుచున్నవి - ఇందుభాన్వోః - చంద్రసూర్యులయొక్క - వారోఽయం-వారములున్ను - లగ్నములున్ను - మధ్యమం-మధ్యమంబులనుట॥ ... ... *

శ్లో॥ వేదారంభే స్వస్వభావావశిష్టా వంధ్యాః ప్రోక్తాయే చరారాశయశ్చ। శుద్ధే రాశౌ నైధనే చాంద్రవారే కుర్యాద్రాజశ్చ సర్వవిద్యాసమాప్తిం॥ టీ॥ వేదారంభే- వేదమారంభించుటయందు - స్వస్వభావావశిష్టాః - స్వస్వభావరాసులకంటె నితరంబులైనస్థిరరాసులున్ను - యే చరారాశయశ్చ। చరరాసులేవైనాయవియున్ను - వంధ్యాః-నిష్ఫలంబులని - ప్రోక్తా - చెప్పబడినవి-మఱియు- నైధనే రాశౌ - ఎనిమిదవరాశి-శుద్ధేసతి- గ్రహవర్జితంబగుచుండగా-చాంద్రవారే - ఇందువారమునందు-రాజ్ఞః - క్షత్రియునకు-సర్వవిద్యాసమాప్తిం- సకలవిద్యలయొక్క - పరిసమాప్తిని - కుర్యాత్ - చేయవలయుననుట॥ ... ... *

శ్లో॥ జన్మరాశౌ శకునాదివిశుద్ధే గోచరే చ శుభదే స్వామిషితోః। సాంప్రదాయ సమయే శుభాగ్నిష్ఠితాంగపీడనవిధిర్విధేయ తేః॥ టీ॥ జన్మరాశౌ శకు

నాడీవిస్తరే- జననకాలలగ్నమునందుండు గ్రహసంపత్తియును - శకునములు
మొదలైనవియును - గోచరేచ - గోచారమున్ను - శుభదే-శుభదాయకంబు
గుచుండగా - గుణాన్వితే- వర్గగణనలపన్నంబైన - సంప్రదాయసమయే
సత్సంప్రదాయయుక్తంబగు సమయంబునందు-నృయోషితోః- స్త్రీపురు
షులకు-పాణిపీడనవిధిః - వివాహవిధిః- ధీయతే- విధింపఁబడుచున్నది॥

శ్లో॥ అర్కే౽కర్కటకన్యకాఘటధనుర్మ్యస్తే భృగౌ మంత్రిణి స్ఫూర్జజ్జ్యో
తిషిశీతరోచిషి బలోపేతే పరక్తే తిథౌ। రోహిణ్యుత్తరరేవతీపితృమరుత్మి
త్రేంద్రహస్తాసురేష్వారార్కిగజవాసరైశ్చ రహితేషూద్వాహకర్మా
రభేత్॥టీ॥ అర్కే - సూర్యుడు - కర్కటకన్యకాఘట ధనుర్ష్వస్తేసతి - కటక
కన్యాకుంభ ధనూరాసులయందు లేకపోవుచుండగాను - భృగౌ-శుక్రు
డును-మంత్రిణిబృహస్పతియును- స్ఫూర్జజ్జ్యోతిషిసతి - ప్రకాశమానంబైనతే
జస్సుగల వాడగుచునుండగానున్ను - శీతరోచిషి-చంద్రుఁడు-బలోపేతేప
తి-బలవంతుఁడైయుండగానున్ను - పరిక్తేతిథౌ - రిక్తతిథులుగాక నితరము
లైన-తిథులయందును- రోహిణ్యుత్తరేవతీపితృమరుత్మిత్రేంద్రహస్తాసురే
షు- రోహిణ్యుత్తరోత్తరాషాఢోత్తరాభాద్రా రేవతీ - మఖస్వాత్యనూ
రాధామృగశీర్షహస్తమూలలయందును- ఆరార్కిగజవాసరైశ్చరహి
తేషు-అంగారకరవిశనివారాములచేత రహితములైనశుభగ్రహవారముల
యందును - ఉద్వాహకర్మ - వివాహకర్మము - ఆరభేత్ - ఆరంభింపవల
యుననుట॥ ... ...*

శ్లో॥ శ్రేష్ఠాస్త్రౌళియమాంగనాఘటధనుర్గోకర్కికంఠీరవా మధ్యాన్ని
మ్న్యాయుతాప్తదుర్గ్రహరహితాస్సర్వేవివాహే హితాః- సౌమ్యైః కేంద్రధ
నాయపుత్రసహితాః స్త్రీపాపషష్ఠాయగాః పూజ్యాశ్శుక్రగురూమృతాంశుదు
ర్బలౌశుద్ధౌ న వేత్సప్తమః॥టీ॥ వివాహే-వివాహమునందు - తౌళియమాంగ
నాఘటధనుర్గోకర్కికంఠీరవాః-తులామిథునకన్యాకుంభ ధనుర్వృషభకటక
సింహరాసులు శ్రేష్ఠాః- ఉత్తమములు-మధ్యాః - శేషించినరాసులు - మధ్య
మములు-సర్వే - సమస్తరాసులును - సౌమ్యగ్రహసహితములును - తక్కా
ద్యగ్రహిహితాః పాపగ్రహవర్జితములును అయినహితా - ఇష్టంబులైనవి॥
కేంద్రధనాయపుత్రసహితాః-కేంద్ర కేంద్రములయందును-ధనద్వితీయము
నందును- ఆయ పదునకొండవస్థానమునందును-పుత్ర-ఐదవస్థానమునందును

సహితాః-కూడియున్న - సౌమ్యాః - గురుశుక్రబుధపూర్ణచంద్రులును-
త్రిషష్ఠాయగాః-తృతీయషష్ఠలాభస్థానములనుబొందిన-పాపాః-రవ్యంగా
రకశనిరాహుకేతువులును-పూజ్యాః-పూజింపఁదగినవియైనగా ఇష్టఫలంబుల
నిచ్చుచుందుననుట- శుక్రగురూ-శుక్రబృహస్పతులు-వ్యస్తౌ - సూర్యునితో
నస్తమించినపుడు - అశుభదౌ-శుభములనిచ్చువారు గారు- ఆపగాగురుశుక్ర
మౌఢ్యముగూడనుసప్తమః-వివాహముహూర్తంబునకేడవస్థానము-శుద్ధః-గ్ర
హావర్జితంబైనది-భవేత్-కావలయునని గాసప్తమశుద్ధియుండవలయుననుట॥

వివాహప్రశ్నః.

శ్లో॥ శుభేఽహ్ని దేవవిత్సంజ్ఞం తాంబూల-పుష్పాక్షతపూర్ణపాణిః- క
ర్తా చ గత్వా ప్రణిపత్య పృచ్ఛేన్నివేద్య తస్మై వరకన్యయోర్భమ్॥ టీ॥ కర్తాచ-
వివాహకర్తయగువాఁడు - తాంబూలపుష్పాక్షతపూర్ణపాణిః - తాంబూల
పుష్పాక్షతలచేత నిండింపబడినహస్తములుగలవాఁడై శుభేఽహ్ని శుభచంద్రతారాబ
లాన్వితంబైనపంచాంగశుద్ధదినంబునందు- అశేషజ్ఞమ్ తెలిసినట్టి - దైవవిదం-
జ్యోతిషికునిఁగూర్చి - గత్వా - సమీపంబునకుఁబోయి-ప్రణిపత్య-నమస్కరిం
చి-తస్మై- ఆజ్యోతిషికునికొఱకు వరకన్యయోర్భమ్-పెండ్లికొమారుని - పెండ్లి
కుమారులయొక్క-జన్మనక్షత్రములను-నివేద్య-ఎఱింగించి-పృచ్ఛేత్-ఫలంబ
డుగవలయుననుట॥ ... ... *

గోత్రవర్జనమ్.

శ్లో॥ స్వగోత్రప్రవరోపేతా హీనాధికకులోద్భవా-కన్యా వయోధికా నే
ష్టా సులక్షణా గుణాన్వితా॥ టీ॥ స్వగోత్రప్రవరోపేతా-వరునియొక్క-గోత్ర
ప్రవరలతోఁగూడినట్టియు హీనాధికకులోద్భవా - ఎక్కువతక్కువకులమునం
దుబుట్టినదియు సులక్షణగుణాన్వితా - దుష్టలక్షణదుష్టగుణములతోఁ గూడిన
ట్టియు - వయోధికా - వరునికంటె నధికవయస్సుగల-కన్యా - కన్యక-నేష్టా-వి
వాహంబునకువిహితంబైనది గాదని తెలియవలయుననుట॥ ... ... *

శ్లో॥ కులంచ శీలంచ వపుర్వయశ్చ విద్యాంచ విత్తంచ సనాథతాంచ-ఏతా
న్గుణాంత్సప్త పరీక్ష్య దేయా కన్యా బుధైశ్శేషమచింతనీయమ్॥ టీ॥ కులం-వ
రునివంశమును-శీలంచ-స్వభావసదాచారసంపత్తిని-వపుః-శరీరసౌష్ఠ
వసౌందర్యమును-వయశ్చ-వయస్సును-విద్యాంచ-వేదశాస్త్రవి
ద్యా-విత్తంచ-భాగ్యమును-సనాథతాంచ-సామర్థ్యమును- ఏతాన్- ఈ

చెప్పిన-సత్-ఏదైన-గుణాః-సద్గుణములను-పరిత్యజ్య-పరిశీలించి-బుధైః-తెలిసి
నవారిచేత-కన్యాః-కన్యకల-దేయాః-వరులకొఇయ్యదగినవారలగుదురు-
శేషమ్-కులశీలాదిసద్గుణంబులకంటె నితరంబేమియును అచింతనీయమ్-
విచారింపదగినదిగాదు-అనగా(కన్యాదాతయగువాడు తనకొమార్తెను వరునకి
చ్చి వివాహము సేయు నెడల ముందుగా వరుని యొక్క-కులశీలాదులను జక్కగా
విచారించుకొనియనంతరమునందు వివాహము చేయువలయునని యభిప్రాయము

జన్మతారానామతారాకథనము.

శ్లో॥ దంపత్యోర్జన్మతారాభ్యాం నామతారాభ్యామథాపివా స్త్రీజన్మ
తారాపూర్వాభ్యామ్యాప్రియాత్స్త్రీజన్మభాశు. వం॥ టీ॥ ప్రాజ్ఞః-తెలిసి
నజ్యోతిషికుండు-స్త్రీజన్మతారాపూర్వాభ్యాంకన్యాజన్మనక్షత్రముపూర్వ
ముంగలిగిన-దంపత్యోః-కన్యావరులయొక్క-జన్మతారాభ్యామ్-జననకా
లనక్షత్రములచేతనైనను-అథాపివా-అటుగకపోయినను నామతారాభ్యాం
నామనక్షత్రములచేతనైనను-శుభాశుభమ్-శుభాశుభఫలములను-బ్రూ
యాత్-చెప్పవలయుననుట॥ ... .*

శ్లో॥ జన్మధిష్ణ్యభవనోద్భవమ్ఫలంజాతకామినీపురుషయోర్విచింతయేత్-
జన్మధిష్ణ్యభవనానభిజ్ఞయా నామతోఖిలమిదంవిచింతయేత్ ॥టీ॥ కామినీపు
రుషయోః-స్త్రీపురుషులకు జన్మధిష్ణ్యభవనోద్భవమ్-జన్మనక్షత్రజన్మరా
సులవలననుత్పన్నంబైన-ఫలమ్-శుభాశుభఫలమును-విచింతయేత్-విచా
రింపవలయును-జన్మధిష్ణ్యభవనానభిజ్ఞయా-జన్మనక్షత్రజన్మరాసులుదెలియ
కపోవుటచేత నామతఃనామనక్షత్రప్రకారముగా-అఖిలమ్-సమస్తంబైన-
ఇదల్-పూర్వోక్తంబగుశుభాశుభంశుభాశుభఫలంబును-విచింతయేత్
విమర్శింపవలయుననుట॥ ... ...*

శ్లో॥ అజ్ఞాతజన్మనాంన్రాణాంనామభమ్పరికల్పయేత్-తేనైవచింత
యేత్సర్వంరాశికూటాదిజన్మవత్॥టీ॥ అజ్ఞాతజన్మనామ్-తెలియంబడనిజన్మ
నక్షత్రముగల-నృణామ్-మనుష్యులకు నామభమ్-నామనక్షత్రంబును పరి
కల్పయేత్-కల్పింపవలయు తేనైవ-ఆనామనక్షత్రముచేతనె సర్వమ్-సమ
స్తమైనరాశికూటాది-రాశిగ్రహకూటాదికమును-జన్మవత్-జన్మనక్ష
త్రమువలె-చింతయేత్ విచారింపవలయుననుట॥ .. .. *

శ్లో॥ జన్మనాజన్మతుర్వాతనామ్నావామైవకారయేత్. ఉభయస్యాపిహి

నంచేత్పుంజన్మ స్త్రీషునామతః॥ టీ॥ జన్మనా-పురుషుని జన్మనక్షత్రముతోడ
జన్మ-స్త్రీజన్మనక్షత్రమును-పరీక్షేత - వేయవలయును-నామ్నా - పురుషుని
నామనక్షత్రంబుతోడ-నామ్నైవ-స్త్రీనామనక్షత్రము నే-కారయేత్ -చేయఁ
దగును - అనఁగాఁబురుషునకుఁజన్మనక్షత్రముండిన నైన స్త్రీకి నిజన్మనక్షత్ర
మునుబట్టియు పురుషునకుఁజన్మనక్షత్రములేక - నామనక్షత్రంబైన స్త్రీని
నామనక్షత్రముచుఁబట్టియే విచారింపవలయునని తాత్పర్యము - ఉభయం స్త్రీ
పురుషులయొక్క-జన్మనామనక్షత్రములు రెండును-బలహీనం చేత్ బలము
లేనివియైనపక్షమునందు - పుంజన్మ స్త్రీషు నామతః పురుషుని జన్మనక్షత్రము
ను స్త్రీనామనక్షత్రమునుఁబట్టి ఫలము విచారింపదగినదియనుట॥ ... ...*

ఏకనక్షత్రవివాహః.

శ్లో॥ రోహిణ్యార్ద్రామఘేంద్రాగ్నితిష్యశ్రవణపౌష్ణభమ్ - అహి
ర్బుధ్న్యస్తథాష్టావనక్షత్రైక్యే శుభావహాః॥ టీ॥ రోహిణ్యార్ద్రామఘేం
ద్రాగ్నితిష్యశ్రవణపౌష్ణభమ్ - రోహిణ్యార్ద్రామఘావిశాఖపుష్యశ్రవ
ణ-రేవతులును - తథా - ఆ ప్రకారముగానే - అహిర్బుధ్న్యః - ఉత్తరా
భాద్రయును. అష్టౌచ - ఈయెనిమిదినక్షత్రములును-నక్షత్రైక్యే- స్త్రీపురు
షులయేకనక్షత్రమునందు శుభావహాః శుభసంపాదకంబులగుచుండునను ట॥

శ్లో॥ అశ్వినీచ యమస్వాతీపూర్వఫాల్గునమేవచ-మైత్రవారుణమూలా
ఖ్యం నక్షత్రైక్యేపిమధ్యమా॥ టీ॥ అశ్వినిచ - అశ్వినియును-యమస్వాతీ-పూ
ర్వఫాల్గునమేవచ - భరణిస్వాతీపూర్వఫల్గునులును - మైత్రవారుణ
మూలాఖ్యమ్ అనూరాధాశతభిషమూలలును - ఏతే - యీయెనిమిదినక్ష
త్రములునక్షత్రైక్యేపి స్త్రీపురుషులకు నక్షత్రైక్యమునందు - మధ్యమాః
మధ్యమంబులైనవియనుట॥ . .. .*

శ్లో॥ అజైకపాచ్ఛ్రవిష్ఠాచపునర్వస్వధకృత్తికా-మృగశీర్షంచచిత్రా
చసవితోత్తరఫల్గునీ-జ్యేష్ఠాచవిశ్వతోయంచనక్షత్రైక్యే వినశ్యతి - ఏకరా
శౌపృథగ్ధిష్ణ్యే చోత్తమప్రాణి పీడనం॥ టీ॥ అజైకపాత్ -పూర్వాభాద్రయు
ను-శ్రవిష్ఠాచ-ధనిష్ఠయును పునర్వసుఁవును-అథ-పిమ్మట- కృత్తికా-కృత్తికయు
ను మృగశీర్షంచ-మృగశీర్షయును-చిత్రాచ- చిత్తయును-సవితా- హస్త
యును-ఉత్తరఫల్గునీ-ఉత్తరయును-జ్యేష్ఠాచ-జ్యేష్ఠయును - విశ్వతోయం-
పూర్వాషాఢోత్తరాషాఢలును నక్షత్రైక్యే - యీనక్షత్రములయొక్క - ఏ

కత్వమునందు-వినశ్యతి - కన్యావరులకు నాశనము సంభవించుచున్నది - ఏక
రాశౌ-ఒక రాశియందును పృథగ్ధిష్ణ్యేచ - భిన్ననక్షత్రములయందును-పా
ణిపీడనమ్-వివాహము-ఉత్తమమ్-ఉత్తమంబైనదియనుట॥ ... . *

శ్లో॥ రాశ్యైక్యే చేద్భిన్నమృక్షం ద్వయోః స్యాన్నక్షత్రైక్యే రాశియుగ్మం
తథైవ - నాడీదోషో నో గణానాంచ దోషో నక్షత్రైక్యే భిన్నపాదస్తు
భస్స్యాత్ ॥టీ॥ ద్వయోః - దంపతులకు-రాశ్యైక్యే ఏకరాశిత్వమునందు-
భిన్నమృక్షమ్-నక్షత్రభేదము-స్యాచ్చేత్ - ఐనను-తథైవ- ఆప్రకారమేన
క్షత్రైక్యే - ఏకనక్షత్రమునందు రాశియుగ్మమ్-రాశిభేదము-స్యాచ్చేత్ - ఐ
నను-నాడిదోషః-నాడిదోషమును-గణానాంచదోషః-గణదోషమును-న-లేదు-
నక్షత్రైక్యే - ఏకనక్షత్రంబునందు-భిన్నపాదః-పాదభేదము-శుభః - వివా
హమందు శుభకరంబైనది-స్యాత్ -అగుననుట॥ ... . *

గ్రంథాంతరే.

శ్లో॥ ఏకర్క్షే చైకపాదేతు వివాహః ప్రాణహానిదః - దంపత్యోరేకన
క్షత్రే భిన్నపాదే శుభావహః॥టీ॥ ఏకర్క్షేచ - ఏకనక్షత్రమందు - ఏకపా
దేతు - ఒకపాదమందైనను వివాహః ఉద్వాహము - ప్రాణహానిదః- ప్రా
ణనాశకరంబైనది-దంపత్యోః-వధూవరులకు-ఏకనక్షత్రే - ఒకనక్షత్రమందు-
భిన్నపాదేతు పాదభేదమందైన- వివాహః- వివాహము- శుభావహః-శుభ
మునుసంపాదించునదియనుట॥ ... . *

గ్రంథాంతరే.

శ్లో॥వారుణార్కేమరుద్రప్రవహ్న్యాప్యపస్వవిధుఃపితామహా - ఏషు స్త్రీపూర్వ
పత్వేపి రాశ్యైక్యేన దోషభాక్॥టీ॥ వారుణార్కేమరుద్రప్రవహ్న్యాప్యః-
శతతారాహస్తస్వాత్యార్ద్రకృత్తికా - పూర్వాషాఢలను - విధుః- మృగశీ
ర్షమును-పితామహమును-ఏషు- ఈనక్షత్రములయందు స్త్రీ- చిన్నది-పూ
ర్వత్వేపి- పూర్వపాదమునందుండియున్నను-రాశ్యైక్యే - ఏకరాశిత్వం
బునందు-వివాహః-ఉద్వాహము-నదోషభాక్-దోషాకరంబైనదిగాదనుట॥

శ్లో॥యుగ్మపాదేచధిష్ణ్యేతు వరః పూర్వార్ధగోజనః- అపరార్ధో
ద్భవానారీ చైకర్క్షేపి శుభావహా॥టీ॥ వరః-పెండ్లికుమారుడు - ధిష్ణ్యేతు-
ఏకనక్షత్రమందైనను యుగ్మపాదేవ - భిన్నపాదమునందును- పూర్వార్ధగో
జడి-పూర్వార్ధమును బొందినట్లాయెనా-నారీచ-స్త్రీయును - అపరార్ధోద్భ

వాయువు - ఉత్తరార్ధము నొందినట్లాయెనా జయః - విజయము గలుగుచు న్నది - గనుక - ఏకదేశేపి - స్త్రీపురుషుల కుభయులకు నొకనక్షత్రంబైనను - వివాహః - పెండ్లి శుభావహః - శుభకరంబైనదయినుట॥ ... ...*

పెదతలనక్షత్రమ్.

శ్లో॥ ఏకరాశౌ ద్విసనక్షత్రే పుంతారా ప్రథమా భవేత్ - అతీవ శోభనం ప్రోక్తం స్త్రీతారా చేన్నాశనం॥ టీ॥ ఏకరాశౌ - ఒకరాశియందు - ద్వినక్షత్రే - రెండునక్షత్రములయందు పుంతారా - పురుషుని నక్షత్రము - ప్రథమా భవేచ్చేత్ మొదటిదయినయెడల - అతీవ మిక్కిలి - శోభనమ్ శుభంబు - ప్రోక్తమ్ చెప్పంబడినది - స్త్రీతారా చేత్ - స్త్రీనక్షత్రము మొదటిదైయెనపినాశనం - అశుభఫలము సంభవించునను॥ ... ...*

నామాంశమ్.

శ్లో॥ శుభనాంశైక్యతుర్యాహే దంపత్యోర్నామతారకే - గ్రాహసంగ్రాహసేవానుసమాంశేన శుభం విదుః॥ టీ॥ వాహే - వివాహే - వివాహమందును - దంపత్యోః - కన్యావరులకు నామతారకే - నామనక్షత్రమందు - అంశైక్యం అంశంబొకటియగుట - శుభం - మంగళకరంబు - గ్రాహసంగ్రాహసేవాను - గ్రాహ - గ్రాహముత్రవేళనంగను - సంగ్రాహ యుద్ధమంగను - సేవాహ - గ్రాహసేవాకలయందును - సమాంశం - ఏకాంశమును - శుభకరః - అశుభకరంబైనదానిగా - విదుః పెద్దలు చెప్పుచున్నారనుట॥ ... .*

శ్లో॥ విరుద్ధే రాశినక్షత్రే భవేతామపి చేత్తదా - దంపత్యోః ప్రీతయే న్యాస్యం నామాంతరే సాధకే పేతు॥ టీ॥ దంపత్యోః దంపతులయొక్క - రాశినక్షత్రేపి - రాశినక్షత్రములును - విరుద్ధే విరోధాక్రాంతంబులైనవి - భవేతాం చేత్ - అయినట్లాయెనా - తదా - ఆసమయంబున అథ అటుతర్వాత - స్వానామ్ మనుష్యులకు - ప్రీతయే - ప్రియముకొరకు - నామాంతరమ్ - వేరొకనామధేయమును - చేపేతు - ఉంచవలయుననుట॥ ... ... *

గ్రంథాంతరే.

శ్లో॥ దంపత్యోరేకనక్షత్రే స్వపదక్షే మృత్యునిశ్చయః - త్రిపదక్షే గవోత్పత్తిః శుభస్యాద్దేశుభావహః॥ టీ॥ దంపత్యోః జాయాపతులకు - ఏకనక్షత్రే ఒకనక్షత్ర విషయమైన స్వపదక్షే - స్వపాదనక్షత్రమునందు - మృతిః మరణము భవేత్ - అగును - త్రిపదక్షే - త్రిపాదనక్షత్రమునందు - గవోత్పత్తిః - గోయా

పంచైనఫలంబులుగలుగును-చతుష్పాదే- నాలుగుపాదములుగల నక్షత్రమందు-వివాహః- వివాహము - శంస్థాపహం-శుభమును సంపాదింగుచుండ నొప్పెరు దంగవలయునటుట॥ ... . *

కన్యాయానామాంతరప్రకరణం

శ్లో॥ పంచత్వక్సితసర్షపాన్వితజలంకుంభస్థితం నూతనంతూర్యాశ్వత్థదళైర్వివాహసమయేసంప్రోక్షణంకల్పయేత్ - కన్యాయాస్తదనంతరం ద్విజవరస్త్వస్యాశ్చపుణ్యాంగనాపూర్వోక్తిమ్పరిహృత్య మంగళకరంనామాంతరప్పత్రిష్ఠపేత్ ॥ టీ ॥వివాహసమయే-వివాహము శేయునప్పుడు- ద్విజవరః-బ్రాహ్మణోత్తముండు- నూతనం- క్రొత్తదియైనట్టిన్ని- కుంభస్థితం- కలశంబులనున్నట్టి-పంచత్వక్సితసర్షపాన్వితజలం-పంచత్వక్- పంచ్ఛాయామడిపేరేడుమామిడిజువ్విపువ్వుల యొక్క -చర్మములతో టిన్ని-సితసర్షప- తెల్లనియావగింజలతో టిన్ని -అన్వితం- గూడినజలం - ఉదకము తూర్యాశ్వత్థదళైః- గిరికరావిచిగుళ్ళచేత-కన్యాయాః- కన్యకకు-సంప్రోక్షణం - ప్రోక్షించుటను-కల్పయేత్ -కల్పింపవలసినది- తదనంతరం - జలసంప్రోక్షణానంతరంబున- పుణ్యాంగనా- ఒక బ్రాహ్మణముత్తైదువ- తస్యాశ్చ-ఆకన్యకకును - పూర్వోక్తం పూర్వమందుంచినపేరును-పరిహృత్య-ప త్యజించి- మంగళకరం- శుభకరంబగు - నామాంతరం - మరియొకపేరును -ప్రతిష్ఠపేత్ - పెట్టవలయుగనుటు॥ . . . . *

గండక్షజాతవివాహః

శ్లో॥మూలజాశ్వశురంహంతివ్యాళజాచతగంగనామ్ । జ్యేష్ఠజాభావుకంహంతిదేవరంతుద్విశైవజా॥ టీ॥ మూలజా-మూలానక్షత్రమందుబుట్టినకన్యక- శ్వశురం-మామను-హంతి - కొట్టుచున్నది- వ్యాళజా - ఆశ్లేషానక్షత్రమందుజనించినపడుచు-తగంగనాం- అత్తమున్ను - జ్యేష్ఠజా-జ్యేష్ఠానక్షత్రమందయించిన స్త్రీ-భావుకం - భావనున్ను-ద్విశైవజా - విశాఖా నక్షత్రమందుబుట్టినస్త్రీ దేవరంతు - మరిదినిన్ని -హంతి - కొట్టుచున్నదియనుట॥

శ్లో॥మూలాశ్లేషావిశాఖాసుమాహేంద్రేచోద్భవః పుమాన్। నదోషకృద్వివాహేచ స్త్రీయుశ్చైతేషునస్తతా॥టీ॥మూలాశ్లేషావిశాఖాసు- మూలాశ్లేషవిశాఖలయందున్ను మాహేంద్రేచ-జ్యేష్ఠానక్షత్రమందును - ఉద్భవః- పుట్టిన- పుమాన్-పురుషుండు-వివాహే-వివాహమందు-నదోషకృత్-

దోషమును- జేయునాతఁడు గాఁడు- ఏతేషు- ఈజెప్పినతారలయందు బుట్టిన- స్త్రీయశ్చ- స్త్రీయైతే-వర్జితాః- వివాహమందు విడువంబడుచుండునని తెలియవలయునను॥ .. . . *

గ్రంథాంతరే.

శ్లో॥ తులాయుక్తే ద్వైదైవత్యే జాతా నారీ నదోషభాక్। కార్తియుక్తే ద్వైదైవే జాతా హంతి తత్త్వైనచ॥ టీ॥ తులాయుక్తే- తులారాశియుక్తంబగు-ద్విదైవత్యే- విశాఖానక్షత్రమందు -జాతా- జనించిన నారీ-కన్యక-నదోషభాక్ దోషమును బొందునది గాదు- తథైవచ- ఆప్రకారమే- కార్తియుక్తే- వృశ్చికరాశిసహితంబైన- ద్విదైవత్యే- విశాఖయందు- జాతా- పుట్టినకన్యయు- దేవరం- మరిదిని- హంతి- చంపుచున్నదియనుట॥ . . ... *

ద్వాదశకూటాః.

శ్లో॥ దినంగణంచ మాహేంద్రం స్త్రీదీర్ఘం యోనిరేవచ। రాశీరాశ్యధిపో వశ్యో రజ్జుర్వేధాస్తథాదశ। పునశ్చవర్ణకూటంచ నాడీకూటమ్ప్రశస్యతే ఏతే ద్వాదశకేటాస్స్యుః కూటభేదాః ప్రకీర్తితాః॥ టీ॥ దినం- దినంబనుకూటంబును- గణంచ- గణంబనుకూటంబును - మాహేంద్రం- మాహేంద్రంబనుకూటంబును- స్త్రీదీర్ఘం- కన్యాదూరంబనుకూటంబును- యోనిరేవ- యోనియనుకూటంబును- రాశిః- రాశియనుకూటంబును- రాశ్యధిపః- రాశ్యధిపంబనుకూటంబును- వశ్యః- వశ్యంబనుకూటంబును- రజ్జుః- రజ్జువనెడుకూటంబును- వేధా- వేధయనుకూటంబును- తథా- ఆప్రకారంబు- దశ- పదికూటములున్ను- పునశ్చ- మరిన్ని- వర్ణకూటంచ- వర్ణంబనుకూటంబును - నాడీకూటం- నాడీకూటంబును- ప్రశస్యతే- వేరువేరుగా ప్రశంసింపఁబడుచున్నది- ఏతే- ఈ చెప్పినవి- ద్వాదశకూటాః- పన్నెండు పొంతనంబులు- స్యుః- అగుచున్నవి- కూటభేదాః- మరికొన్ని పొంతనభేదములున్ను- ప్రకీర్తితాః- గ్రంథాంతరములందు చెప్పంబడియున్నవియనుట॥ ... . *

శ్లో॥ రాశికూటాదికం సర్వం స్త్రీభమారభ్య చింతయేత్। పుంభాత్తారా విశుద్ధిస్స్యాన్నాడీరజ్జుస్సదా ప్రభాత్॥ టీ॥ స్త్రీభమారభ్య- స్త్రీనక్షత్రము మొదలుకొని- పుంభాత్- పురుషనక్షత్రపర్యంతమును- సర్వం- సమస్తమైన- రాశికూటాదికం- రాశికూటంబు మొదలగు పొంతనములను- చింతయేత్- విచారింపవలసినది- నాడీ- నాడీయనుపొంతనమున్ను- రజ్జుశ్చ- రజ్జువనెడు

సాంతరమున్న - దప్రశస్తాత్ - అశ్వినీనక్షత్రమువల్లనుంచి - తారావిశుద్ధిః - నక్షత్రశోధనముగలది - స్యాత్ - అగుననుట॥ .. . ... *

శ్లో॥ గ్రహమైత్రం రాశికూటం తారానాడీవిశేషతః। సర్వేషామేవ వర్ణానామవశ్యం గణకూటకమ్॥ టీ॥ సర్వేషామేవ వర్ణానాం - సకలవర్ణములవారికిన్ని - గ్రహమైత్రం - గ్రహమైత్రియును - రాశికూటం - రాశిసాంతర్యమున్ను - తారా - తారాబలమున్ను - నాడీ - నాడీసాంతర్యమున్ను - గణకూటం - గణకూటకమున్ను - విశేషతః - విశేషంబుగా - అవశ్యం - అవశ్యకంబుగా విచారింపవలయుననుట॥ .. . . *

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం తు క్షత్రియాణాం గణస్తథా। కన్యాదూరం తు వైశ్యానాం శూద్రాణాం యోనిరేవ చ॥ టీ॥ ద్విజాతీనాం - బ్రాహ్మణులకు గ్రహమైత్రం - గ్రహమైత్రియును - తథా - ఆప్రకారము - క్షత్రియాణాం - క్షత్రియులకు - గణః - గణకూటమును - వైశ్యానాం తు - మూడవకులమువారికైతే - కన్యాదూరం - స్త్రీదీర్ఘమును - శూద్రాణాం - నాలవజాతివారికి - యోనిరేవ చ - యోనియును - సాంతర్యమున్ను - అవశ్యం - ముఖ్యంబుగా జూడవలసినదియనుట॥ ... ... *

దినకూటమ్.

శ్లో॥ కన్యాదారభ్య పుంభాంతం గణయేన్నవసంఖ్యయా। సమాంత్యే తారకం శ్రేష్ఠం దినకూటమ్ప్రశస్యతే॥ టీ॥ కన్యాదారభ్య పుంభాంతం - స్త్రీనక్షత్రము మొదలుకొని పురుషునక్షత్రపర్యంతమున్ను - నవసంఖ్యయా - తొమ్మిదింటిచేత గణయేత్ - ఎంచవలసినది - ఆప్రకారంబెంచగా దినకూటం - దినసాంతర్యము - సమాంత్యే తారకం - సమంబైన అత్యంబైనవరనక్షత్రముగలిగినట్లాయెనా - అనగా - స్త్రీతారకమునుండి తార రెండు నాలుగు ఆరు ఎనిమిది తొమ్మిదాయెనా శ్రేష్ఠం - ఉత్తమంబని - ప్రశస్యతే - ప్రశంసింపబడుచున్నదియనుట॥ *

గణకూటమ్.

శ్లో॥ పునర్వసుద్వయం స్వాతీకరశ్రవణతారకే। పౌష్ణమైత్రేందుసప్రాశ్వ్యాస్తారా దేవగణాస్స్మృతాః॥ టీ॥ పునర్వసుద్వయం - పునర్వసుపుష్యములున్ను - స్వాతీ - స్వాతీనక్షత్రమును - కరశ్రవణతారకే - హస్తశ్రవణనక్షత్రములున్ను - పౌష్ణమైత్రేందుసప్రాశ్వ్యాః - రేవత్యనూరాధామృగశీర్షాశ్వనులనెడుపేరుగల తారాః - నక్షత్రములున్ను - దేవగణాః - దేవతాగణంబులని - స్మృతాః - స్మరింపబడుచున్నవియనుట॥ .... *

శ్లో॥ రోహిణీ త్రీణి పూర్వాణి భరణీ రౌద్రమేవ చ। త్రీణ్యుత్తరాణ్యపి విజ్ఞేయా మానవాః పరికీర్తితాః॥ టీ॥ - రోహిణీ - రోహిణియును - త్రీణి పూర్వాణి - పుబ్బ పూర్వాషాఢా పూర్వాభాద్రలును - భరణీ - భరణియును - రౌద్రమేవ చ - ఆర్ద్రానక్షత్రమును - త్రీణ్యుత్తరాణ్యపి - ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్రలును - మానవాః - మానవగణంబులని - పరికీర్తితాః - చెప్పబడినవియై - విజ్ఞేయాః - తెలుసుకొనతగినవియనుట॥ .. ... *

శ్లో॥ అగ్నిసార్పమఘాచిత్రాస్త్వైంద్రాశ్చ మూలకః। శ్రవిష్ఠా వారుణం చైవ రాక్షసాఖ్యా గణాః స్మృతాః॥ టీ॥ అగ్నిసార్పమఘాచిత్రాస్త్వైంద్రాశ్చ - కృత్తికాశ్లేషామఘాచిత్రావిశాఖాజ్యేష్ఠానక్షత్రములును - మూలకః - మూలయును - శ్రవిష్ఠా - వారుణం చైవ - ధనిష్ఠాశతభిషములును - రాక్షసాఖ్యాః - రాక్షసంబుల పేరుగల - గణాః - గణంబులని స్మృతాః - స్మరింపబడినవియనుట॥ ... ... *

శ్లో॥ స్వగణం చోత్తమం విద్యాన్మధ్యమం దైవమానుషమ్। అధమం రాక్షసం దైవం మృత్యుర్మానవరాక్షసం। స్త్రీరాక్షసం న కర్తవ్యం కర్తవ్యం నరరాక్షసమ్॥ టీ॥ స్వగణం చ - స్త్రీపురుషనక్షత్రంబులు రెంటను నొక గణమైనట్లైతే - ఉత్తమం - శ్రేష్ఠంబైనదానినిగా - విద్యాత్ - యెఱుంగవలయు - దైవమానుషం - స్త్రీపురుషనక్షత్రంబులలో నొకనక్షత్రం దైవగణమున్ను - ఒకనక్షత్రం మానవగణమున్ను నైనట్లైతే మధ్యమం - మధ్యంబైనదానినిగానున్ను - రాక్షసం - రాక్షసగణమును - దైవం - దేవగణమును - అధమం - నికృష్టంబైనదానినిగానున్ను - విద్యాత్ - తెలియవలసినది - యిదియునుంగాక - మానవరాక్షసం - మానవరాక్షసగణంబులైనను - మృత్యుః - మరణము సంభవించుననియు - స్త్రీరాక్షసం - స్త్రీనక్షత్రము రాక్షసగణంబైనను - నకర్తవ్యం - చేయదగినది గాదనియును - నరరాక్షసం - పురుషనక్షత్రము రాక్షసగణంబైనను కర్తవ్యం - చేయదగినదియనియును - విద్యాత్ - ఎఱుంగవలయుననుట॥ *

మాహేంద్రకూటమ్.

శ్లో॥ వధ్వాదీనాంచతుస్సప్తదశమం చ త్రయోదశం। షోడశైకోనవింశం చ ద్వావింశం పంచవింశకః। ఏతే మాహేంద్రయోగాస్స్యుర్వివాహే మప్రశస్యతే॥ టీ॥ వధ్వాదీనాం - స్త్రీనక్షత్రము మొదలుగానక్షత్రంబులలో - చతుః - నాలవనక్షత్రమున్ను - సప్త - యేడవనక్షత్రము - దశమం - పదవ

గియవనక్షత్రమున్నూ-త్రయోదశ-పదునాలవ నక్షత్రమున్నూ-షోడశం-
పదియారవనక్షత్రమున్నూ-యేకోనవింశంచ పందొమ్మిదవ నక్షత్రమున్నూ
ద్వావింశం ఇరువది రెండవనక్షత్రమున్నూ-పంచవింశతిః- ఇరువదైదవ
వనక్షత్రమున్నూ-యేతే-ఈనక్షత్రములు-మాహేంద్రయోగః-మాహేంద్ర
కూటముయొక్క-సంబంధముగలవి-స్మృతాః అనబడున్నవి-అయం-ఈ
మాహేంద్రయోగము-వివాహేషు-ఉద్వాహములయందు-ప్రశస్తే-
ప్రశంసింపబడుచున్నది-యనంగా స్త్రీనక్షత్రంబునకు పురుషనక్షత్రంబు
నాలుగు-యేడు-పది పదునాలుగు-పదియారు-పందొమ్మిది-ఇరువదిరెండు-
ఇరువదియైదవ నక్షత్రంబులలో నొక నక్షత్రంబుగా నుండవలెయునని
తాత్పర్యము॥ ... ...*

స్త్రీదీర్ఘమ్.

శ్లో॥ స్త్రీధిష్ణ్యాద్యాద్యనవకే స్త్రీదూరమతినిందితమ్ - ద్వితీయే మధ్యమ
మేవోక్తం తృతీయే నవకే శుభమ్ - చతుర్దశర్క్షోపరి స్త్రీబాహుళ్యం వి
శాం శుభమ్॥ టీ॥ స్త్రీధిష్ణ్యాత్తు-స్త్రీనక్షత్రము మొదలుకొని తొమ్మిదింటిని
గణనచేయవలసినది-అందులో ఆద్యనవకే మొదటినవకంబులో పురుషనక్షత్రం
బుండిన స్త్రీదూరం- స్త్రీదీర్ఘంబు-అతినిందితం-మిక్కిలి నిందింపబడినది-ద్వి
తీయే రెండవనవకంబునందు-మధ్యమం మధ్యంబని- ప్రోక్తం - చెప్పబడిన
ది-తృతీయనవకే మూడవనవకంబునందు శుభం-శుభకరంబైనది ఏనుచతు
ర్దశర్క్షోపరి- స్త్రీనక్షత్రంబునకు పురుషనక్షత్రంబు పదునాలుగు నక్షత్రం
బులకుమీదనుండినపక్షమందు-స్త్రీబాహుళ్యం - స్త్రీదీర్ఘంబు పొంతనము-
విశాం-వైశ్యులకు-శుభం-మంచిదియనుట॥ .. .. *

స్త్రీదీర్ఘకూటాపవాదః.

శ్లో॥ స్త్రీదీర్ఘం యది నోద్వాహే స్త్రీనాశో భవతి ధ్రువమ్-సదోషా
నాస్తి యద్యస్తి రాశిశ్చ గ్రహమైత్రకం॥ టీ॥ ఉద్వాహే- వివాహమునందు -
స్త్రీదీర్ఘం స్త్రీదీర్ఘంబను పొంతనము- నో యది- లేకపోయినట్లాయెనా- స్త్రీ
నాశః- కన్యానాశనము- భవతి - అగుచున్నది- ధ్రువం- నిశ్చయము- రాశిశ్చ-
రాశిపొంతనమును- గ్రహమైత్రకం- గ్రహమైత్రమును- అస్తియది యుండిన
సదోషః- స్త్రీదీర్ఘంబులేనిదోషము- నాస్తి - లేదని తెలియవలెయుననుట॥

యోనికూటము.

శ్లో॥ అశ్విన్యంబుధతారయోశ్శ్వభద్రజో [illegible] కృత్తికాపుష్యా [illegible]

రోహిణీసింహౌ భుజంగమౌ- మూలార్ద్రే శునౌ శ్వానౌ మఖాపూర్వే చ
మూషకౌ-పాపాఖ్యాదిత్యే చ మార్జారౌ స్వాతీహస్తే చ మాహిషౌ- విశాఖాచి
త్రే వ్యాఘ్రౌ మృగౌ జ్యేష్ఠానురాధకౌ - ఉత్తరోత్తరభాద్రాఖ్యు గావౌ చ ప
రికీర్తితౌ-అభిజిచ్చోత్తరాషాఢా నకులౌ పరికీర్తితౌ-పూర్వాభాద్రా వసూ సిం
హౌ పూర్వాషాఢా హరిః కపీ॥టీ॥ అశ్వినీ, అశ్వనియును-శతతారం- శతభిష
మును- ఈరెండు నక్షత్రంబులు - అశ్వజాతులు - భరణీరేవతులు గజౌ-
ఏనుగులు కృత్తికాపుష్యౌ ఛాగౌ కృత్తికాపుష్యములు- ఛాగౌ- మేకలు - రోహిణీం
ద్రౌ-రోహిణీమృగశీర్షంబులు- భుజంగమౌ- పాములు-తథా - అప్రకారము-
మూలార్ద్రే శునౌ - మూలార్ద్రానక్షత్రములైన శ్వానౌ- కుక్కలు మఖా
పూర్వే చ-మఖపుబ్బలు-మూషకౌ-ఎలుకలు-పాపాఖ్యాదిత్యే చ- అశ్లేషాపున
ర్వసులు-మార్జారౌ-పిల్లులు-స్వాతీహస్తే చ స్వాతిహస్తలు- మాహిషౌ-దు
న్నలు-విశాఖాచిత్రే-విశాఖాచిత్తానక్షత్రములు- వ్యాఘ్రౌ - పెద్దపులు
లు-జ్యేష్ఠానురాధకౌ మృగౌ లేళ్లు-ఉత్తరోత్తరభాద్రే చ - ఉత్తరోత్తరా
భాద్రలు-గావౌ చ-గోవులని-పరికీర్తితౌ చెప్పబడినవి - అభిజిచ్చోత్తరాషా
ఢా-ఉత్తరాషాఢాభిజిత్తులు- నకులౌ ముంగిసలని పరికీర్తితౌ-చెప్పబడినవి-
పూర్వాభాద్రా వసూ - పూర్వాభాద్ర ధనిష్ఠలు-సింహౌ - సింహములు-
పూర్వాషాఢా హరిః- పూర్వాషాఢా శ్రవణనక్షత్రంబులు-కపీ కోతులనుట॥

శ్లో॥ పుంస్త్రీపూర్వవరౌ జ్ఞేయౌ ధిష్ణ్యానాం యోనిభేదతః - ఏకయోని
షు సంపత్తిర్దంపత్యోస్సంగమే తథా- భిన్నయోనిషు మధ్యం స్యాదరిభావం న
కల్పయేత్ - స్త్రీణాం స్త్రీభిశ్చ సంయోగే వామాహా మధ్యమో మతః-పుం
సాం పుంభిశ్చ సంయోగస్సదా శత్రుత్వమాప్నుయాత్ ॥టీ॥ ధిష్ణ్యానాం న
క్షత్రముల యొక్క-యోనిభేదతః-యోనికూటభేదమువల్ల - పుంస్త్రీపూర్వ
వరౌ-పురుషనక్షత్రము పూర్వాంగనను - స్త్రీనక్షత్రము పరమందుముగల
యోనిసాంతనములు - జ్ఞేయౌ- తెలియదగినవి-తథా-అప్రకారము-సంగమే-
వివాహవిషయమై-దంపత్యోః-జాయాపతులకు-ఏకయోనిషు-ఏకయోని
కూటములయందు-సంపత్తిః- సంపద కలుగుచున్నది-భిన్నయోనిషు-భిన్న
యోనికూటములయందు-మధ్యం మధ్యమఫలంబు-స్యాత్ - అగును- అరిభా
శ్లో॥ ఆద్యగర్భయోర్యత్ర జ్యేష్ఠానక్షత్రజాతయోః। జ్యేష్ఠమాసేన కుర్వీత జ్యేష్ఠపంచకమీరితం॥ టీ॥ యత్ర - ఎచ్చటను - ఆద్యగర్భే ప్రథమగర్భమునందుంబుట్టిన - జ్యేష్ఠానక్షత్రజాతయోః- జ్యేష్ఠానక్షత్ర జనితలైన-ద్వయోః - ఇద్దరైన - స్త్రీపురుషులకు- జ్యేష్ఠమాసే - జ్యేష్ఠమాసమునందు- వివాహం- వివాహమును- నకుర్వీత - చేయంగూడదా ప్రకారము చెప్పినది - జ్యేష్ఠపంచకం- జ్యేష్ఠపంచకంబని - ఈరితం- చెప్పంబడినదియై నిషిద్ధంబగుచున్నదియనుట॥ .. .. *

శ్లో॥ నకుర్వీతప్రయత్నేనతథాజ్యేష్ఠచతుష్టయమ్ - ద్విజ్యేష్ఠం మధ్యమం ప్రోక్తం జ్యేష్ఠఏకశ్శుభావహః॥ టీ॥ తథా-పూర్వోక్తప్రకారము-జ్యేష్ఠచతుష్టయం-జ్యేష్ఠచతుష్టయమును- ప్రయత్నేన- ప్రయత్నముచేత-నకుర్వీత-చేయంతగదు-ద్విజ్యేష్ఠం-జ్యేష్ఠద్వయము-మధ్యమం-మధ్యమంబని- ప్రోక్తం-చెప్పంబడినది-ఏకః- ఒకటియైనజ్యేష్ఠః - జ్యేష్ఠ- శుభావహః-మంగళకరంబనుట॥ .. .. *

శ్లో॥ ఆద్యగర్భప్రసూతాయాః కన్యకాయావరస్యచ-జ్యేష్ఠమాసేనకుర్వీతకదాచిదపిమంగళం॥ టీ॥ ఆద్యగర్భప్రసూతాయాః-తొలుతటిగర్భమునందుదయించిన-కన్యకాయాః- కన్యకకు-వరస్యచ - వరునకును- జ్యేష్ఠమాసే

జ్యేష్ఠమాసమునందు-కదాచిదపి- ఒకానొకప్పుడును మఱి యొకటి-పాణిగ్రహణమును-నకుర్వీత-చేయంగూడదనుట॥ .. . .*

శ్లో॥ ఆద్యగర్భద్వయోర్యత్ర వివాహంకారయేద్యది-మాసాధిపతిమిత్రత్వవశాదత్ర శుభావహః॥టీ॥ యత్ర-ఎచ్చటను-ఆద్యగర్భద్వయోః-ప్రథమగర్భ జనితులైన స్త్రీపురుషులకు - మాసాధిపతిమిత్రత్వవశాత్ - మాసాధిపతుల యొక్క-మిత్రత్వానుసారముగా- వివాహం - ఉద్వాహమును - కారయేద్యది-చేసినట్లైన-॥అత్ర- ఆయాస్థలమునందు-వివాహః-పాణిగ్రహణము- శుభావహః-మంగళకరంబగునది- యనంగా జ్యేష్ఠగర్భమునందుద్భవించినవారలైనప్పటికిని- స్త్రీపురుషులకు మాసాధిపతిమిత్రత్వముగలిగియుండెనేని వివాహము శుభప్రదంబగునని తాత్పర్యమనుట॥ . ...*

ఏకోదరవివాహః.

శ్లో॥ వివాహాశ్చైకజన్యానాం-షణ్మాసాభ్యంతరే యది- అసంశయం త్రిభిర్వర్షైః-స్తత్రైకా విధవా భవేత్ ॥టీ॥ యేకజన్యానాం-యేకగర్భజనితులగువారలకు-షణ్మాసాభ్యంతరే-ఒకతేకువివాహంబైనయారుమాసములకులోగా-వివాహంబాయది- రెండవదానికి వివాహంబయ్యేనేని-తత్ర-ఆయిద్దరిలో యేకా - ఒకతెయైన స్త్రీ- త్రిభిర్వర్షైః-మూడు సంవత్సరములచేత - అసంశయం-నిస్సందేహంబుగా-విధవా - వైధవ్యముగలది-భవేత్ - అగుచున్నది యనగానే సోదరులకు నారుమాసములకులోగా వివాహము సేయఁగూడదు - చేసిరేని యామూడు సంవత్సరములకా చిన్నది విధవయగుచుండునని తాత్పర్యము॥ .. .. : *

శ్లో॥ కదాచిదేకజన్యానాం నవివాహమ్మృతుత్రయే- యత్ర వర్షేణ తత్రైకా విధవైవ నసంశయః॥టీ॥ యత్ర - ఎచ్చటను- యేకజన్యానాం- యేకగర్భజనితులైనవారికి- ఋతుత్రయే - ఆరుమాసములలోగా-కదాచిత్-ఒకానొకప్పుడును-వివాహం కరగ్రహణమును-నకుర్యాత్ - చేయఁగూడదు-చేసె - ఒకవేళను జేసినట్లైన-తత్ర- ఆయిద్దరిలో-యేకా - ఒకతెయైనకన్యక వర్షేణ - సంవత్సరములో విధవైవ-భర్తృవిహీనురాలే యగుచుండును-నసంశయః-ఈయర్థంబునందు సందియంబు లేదనుట॥ ... ... *

శ్లో॥ పుత్రీవివాహోత్పరతస్తదైవశుభప్రదం పుత్రవివాహకర్మ - పుత్రీద్వయం నైవమృతుత్రయే సి పుత్రద్వయం వా నకదాచిదేవ॥టీ॥ పుత్రీః వా

హోత్సరతః - కొమార్తెకు వివాహంబైనపిమ్మట - తథైవ - అప్పుడే - పుత్రవివాహకర్మ - కుమారుని వివాహకార్యము - శుభప్రదం - మంగళకరంబైనది - పుత్రీద్వయం - కొమార్తెలనిద్దరి నిగూర్చి యైనను - ఋతుత్రయేపి - ఆరుమాసములలోగాను - కదాచిదేవ - ఒకానొకప్పుడును - వివాహకర్మ - వివాహకృత్యము - నైన - జేయనహంబుగాదనుట॥ ... ... *

శ్లో॥ మహానదీపర్వతమంతరావా కృత్వా వివాహం సహజస్య తస్య తస్యానుజస్యాపి తథైవ కార్యం మౌంజీనిబంధాఖ్యమిదం హి శస్తం॥ టీ॥ మహానదీపర్వతమంతరావా - గంగాదిమహానది వ్యవధానమందైనను - పర్వతవ్యవధానమందైనను - తస్య సహజస్య - జ్యేష్ఠుండైన సోదరునకు - వివాహం పాణిపీడనమును - కృత్వా - చేసి - తస్యానుజస్యాపి - వానితమ్మునికిని - తథైవ - ఆప్రకారమే - మౌంజీనిబంధాఖ్యం - ఉపనయనకర్మము - కార్యం - చేయందగినది - ఇదం ఈప్రకారంబుగా నుపనయనంబు సేయుట - శస్తం హి - లోకప్రసిద్ధంబనుట॥

శ్లో॥ శుభకృత్పుత్రికోద్వాహాత్పశ్చాత్పుత్రకరగ్రహః - మేకతిథ్యామపి ప్రాహ భార్గవో భిన్నవేళయా॥ టీ॥ పుత్రికోద్వాహాత్ - కొమార్తెవివాహముకంటెను - పశ్చాత్ అనంతరమునందు - పుత్రకరగ్రహః - కుమారుని పాణిగ్రహణము - యేకతిథ్యామపి - ఒక్కదినమునందైనను - భిన్నవేళయా - కాలభేదముచేత - శుభకృత్ - శుభము సేయునని - భార్గవః - ఈప్రకారము భార్గవమహామునివలికెననుట॥ .. .. *

శ్లో॥ పృథఙ్మంటపయోః కేచిన్నార్యోరేకోదరస్థయోః। ఇచ్ఛంతి భిన్నవేళాయాం తయోరుద్వాహమంగళం॥ టీ॥ పృథఙ్మంటపయోః - పృథక్ - ప్రత్యేకముగా నిర్మింపబడిన - మంటపయోః - వివాహమంటపములయందు - భిన్నవేళాయాం - భిన్నముహూర్తంబున - యేకోదరస్థయోః - సమానోదరులైన - తయోర్నార్యోః - ఆ స్త్రీలకిద్దరికిని - ఉద్వాహమంగళం - వివాహశుభకార్యమును - కేచిత్ - కొందరు - ఇచ్ఛంతి - కోరుచున్నారనగా నొకతల్లికడుపునబుట్టిన స్త్రీలకునిద్దఱికి నేకదినమునందు భిన్నముహూర్తంబున వివాహంబు సేయవచ్చునని యభిప్రాయంబు॥ ... ... *

శ్లో॥ యేకలగ్నేపి భిన్నానాం చైవ వసిష్ఠాత్రిపరాశరాః తయోరుద్వాహమిచ్ఛంతి పృథగ్గ్రామేధమంటపే॥ టీ॥ అథ - తర్వాత - వసిష్ఠాత్రిపరాశరమహామునులు - పృథగ్గ్రామే - భిన్నగ్రామమునందు - మంటపే - భిన్నమంటపమునందు -

యేకలగ్నేపి - ఒకముహూర్తంబైనప్పటికిని- భిన్నాంశే - అంశభేదంబుగలి
గినేని-తయోః- ఆయేకోదరకన్యకలకువి-వాహం-ఉద్వాహమును - ఇచ్ఛ
న్తి - అంగీకరించుచున్నారనుట॥ ... . *

శ్లో॥ ఫాల్గునేచైత్రమాసేచపుత్రోద్వాహోపనాయనే - భేదాద
బ్దస్యకుర్వీతనర్తుత్రయవిళంబనమ్॥ టీ॥ అబ్దస్యభేదాత్ -సంవత్సరభేదమువ
లన-ఫాల్గునే-ఫాల్గునమాసమునందును- చైత్రమాసేచ - చైత్రమాసమునం
దును-పుత్రోద్వాహోపనాయనే-పుత్రులకువివాహోపనయనములు
ను-కుర్వీత-చేయవలయును-నర్తుత్రయవిళంబనమ్-ఆసంవత్సరభేదముచేత
నేకగర్భజనితులకుఁజేయువివాహోపనయనములవిషయమై యారుమాస
ములపర్యంతంబైన కాలవిళంబనంబుగా దగిననిమిత్తంబు లేదని యెఱుంగ
వలయుననుట॥ ... ... *

శ్లో॥ కుమార్యోస్సుతయోఃపుత్రపుత్ర్యోరేకోదరస్థయోః। వివాహో
బ్దాంతరేశస్తస్సయోర్నద్యంతరేయథా॥ టీ॥ యేకోదరస్థయోః ఒకతల్లి
కడుపునజనించిన-కుమార్యోః - కొమార్తెలకును-సుతయోః-కుమారులకును-
పుత్రపుత్ర్యోః - పుత్రికాపుత్రులకును - అబ్దాంతరే-భిన్నసంవత్సరంబు
నందు-నద్యంతరేయథా - మహానదీవ్యవధానంబునందువలె-వివాహః - ఉ
ద్వాహము-శస్తః - ప్రసిద్ధంబైనదియనుట॥ ... ... *

శ్లో॥ కల్పయేద్వేదికాంరమ్యాంమంటపంచపృథక్పృథక్ - భిన్నోదరప్ర
సూతానామేకతిథ్యాంకరగ్రహః॥ టీ॥ వివాహకర్తా- వివాహము సేయం
బూనినవాఁడు- రమ్యాం- సుందరంబగు - వేదికాం - పెండ్లియరుగును - మం
టపంచ-మంటపమునున్ను-పృథక్పృథక్-వేరువేరుగా- కల్పయేత్ -నిర్మించ
వలసినది - అట్టిభిన్నవేదికామంటపములయందు - తిథ్యాం - ఒకదినంబున-
భిన్నోదరప్రసూతానాం-భిన్నగర్భజనితులైనవారలకు - అనంగాసవతికొ
మార్లకును- సవతికొమార్తెలకును-కరగ్రహః- పాణిగ్రహణముప్రసిద్ధంబని
యెఱుంగవలయుననుట॥ ... ... *

శ్లో॥ ముండనాన్మండనంచైవమండనాన్నతుముండనమ్॥ టీ॥ ముండనాత్ -
ఉపనయనానంతరంబున-మండనంచైవ- వివాహముసేయనర్హంబు- గాని-
మండనాత్తు-వివాహంబైనపిమ్మట-ముండనం-ఉపనయనము-నతు- చేయనుచి
తంబుగాదని తెలియవలయుననుట॥ .... *

అభిజిద్గోధూళీ లగ్నమ్.

శ్లో॥ మధ్యందినగతేభానౌముహూర్తోభిజిదాహ్వయః। సర్వదోషాన్ని హంత్యాశుపినాకీత్రిపురంయథా॥ టీ॥ భానౌ-సూర్యుండు-మధ్యందినగతేసతి-మధ్యందినమును బొందుచుండగా-ముహూర్తః - ఆమధ్యాహ్నకాలికంబైనముహూర్తంబు అభిజిదాహ్వయః-అభిజిత్తనెడుపేరుగలది-సః- ఆయభిజిన్ముహూర్తము- సర్వదోషాన్-సమస్తదోషంబులను - ఆశు-శీఘ్రంబుగా-పినాకీ-సాంబశివుండు-త్రిపురంయథా- త్రిపురాసురులనంపలె-నిహంతి-కొట్టుచున్నదియనుట॥ ... . *

శ్లో॥సూర్యాచ్చతుర్థంయల్లగ్నమభిజిత్సంజ్ఞకంచతత్। సర్వదేశేష్విదం ముఖ్యంసర్వవర్ణేషుసర్వదా॥టీ॥సూర్యాత్ -సూర్యుండుండినరాశివల్ల-చతుర్థం-నాలవదియగు-లగ్నం-లగ్నము - యత్ - యేదో-తత్ -ఆలగ్నము-అభిజిత్సంజ్ఞకం - అభిజిత్తనునామముగలది - ఇదం- యీయభిజిల్లగ్నము-సర్వదేశేషు-సకలదేశములయందును-సర్వవర్ణేషు- సకలవర్ణములయందును-సర్వదా-ఎల్లప్పుడు-ముఖ్యం-శుభకార్యములుసేయనావశ్యకంబనుట॥ ... . .. *

శ్లో॥ అశేషదోషాపహారం శుభప్రదంజగుర్మునీంద్రా అభిజిన్ముహూర్తమ్- తథైవగోధూళికనామధేయం వివాహయాత్రాద్యఖిలోత్సవేషు॥ టీ॥మునీంద్రాః-మునిసత్తములు - అభిజిన్ముహూర్తమ్- అభిజిల్లగ్నంబును-అశేషదోషాపహారమ్ - విష్టివ్యతీపాతాది దోషంబులనెల్లనపహరించునదానినిగా-శుభప్రదం-మంగళప్రదంబునుంగా-జగుః-పలికిరి-తథైవ-ఆప్రకారమె-గోధూళికనామధేయమ్-గోధూళియనిపేరొక్కనంబడినలగ్నము- వివాహయాత్రాద్యఖిలోత్సవేషు-వివాహము-ప్రయాణము-గృహప్రవేశము-వాస్తుకర్మము మొదలైనశుభకర్మలయందు ముఖ్యమ్-శ్రేష్ఠంబైనదియనుట॥

శ్లో॥ అభిజిత్సర్వకార్యేషుశస్తంనాత్రోపనాయనం - సూర్యాత్సప్తమలగ్నం యద్గోధూళికమితిస్మృతమ్॥టీ॥ అభిజిత్ - అభిజిల్లగ్నము- సర్వకార్యేషు - సమస్తశుభకార్యములయందు - శస్తమ్ - ప్రసిద్ధంబుగాని - అత్ర - ఈయభిజిన్ముహూర్తంబునందు - ఉపనాయనం - ఉపనయనము- నశస్తం - ప్రశస్తంబైనదిగాదు-సూర్యాత్ -సూర్యుడున్నరాశివల్ల-సప్తమలగ్నం-యేడవలగ్నము-యత్ యేదో-తత్ - అది గోధూళిక - లగ్నంబని-స్మృతంచెప్పబడుచున్నది॥ ....*

శ్లో॥ పాశ్చాత్యానాం కళింగానాం ముఖ్యం గోధూళికం స్మృతం। అభిజిత్సర్వదేశేషు ముఖ్యం దోషవినాశకృత్॥ టీ॥ పాశ్చాత్యానాం-పశ్చిమదేశ్యులకును - కళింగానాం-కళింగదేశ్యులకును-గోధూళికం - గోధూళిలగ్నము. ముఖ్యం - అనన్యకంబని స్మృతం - స్మరింపఁబడినది - అభిజిత్ - అభిజిన్ముహూర్తము-సర్వదేశేషు - సకలదేశములయందు- దోషవినాశకృత్ - సకల దోషహరంబై - ముఖ్యం - ఉత్తమంబనుట॥ ... ... ✻

నూతనవధూప్రవేశః-

వాసిష్ఠే.

శ్లో॥ షష్ఠేష్టమే వా దశమేదినే వా వివాహమారభ్య వధూప్రవేశః। పంచాంగశుద్ధం చ దినం వినాపి తిథౌ సద్గోచరకేపి కార్యః॥ టీ॥ పంచాంగశుద్ధం చ దినం వినాపి-తిథి వార నక్షత్ర యోగ కరణముల చేత శుద్ధంబైన మంచిదినము గాకపోయినప్పటికిని - తిథౌ నసద్గోచరకేపి - శుభగ్రహ సంచారితో గూడిన దినము గాకపోయినప్పటికిని- వివాహమారభ్య-వివాహంబైనది మొదలుకొని షష్ఠే- ఆరవదినమందైనను- అష్టమే వా - ఎనిమిదవదినమునందైనను-దశమే దినే వా-పదియవదినమునందైనను-వధూప్రవేశః - నూతనవధూగృహప్రవేశము కార్యః-చేయఁదగినదియనుట॥ ... ... ✻

శ్లో॥ వివాహమారభ్య వధూప్రవేశో యుగ్మేదినే షోడశవాసరాంతే। తదూర్ధ్వమబ్దే యుజి పంచమే వా శస్తస్తదూర్ధ్వం విషమేన మే వా॥ టీ॥ వివాహమారభ్య - వివాహమైనదినము మొదలుకొని-షోడశవాసరాంతే- పదియారు దినంబులలోపల-యుగ్మే దినే- సరిదినమునందు - వధూప్రవేశః నూతనవధూప్రవేశము-కార్యః - చేయఁదగినది-తదూర్ధ్వం - ఆపదియారుదినంబులతిక్రమించినపిమ్మట - అబ్దే యుజి-సమ సంవత్సరమునందైనను - పంచమే వా-బేసియైనప్పటికి నైదవసంవత్సరమునందైనను చేయఁదగినది-తదూర్ధ్వం-ఐదవసంవత్సరంబులున్న - గడచినపిమ్మట-విషమేవ మే వా - బేసిసంవత్సరమునందైనను-సరిసంవత్సరమునందైనను- వధూప్రవేశః - వివాహంబైనకన్యక కొత్తగా నత్తవారింటికి రావడము-శస్తః-ప్రశస్తంబైనదియనుట॥ ... ✻

శ్లో॥ వధూప్రవేశం ప్రథమే చ వర్షే తృతీయ్యాం వర్షేపి శుభం వదంతి। ద్వితీయే ... తీయేప్యథవా చతుర్థే వధూప్రవేశస్త్వథ భర్తృనాశః॥ టీ॥ ప్రథమే చ వర్షే-వివాహమైన మొదటిసంవత్సరమునందును-తృతీయవర్షేపి మూడవసంవత్సర

గముగంటూను - వధూప్రవేశము - నూతనవధూప్రవేశమును - ఉక్తం - మంగళ
మునుగా - వదంతి - కొందరు మునులు చెప్పుచున్నారు - అద - పిమ్మట - సర్వేష్వపి
యేషి - రెండవసంవత్సరమునందు ... అబ్దాత్ పరం - అయుగ్మాబ్దే - బేసి సంవత్సరమునం
దు - లవసంవత్సరమునందును - వధూప్రవేశః - నవీనగృహంగృహప్రవేశము - భ
ర్తృనాశకః - పతివినాశకరంబని తెలియవలయును॥ ... ...*

ప్రవేశత్రైవిధ్యం.

శ్లో॥ వధూప్రవేశస్సదనప్రవేశో నృపప్రవేశో దినిశిప్రశస్తః। దివాచ
రాత్రౌచ గృహప్రవేశః శుభోదకర్తుశ్శుభకార్యసిద్ధ్యై॥ టీ॥ వధూప్రవేశః - నూ
తనవధూప్రవేశము గృహప్రవేశము - దివా - పగటియందు - సుప్రశస్తః - ప్రసిద్ధంబు
గాదు - నృపప్రవేశః - రాజగృహప్రవేశము - నిశి - రాత్రియందు - సుప్రశస్తః - ప్ర
సిద్ధంబైనది గాదు - గృహప్రవేశః - నూతనగృహప్రవేశము - దివా - పగటియందు
ను - రాత్రౌ చ - రాత్రికాలమునందును కర్తుః గృహయజమానునికి - శుభకార్య
సిద్ధిం మంగళకరములైన కార్యముల యొక్క సిద్ధిని - కరోతి - చేయుచుండును అట॥

వధూప్రవేశనక్షత్రవారాదయః.

శ్లో॥ సింహోదయంశ్రవణమూత్తరాదికేషు ప్రోష్ఠపదాశ్విసీశక్రాహ
సరోరవాయువారుణహస్తత్వాష్ట్రేమూలే స్తే। సంఖ్యాజాలిగతే తేవాఖరక
రే ప్రోష్ఠపదమేభార్గవే జీవే ... వాదినే సవధూసద్మప్రవేశశ్శుభః
టీ॥ సింహోదయే - సూర్యత్తరాదిలగురు ప్రోష్ఠపద రాధాశ్వినీశక్రాహోస్త్రాగ
వాయువారుణహస్తత్వాష్ట్రే - మృగశిరాదనిష్ఠా త్రయో ... ఉత్తరా
భాద్రా పునర్వసుపుష్య - రోహిణ్యనురాధాశ్వని జ్యేష్ఠా ... త్వాష్ట్ర తీక్ష్ణభి
షక్ శ్రవణచిత్రానక్షత్రంబులయందును - శస్తే - ప్రశస్తతిథులయందును -
ఖరకరే - సూర్యుడు - పంచాజాలిగతే సతి - కుంభమేషవృశ్చికరాసులయందుం
డియుండగా - తథా - అట్లే - భార్గవే - శుక్రుడును జీవే - బృహస్పతియును -
ప్రోష్ఠపదాసే సతి - పొందబడిన ఉదయముగలవాడగుచుండగాను - నవ
వధూసద్మప్రవేశః - నూతనవధూగృహప్రవేశము శుభః - శుభకరంబునట॥

శ్లో॥ పౌష్ణేభయోస్సహరౌ త్రిసు శ్రేష్ఠాని తీర్థమవస్థేన ... రుక్ష్మార్షే।
నవోఢాశీఘ్ర యానకరోతిమందిర ప్రవేశమేతంమున వారాపదంతి॥ టీ॥ పౌష్ణే ప
ఠ్యమానసమునందును - అధిక మాసే చ - అధిక మాసమునందును - హరౌ ప్రసుప్తే
తెప గ్రహాసేనానికు త్ర ... [illegible]

[illegible]సంవత్సరమునందైనను-శుభకర్మాణి- శుభశుక్రమాద్య[illegible]నందు ను-
[illegible]-నూతనవివాహితవధువు-[illegible]
శము - నకరోతి - చేయకూడదు - ఏవం - ఈ ప్రకారము- మునయః-ముని
వరులు - వదంతి - చెప్పుచున్నారు - అధికమాసమునందు శుభకార్యములు మాని
నననుట॥ ... ... *

[illegible]

శ్లో॥ అసంక్రాంతమాసోధిమాసస్స్ఫుటస్స్యాత్ ద్విసంక్రాంతిమాసః క్షయాఖ్యః కదాచిత్ । క్షయః కార్తికాదిత్రయే నాన్యతస్స్యాత్ తదా వర్షమధ్యేధిమాసద్వయం చ ॥ టీ॥ అసంక్రాంతమాసః- సూర్యసంక్రమణము లేకయుండు మాసము-అధిమాసః- అధికమాసంబని-స్ఫుటః-స్పష్టంబైనది - స్యాత్- అగుచున్నది-ద్విసంక్రాంతిమాసః- రెండుసూర్యసంక్రమణములు గలిగిన మాసంబు-క్షయాఖ్యః - క్షయమాసంబను నామము గలదై - కదాచిత్ - ఒకానొకప్పుడు సంభవించును-క్షయః- అట్టి క్షయమాసంబు-కార్తికాత్రయే-కార్తికమార్గశీర్షపుష్యమాసంబుల మూటియందునే-స్యాత్ - అగుచుండును - అన్యతః-మరియొకమాసమునందు - నస్యాత్ - కాకపోవుచున్నది- తదా - ఆక్షయమాసము సంభవించినప్పుడు- వర్షమధ్యే - సంవత్సరములోన-అధిమాసద్వయం చ- అధికమాసద్వయమున్ను సంభవించుచున్నదియని యెరుంగవలయుననుట॥ ... ... *

శ్లో॥ క్షయమాసోయదా జాతస్సంసర్పాఖ్యద్వయం తదా భవేత్ । సంసర్పః పూర్వమాసస్స్యాదధిమాసః పరస్స్మృతః॥ టీ॥ యదా-ఏసంవత్సరమునందు-క్షయమాసః-క్షయమాసము- జాతః- పుట్టునో - తథా - ఆసంవత్సరమునందు - సంసర్పాఖ్యద్వయం - సంసర్పంబను పేరుగలదియధికమాసద్వయము-భవేత్ - అగుచున్నది తథా - ఆయధిమాసద్వయము సంభవించునపుడు-పూర్వమాసః-పూర్వమాసము-సంసర్పః - సంసర్పంబను నామము గలది-స్యాత్-అగును-పరః-అనంతరమాసము- అధిమాసః- అధికమాసంబని-స్మృతః-స్మరింపబడుననుట॥ ... ...*

శ్లో॥ గర్భే వార్ధుషికే భృత్యే శ్రాద్ధకర్మణి మాసికే। సపిండీకరణే నిత్యే నాధిమాసం వివర్జయేత్ ॥ టీ॥ స్త్రీగర్భవిషయమైన కార్యములు-గర్భే-వార్ధుషికే-
[illegible]

షయమునందును- శ్రాద్ధకర్మణి - ఆబ్దికమునందునను- మాసికే- మాసికమునందును- సపిండీకరణే- సపిండీకరణమునందును మానిత్యే - నిత్యశ్రాద్ధమునందును. అధిమాసం - అధికమాసమును- నవివర్జయేత్ - విడిచిపెట్టంగూడదనంగా నీ శ్రాద్ధాదికార్యములను మలమాసమునందు విడిచిపెట్టకయావశ్యకముగాఁ జేయవలయుననితాత్పర్యము॥ ... ... *

కించ,

శ్లో॥ చంద్రసూర్యగ్రహస్నానశ్రాద్ధదానజపాదికమ్। కార్యంస్యాన్మలమాసేపినిత్యనైమిత్తికంయథా॥ టీ॥ మలమాసేపి - అధికమాసమునందును- నిత్యనైమిత్తికంయథా- నిత్యనైమిత్తికంబులైన శ్రాద్ధహోమాదికార్యంబులంబలె- చంద్రసూర్యగ్రహస్నానశ్రాద్ధదానజపాదికం - సూర్యచంద్రగ్రహణప్రయుక్తంబులగు స్నానహిరణ్యశ్రాద్ధదానజపంబులు మొదలైనది కార్యం- చేయదగినది- స్యాత్ - అగుచున్నదియనుట॥ ... ... *

శ్లో॥ వాపీకూపతటాకాదిప్రతిష్ఠాయజ్ఞకర్మణి। గృహప్రవేశహోమాదినానాక్రతుమహోత్సవాః ॥ తీర్థయాత్రోత్సవాదీః మహాదానవ్రతానిచ। మాసప్రాధాన్యకంకర్మ కామ్యకర్మచ- నకుర్యాన్మలమాసేపిగురౌశుక్రేథవాస్తగే॥ టీ॥ మలమాసేపి- మలమాసమునందు- గురౌ- గురుండైనను- శుక్రేవా- శుక్రుండైనను - అస్తగేసతి - అస్తంగతుండగుచుండగా- వాపీకూపతటాకాదిప్రతిష్ఠాయజ్ఞకర్మణి- బావులు- నూతులు - చెరువులు మొదలైన- ఖాతకర్మమొకటి- ప్రతిష్ఠయాగకర్మంబులను - గృహప్రవేశహోమాదినానాక్రతుమహోత్సవాః- నూతనగృహప్రవేశము హోమము మొదలగు నానావిధంబులైన యాగంబులను - మహోత్సవంబులను తీర్థయాత్రోత్సవాదీని- పుణ్యతీర్థయాత్రలు సేవించుటయు - దేవోత్సవము మొదలైనవానిని- మహాదానవ్రతానిచ- భూదానాదిమహాదానంబులను - వ్రతంబులను- మాసప్రాధాన్యకంకర్మ - మాసప్రయుక్తంబైనకర్మను- తథా కామ్యకర్మచ- కామనచేతఁజేయఁగర్మంబులనున్ను - ముక్త్వా - విడిచిపెట్టి- నకుర్యాత్ - చేయఁగూడదనఁగా నధికమాసమునందు వాపీకూపతటాకప్రతిష్ఠాదికర్మంబులు సేయధర్మంబులుగావనితాత్పర్యము॥ . ... *

స్త్రీణాం మాసవిషయః.

శ్లో॥ అనేకచయాస్త్రీచంద్రేభః శీఘ్రతపస్వినః ద్వాసుప్రథమరజోదర్శ

నతశ్శుభాశుభంభవేద్వనితానామ్॥ టీ॥ చంద్రే- చంద్రుండు- అనుపచయ
స్థేసతి-రజోలగ్నంబునకుపచయ స్థానంబులందుండక పోవుచుండగాను
న్ను- ధరణీసుతవీక్షణాద్వాపి-రజోముహూర్తంబునకంగారక వీక్షణముగ
లుగుటవలననున్ను - వనితానాం-స్త్రీలకు-ప్రథమార్తజోదర్శనతః- ప్రథమర
జోదర్శనకాలమునందు-శుభాశుభం-శుభమున్ను అశుభమున్ను- భవతి-అ
గుచున్నదియనుట॥ .. .. ❀

దిక్ఫలమ్.

శ్లో॥ శైలచంద్రాష్టజలధిరసాక్షీనవదిక్క్రమాత్ - ప్రాగాదిస్యా
త్ప్రజాసంఖ్యా బాలికాప్రథమార్తవే॥ టీ॥ బాలికాప్రథమార్తవే-కన్యక
లకుప్రథమరజోదర్శనమునందు- ప్రాగాది-తూర్పుదిక్కు మొదలుకొని-క్ర
మాత్ - క్రమముగాను- ప్రజాసంఖ్యా-పుంసంతానసంఖ్య-శైలచంద్రా
ష్టజలధిరసాక్షీనవదిక్ - ఏడొకటియెనిమిది నాలుగారు రెండు తొమ్మిదిపదు
లుగలది-స్యాత్ - అగుచున్నదియనుట॥ ... ... ❀

ఆర్తవవస్త్రనిర్ణయః.

శ్లో॥ మేషసింహవృషాః పాదానాముదయేధవళాంబరా । అలికర్క
టనక్రాణాముదయేమలినాంబరా । ఘటయుగ్మాంగనాతౌలిలగ్నే రక్తయు
తాంబరా। పృచ్ఛకాలే భవత్యేవం బాలికాప్రథమార్తవే॥ టీ॥ ప్రథమార్త
వే- ప్రథమరజోదర్శనమునందలి - పృచ్ఛకాలే - ప్రశ్నచేసిన కాలము
నందు- బాలికా - కన్యక - మేషసింహవృషపాదానాముదయే-మేష
సింహవృషభ ధనుర్లగ్నములయందు - ధవళాంబరా - తెల్లనివస్త్రము
గలిగినది- అలికర్కటనక్రాణాముదయే - వృశ్చికకటకమకరరాసులయందు-
మలినాంబరా-మాసినబట్టగట్టుకొనినది-ఘటయుగ్మాంగనాతౌలిలగ్నే - కుం
భమిథునకన్యాతులాలగ్నములయందు - రక్తయుతాంబరా- ఎఱ్ఱనివస్త్రము
ధరించినది- ఏవం- ఈచెప్పినప్రకారము-భవతి- అగుచున్నదియనుట॥..... ❀

ఆర్తవకాలేధృతవస్త్రఫలమ్.

శ్లో॥ సుభగాశ్వేతవస్త్రాస్యాద్దృఢవస్త్రాపతివ్రతా క్షౌమవస్త్రాక్షి
తీశాస్యాన్నవవస్త్రాశుభాన్వితా - దుర్భగాజీర్ణవస్త్రాస్యాద్రోగిణీరక్త
ధారిణీ-నీలాంబరధరా నారీవిధవాపుష్పిణీ భవేత్ - మలినాంబరసంవీతా
దరిద్రాస్యాద్రజస్వలా-ధృతవస్త్రఫలంసమ్యగ్గదితంమునిపుంగవైః॥ టీ॥

శ్వేతవస్త్రా - తెల్లనిబట్టగట్టుకొనినరజస్వలరాలైనచున్నది- సుభగా - సౌభాగ్య
వతియగును-దృఢవస్త్రా- గట్టిబట్టగట్టుకొనినది- పతివ్రతా-పాతివ్రత్యముగ
లదియగును-స్యాత్ - అగుచున్నది-క్షౌమవస్త్రా - దుకూలవస్త్రధారిణియైపు
ష్పించినపడతుక-ఈశా- పట్టపురాణియగును-నవవస్త్రా- నూతనవస్త్రము
ముధరించినది-శుభాన్వితా- శుభసంపన్నురాలగును స్యాత్ - అగుచున్నది జీ
ర్ణవస్త్రా- శిథిలవసనముగట్టుకొనినది-దుర్భగా-దౌర్భాగ్యవంతురాలగును-
రక్తధారిణీ - ఎఱ్ఱనిపుట్టముగట్టుకొనిన-రోగిణీ-వ్యాధిగ్రస్తురాలగును-స్యాత్
అగుచున్నది - నీలాంబరధరా- నల్లనివస్త్రముధరించినదైన - పుష్పిణీ-పు
ష్పించిన-నారీ-స్త్రీ - విధవా-విధవరికమునుబొందినది-భవేత్ - అగుచున్న
ది-మలినాంబరసంవీతా- మాసినవస్త్రముగట్టుకొనినదియై - రజస్వలా-ర
జోవంతురాలైనస్యక-దరిద్రా - దారిద్ర్యమునుబొందినది-స్యాత్ అగుచు
న్నది-మునిపుంగవైః-ఋషిశ్రేష్ఠులచేత-వస్త్రవస్త్రఫలం-గట్టిబట్టయొక్క
ఫలము-సమ్యక్- లెస్సగా-గదితం- చెప్పంబడినదియనుట॥ ... ...*

రజోబిందుఫలమ్

శ్లో॥ ఇంద్రేగుణోగ్నౌయమ ఏవవార్ధిరన్యేవృషే వాయుదిశిద్విసంఖ్యాః। కుబేర ఈశేశశిబిందురేకోప వస్త్రేషు సక్తోనవపుష్పవత్యాః॥ టీ॥
ఇంద్రే - తూర్పుదిక్కునను- అగ్నౌ-ఆగ్నేయమూలయందును-గుణః-మూ
డుబిందువులును-యమదేవ-దక్షిణదిక్కునయందును- అన్యే - నైఋతిమూ
లయందును-వార్ధిః-నాలుగుబిందువులును-వృషే-పశ్చిమదిక్కునందును-వా
యుదిశి-వాయవ్యమూలయందును - ద్విసంఖ్యాః - రెండుబిందువులున్ను-
కుబేరఈశే- ఉత్తరేశాన్యదిక్కులయందు-శశిబిందురేకః- ఒకబిందువును-
నవపుష్పవత్యాః - నూతనముగారజోవతియైనస్త్రీయొక్క - వస్త్రేషు- క
ట్టుపుట్టములయందు-సక్తః దూరుకొనినవి- యసంగాదైవజ్ఞులుచెప్పుచుండని
యొక్కదిక్కునుబట్టి ప్రాగాదిక్రమముగా మూడునాలుగురెండొకటిర
జోబిందువులుపడినవియనిచెప్పంబడినదనుట॥ ... . *

శ్లో॥ ప్రాప్నోతిబిందునైకేనసౌభాగ్యంచద్విబిందునా। భోగస్త్రిభిర్బిం
దునారోగోదారిద్ర్యంబహుబిందునా॥ టీ॥ రజస్వలా-రజోవతియైనస్త్రీ-ఏకే
నబిందునా - ఒకబిందువుచేత- సౌభాగ్యంచ - ఐశ్వర్యమును - ప్రాప్నో
తి-పొందుచున్నది-ద్విబిందునా-రెండుబిందువులచేత-భోగము- ప్ర

బిందుస్సం-మూడుబిందువులచేత-రోగః-వ్యాధియును-బహుబిందునా-నాలుగు మొదలైనయనేకబిందువులచేత - దారిద్ర్యం- పేదరికమును - గలుగుచున్నదియనుట॥ ... ... *

కాలఫలమ్.

శ్లో॥ పుష్పవత్యాశ్శుభం ప్రాతః పూర్వాహ్ణేతీర్థగామినీ మధ్యాహ్నే సుతసౌభాగ్యాచాపరాహ్ణేతుజారిణీ - సాయాహ్నే బహుపత్నీస్యాత్సంధ్యయోర్వేశ్యతాంవ్రజేత్ -పూర్వరాత్రే చిరాయుస్స్యాన్నిశీథేవిధవాభవేత్ -నిశాంతేసుఖహీనాస్స్యాద్దుర్భగాసర్వసంధిషు ॥టీ॥ ప్రాతః - ఉదయకాలమునందు-పుష్పవత్యా -రజస్వలయైన స్త్రీకి-శుభం-మంగళము-పూర్వాహ్ణే - అహ్నః - పూర్వభాగమునందు - తీర్థగామినీ-దివ్యక్షేత్రములు- సేవించునది-మధ్యాహ్నే- మధ్యాహ్నకాలమునందు-సుతసౌభాగ్యా - పుత్రధనముగలిగినది-అపరాహ్ణేతు-పగటియుత్తరభాగమునందైతే-జారిణీ-వ్యభిచరించునది-సాయాహ్నే-సాయంకాలంబున-బహుపత్నీ-అనేకమందిపెనిమిటులుగలిగినది-స్యాత్ - అగును - సంధ్యయోః - సాయంప్రాతస్సంధ్యలయందు - వేశ్యతాం-వెలయాలితనమును - వ్రజేత్ -పొందును - పూర్వరాత్రే పూర్వరాత్రియందు - చిరాయుః-మిక్కిలి ఆయుస్సుగలది - స్యాత్ - అవును-నిశీథే - అర్ధరాత్రమునందు-విధవా - వైధవ్యమునుబొందునది - భవేత్ - అగును - నిశాంతే - ఉషఃకాలమునందు-సుఖహీనా -సౌఖ్యములేనిదియును-సర్వసంధిషు - ఈచెప్పంబడినసంధికాలములయందును-దుర్భగా-దౌర్భాగ్యముగలదియు - స్యాత్-అవునుట॥ ... ... *

తిథిఫలాని.

శ్లో॥ సంతానహీనాప్రతిపద్దినేచ ద్వితీయకేస్వల్పసుఖాతృతీయే సమస్తసౌభాగ్యవతీచతుర్థ్యాంపాపాలయాభోగవివర్జితాచ ॥టీ॥ ప్రతిపద్దినేచ పాడ్యమినాడుదయించినకన్య- సంతానహీనా-సంతానములేనిదియు-ద్వితీయే-విదియయందైనను - అల్పసుఖా-స్వల్పసౌఖ్యముగలది - తృతీయే - తదియయందు - సమస్తసౌభాగ్యవతీ - సకలైశ్వర్యములుగలిగినదియును - చతుర్థ్యాం- చవితినాడు-పాపాలయా-పాపంబులకుస్థానభూతురాలును-భోగవివర్జితా- భోగములేనిదియునుభవేతు - అగునుట॥ ... ... *

[illegible] సహితా [illegible] ష్ఠ్యాం [illegible] మిణీస

ప్తమ్యాం ధనధాన్యభూషణయుతా శౌర్యాన్వితా హ్యష్టమే - దుఃఖార్తా నవమే దినే హ్ని దశమే సౌభాగ్యయుక్తా వరా శుద్ధా రుద్రదినే తథార్కదివసే స్యాద్దూషిణీ సర్వదా ॥ టీ ॥ పంచమ్యాం పంచమియందును - బహుపుత్రభోగసహితా - అనేకపుత్రికాపుత్రులును - భోగములును గలిగినదియు - షష్ఠ్యాంతు షష్ఠియందైతే - దుర్భాషిణీ - దుష్టవాక్యములు బలుకునదియును - సప్తమ్యామ్ సప్తమితిథియందు - ధనధాన్యాభరణంబులతోడ గూడినదియు - అష్టమే - అష్టమినాడు - శౌర్యాన్వితా మిక్కిలి శూరురాలును - నవమే దినే - నవమియందు - దుఃఖార్తా దుఃఖముచేత - పీడింపఁబడునదియును - దశమే హ్ని - దశమియందు - సౌభాగ్యయుక్తా - సౌభాగ్యవతియును - వరా శ్రేష్ఠురాలును - రుద్రదినే - ఏకాదశినాడు - శుద్ధా - శుచిర్భూతురాలును - తథా - ఆప్రకారము - అర్కదివసే ద్వాదశియందు - సర్వదా - ఎల్లప్పుడును - దూషిణీ - పరులదూషించునదియు - స్యాత్ - అగుచునుండునని యెఱుంగవలయు ననుట ॥ ... ... *

శ్లో ॥ త్రయోదశ్యాంతు సంతుష్టా భూతాయాం పాపినీ భవేత్ - పూర్ణిమాయాంతు సంపుష్టా చామాయామల్పభోగినీ ॥ టీ ॥ త్రయోదశ్యాం - త్రయోదశియందు - సంతుష్టా - సంతోషవతియును - భూతాయాం - చతుర్దశియందు - పాపినీ - పాపాత్మురాలును - పూర్ణిమాయాంతు - పున్నమయందైతే - సంపుష్టా - బలిసినదియును - అమాయాం - అమావాస్యయందును - అల్పభోగినీ - స్వల్పభోగములుగలదియు భవేత్ అగుచుండుననుట ॥ ... *

వారఫలం.

కాశ్యపే.

శ్లో ॥ రోగిణీ రవివారే చ సోమవారే పతివ్రతా । దుఃఖితా భౌమవారే తు బుధే సౌభాగ్యసంయుతా । శ్రీసంయుతా గురోర్వారే పతిభక్తిర్భృగోర్దినే । మలినా మందవారే తు రాత్రావపి తథైవ చ ॥ టీ ॥ రవివారే చ - భానువారమునందు - బుష్పించినపడతుక - రోగిణీ - వ్యాధిపీడితురాలును - సోమవారే - ఇందువాసరమునందు - పతివ్రతా - పతివ్రతయును - భౌమవారే తు - భుజవారమునందైతే - దుఃఖితా - దుఃఖవంతురాలును - బుధే - బుధవారమునాడు - సౌభాగ్యసంయుతా - సౌభాగ్యవతియును - గురోర్వారే - గురువారమునందు - శ్రీసంయుతా సంపన్నురాలును భృగోర్దినే - శుక్రవారమునందు - పతిభక్తిః - పెనిమిటియందత్యంతభక్తిగలదియును - మందవారే తు - శనివారమందైతే మలినా - కలుష

స్వభావముగలదియు-తథైవ- ఆప్రకారమే- రాత్రావపి-రాత్రియందును- మలినా-మలినాత్మురాలగుననని తెలియవలయుననుట॥ ... ... *

శుభనక్షత్రాణి.

శ్లో॥ కరాదిపంచోత్తరమూల పూషవిష్ణుత్రయాశ్వీజ్యవిధీందుభేషు। ఆద్యంరజస్సౌఖ్యసుతాయురర్థంసౌభాగ్యవృద్ధింకురుతేంగనానామ్ ॥ టీ ॥ కరాదిపంచోత్తరమూలపూషవిష్ణుత్రయాశ్వీజ్యవిధీందుభేషు కరాదిపంచ- హస్తచిత్తస్వాతీవిశాఖానూరాధలయందును - ఉత్తర- ఉత్తర ఉత్తరాషాఢోత్తరాభాద్రలయందును- మూల- మూలయందును- పూష- రేవతియందును-విష్ణుత్రయ- శ్రవణధనిష్ఠాశతభిషములయందును- అశ్వి - అశ్వనియందును - ఇజ్య - పుష్యమియందును - విధి- రోహిణియందును - ఇందుభేష- మృగశీర్షయందును - ఆద్యం- మొదటిదైన-రజః-ఆర్తవము - అంగనానాం స్త్రీలకు సౌఖ్యసుతాయురర్థం-సౌఖ్య - సౌఖ్యమును- సుత- కుమారులను- ఆయుః- ఆయుష్యమును- అర్థం-ధనంబును- సౌభాగ్యసిద్ధిం-సుభగత్వసిద్ధిని- కురుతే- సేయుచున్నదియనుట॥ ... ... *

దుష్టనక్షత్రాణి.

శ్లో॥ పూర్వాత్రయేయామ్యభుజంగధిష్ణ్యే తాంబూలతైలంకుసుమంహరిద్రాం। తద్భర్తృసందర్శనమేవవర్జ్యం తాత్కాలికంశాంతి విధింప్రకుర్యాత్।రౌద్రేమఘశోకయుతా దితేర్భేసాబంధకీంద్రేప్యనపేదరిద్రా॥ టీ॥ పూర్వత్రయే- పుబ్బపూర్వాషాఢా పూర్వాభాద్రలయందును - యామ్యభుజంగధిష్ణ్యే - భరణ్యాశ్లేషానక్షత్రములయందును - రజస్వలయైన స్త్రీచేత తాంబూలతైలం-తాంబూల-తాంబూలచర్వణమును- తైలం- తైలాభ్యంజనమును-కుసుమం పువ్వుధారణమును-హరిద్రాం - పసుపుపూయడమును తద్భర్తృసందర్శనమేవ-పెనిమిటినిజూచుటయును-వర్జ్యం పరిత్యజింపదగినది - ఇదియునుంగాక- తాత్కాలికం - ఆరజోదర్శనకాలోచితంబైన- శాంతివిధిం-శాంతికర్మవిధానమును - ప్రకుర్యాత్ -చేయవలసినది-రౌద్రే- ఆర్ద్రానక్షత్రమునందును-మఖే- మఖానక్షత్రమునందును - రజోవతియైన స్త్రీ-శోకయుతా- దుఃఖవతియగును - అదితేర్భే- పునర్వసునక్షత్రమునందు- ఇంద్రేపిచ-జ్యేష్ఠయందును- ఆసమర్తయాడిన కన్యక-బంధకీ- వ్యభిచా

రిణియగును - అరలే-కృత్తికానక్షత్రంబునందు - దరిద్రా-దారిద్ర్యముగల
దియగుచున్నదియనట॥ ... ...*

శ్లో॥ కృత్తికాదిత్యరౌద్రేపిమఖాజ్యేష్ఠేరజస్వలా। ఆదిపాదేశుభంప్రో
క్తంసాకన్యామంగళప్రదా॥ ద్విపాదేచేద్రజోదృష్టం పంచవింశతిభోజనం-
త్రిపాదేవచతుష్పాదేశాంతింకుర్యాద్యథావిధి॥ టీ॥ కృత్తికాదిత్యరౌద్రేపి-
కృత్తికాపునర్వస్వార్ద్రానక్షత్రములయందును - మఖాజ్యేష్ఠే - మఖాజ్యే
ష్ఠానక్షత్రంబులయందును-ఆదిపాదే- ప్రథమపాదమందు-రజస్వలాచేత్-
రజోవతియైనట్లైతే-శుభం-మంగళంబని- ప్రోక్తం-పలుకఁబడినది-సాకన్యా-
ఆచిన్నది-మంగళప్రదా- శుభకరురాలగును-ద్విపాదే- రెండవపాదమునం
దు-రజః- ఆర్తవము-దృష్టంచేత్ - చూడంబడినట్లైతే - పంచవింశతిభోజనం-
తచ్ఛాంతినిమిత్తముగా నిరువదియైదుగురికి భోజనంబుషడ్రసోపేతంబు
గాఁబెటవలసినది-త్రిపాదేచ - మూడవచరణమునందున-చతుష్పాదే- నాల
వపాదమునందును-యథావిధి - విధ్యుక్తప్రకారముగా- శాంతిం-శాంతిని-
కుర్యాత్ -చేయవలయుననుట॥ ... ...*

శుభనక్షత్రఫలాని.

గ్రంథాంతరే,

శ్లో॥ధనిష్ఠావిష్ణుమూలాసునార్యాస్స్యాత్సుతపంచకం। మృగోత్తరక
రత్వాష్ట్రశతతారాసుదైదశ-ద్విదైవస్వాతిమూలాశ్వీమైత్రేషుచసుతాష్ట
కం। ప్రాజాపత్యేసుతాస్సప్తచాంత్యేచనవకంభవేత్॥ టీ॥ ధనిష్ఠావిష్ణుమూ
లాసు-ధనిష్ఠాశ్రవణమూలానక్షత్రంబులయందును-రజస్వలయైన-నార్యాః
ఆడదానికి - సుతపంచకం-పుత్రపంచకము-స్యాత్తు - అగును - మృగోత్తరకర
త్వాష్ట్రశతతారాసు-మృగశిరోత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలయందును-
దశ-పుత్రదశకమును-ద్విదైవస్వాతిమూలాశ్వీమైత్రేషుచ - విశాఖస్వా
తిమూలాశ్వినూరాధలయందు - సుతాష్టకం-కుమారాష్టకమును ప్రాజా
పత్యే-రోహిణీయందు-సుతాస్సప్త- పుత్రసప్తకమున్ను - అంత్యేచ - రేవ
తియందు- నవకం- పుత్రనవకమున్ను - భవేత్తు - అగుచున్నదియనంగానా
యానక్షత్రములయందునయ్యైకుమారులుగలుగుదురనితాత్పర్యంబనుట॥

దుష్టనక్షత్రఫలం.

శ్లో॥పూర్వత్రయేదరిద్రాస్యాత్కృత్తికాయాంతుదుర్భగా। ఆర్ద్రా

యాం పుత్రనాశస్స్యాద్భరణ్యాం స్వామృతిర్భవేత్ । మఖాయాం భర్తృనాశ
స్స్యాత్సార్పే చాండాలగామినీ । దరిద్రిణీచ జ్యేష్ఠాయాం రతిహీనా చ జాయ
తే ॥ టీ॥ పూర్వత్రయే-పుబ్బ పూర్వాషాఢ పూర్వాభాద్రలయందు - రజస్వ
లయైనపక్షము-దరిద్రా -ధనహీనురాలు-స్యాత్ -అగును-కృత్తికాయాం-కృత్తి
కానక్షత్రమునందు-మధ్యగా-దౌర్భాగ్యవతియగును. ఆర్ద్రాయాం-ఆర్ద్రాన
క్షత్రమందు-పుత్రనాశః-పుత్రసంతానంబు లేకపోవుట-స్యాత్ - అగును- భ
రణ్యాం- భరణీనక్షత్రమునందు- స్వామృతిః-రజస్వలయైన స్త్రీ మరణంబు- భ
వేతు- అగును- మఖాయాం-మఖానక్షత్రమునందు-భర్తృనాశః- పతివియో
గము-స్యాతు-అగుచున్నది-సార్పే - ఆశ్రేషానక్షత్రమునందు - చాండాల
గామినీ-చండాలపురుషులతో విహరించునదియును- జ్యేష్ఠాయాం - జ్యేష్ఠా
నక్షత్రమునందు-దరిద్రిణీచ - పేదరికముగలిగినదియును-రతిహీనా చ-సురత
విహీనురాలును-జాయతే-అగుచున్నదియనుట॥ .. .. *

శ్లో॥ పూర్వత్రయే భుజంగర్క్షే యామ్యర్క్షే చ రజస్వలా । ప్రథమాంశే పతిఘ్నీ స్యా
ద్ద్వితీయే మృతపుత్రకా । తృతీయే తు దరిద్రా స్యాచ్చతుర్థే త్వశుభావహా ॥ టీ॥
పూర్వత్రయే - పుబ్బ పూర్వాషాఢ పూర్వాభాద్రలయందును- భుజంగర్క్షే
ఆశ్రేషానక్షత్రమునందు-యామ్యర్క్షే చ- భరణీనక్షత్రమునందును - ప్రథ
మాంశే- మొదటిపాదమునందును-రజస్వలా-రజోవతియైతే-పతిఘ్నీ- మగ
నిని జంపునదియును-ద్వితీయే - రెండవపాదమునందు-మృతపుత్రకా-చచ్చి
పోయెడు పుత్రసంతానముగలిగినదియును-స్యాతు- అగుచున్నది-తృతీయే తు-
మూడవపాదమందైతే-దరిద్రా -భాగ్యహీనురాలును-చతుర్థే తు-నాలవపా
దమందైతే- అశుభావహా-అమంగళకరురాలును- స్యాతు-అగుచుండుననుట॥

దుష్టతిథ్యాదయః.

శ్లో॥ అమారిక్తాష్టమీషష్ఠీద్వాదశీప్రతిపత్స్వపి । పరిఘస్య చ పూర్వార్ధే వ్య
తీపాతే చ వైధృతౌ । సంధ్యాసూపప్లవేవిష్ట్యామశుభం ప్రథమార్తవమ్ ॥ టీ॥ అ
మారిక్తాష్టమీషష్ఠీద్వాదశీప్రతిపత్స్వపి-అమా-అమావాస్యయందును-రిక్తా-
రిక్తతిథులయందును - అష్టమీ - ఉభయాష్టములయందును- షష్ఠీ - ఉభయ
షష్ఠులయందును- ద్వాదశీ- ఉభయద్వాదశులయందును- ప్రతిపత్స్వపి-ఉ
భయప్రతిపత్తులయందును-పరిఘస్య చ పూర్వార్ధే - పరిఘనామయోగము
యొక్క పూర్వభాగమునందును-వ్యతీపాతే చ-వ్యతీపాతనామయోగమం

డును-నైర్ఋతౌ-నైరృతినామయోగమునందును- సంధ్యాసు - సంధ్యాకాలములయందును - ఉపప్లవే- అశనిపాతము మొదలైనయుపద్రవకాలములయందును-విష్ట్యామ్-భద్రనామకరణంబునందును- ప్రథమార్తవం-స్త్రీకితొలుతటిసమర్త-అశుభమ్-శుభకరంబుగాదనుట॥ ... ...*

ఆర్తవలగ్న గ్రహఫలమ్.

శ్లో॥ కేంద్రత్రికోణాయధనస్థితాశ్చశుభాస్త్రిషష్ఠాయగతాశ్చపాపాః। శుభప్రదాస్స్యుః ప్రథమర్తుకాలేతథావిధిజ్ఞాజగురార్యవర్యాః॥ టీ॥ ప్రథమర్తుకాలే -స్త్రీలకుప్రథమరజోదర్శనకాలమందు - కేంద్రత్రికోణాయధనస్థితాః- కేంద్రకోణలాభస్థానంబులయందుండిన-శుభాశ్చ-సౌమ్యగ్రహములున్ను- త్రిషష్ఠాయగతాః-తృతీయషష్ఠలాభస్థానంబులనొందిన- పాపాశ్చ క్రూరగ్రహములును-శుభప్రదాః-శుభమునిచ్చునవి-స్యుః-అగుచున్నవి -తథా - ఆప్రకారము-విధిజ్ఞాః-దైవజ్ఞులైన- ఆర్యవర్యాః - పూజ్యులగుమునిసత్తములు-జగుః-పలికిరనుట॥ .... *

శ్లో॥ అష్టమస్థేనిశానాథేభర్తురైధనకారకం।చంద్రతారాబలయుతే రజఃపుత్రార్థసంపదః।లగ్నాద్వాజన్మలగ్నాద్వాభూమిజేవాథవావిధౌ।సత్పుత్రాప్రథమార్తౌస్యాత్కన్యాచోపచయేస్థితే॥ టీ॥ నిశానాథే-చంద్రుడు అష్టమస్థేసతి - అష్టమస్థానగతుండగుచుండగా- రజః - ఆర్తవము-భర్తురైధనకారకం-పతినాశనము జేయునది చంద్రతారాబలయుతే- చంద్రతారాబలసంపన్నంబులగునపుడు-రజః - ప్రథమార్తవము- పుత్రార్థసంపదః- పుత్రధనసంపత్తులను జేయునవి- లగ్నాద్వా- జోలగ్నమునుండైనను-జన్మలగ్నాద్వా-జననకాలలగ్నమువల్లనైనను- భూమిజేవా-అంగారకుడైనను- అథవా- అటుగాకపోతే-విధౌవా-చంద్రుండైనను - ఉపచయస్థితేపి- తృతీయషష్ఠదశమలాభస్థానంబులయందు నొనరియుండగా-ప్రథమార్తవే-తొలుతటిసమర్తయందు- కన్యాంసత్పుత్రా - సద్గుణసంపన్నులగు కొమాళ్లుగలదియగుననుట॥ ... ...*

ఆర్తవలగ్నశుభాశుభఫలమ్.

శ్లో॥ మేషేతువ్యభిచారిస్స్యాద్వృషభేసౌఖ్యవర్ధనమ్। మిథునేస్యాత్పుత్రవతీ కర్కటేచాటిజారిణీ । సింహేపుత్రవతీనారీ కన్యాయాం శ్రీమతీ భవేత్।భాగ్యయుక్తాతులాయాంచవృశ్చికేవ్యభిచారిణీ।వస్త్రరీధనుపూర్వే

స్యాద్ధనే చ పతివ్రతా। మకరే మానహీనా స్యాత్కుంభే ధనవతీ భవేత్। మీనే పుత్రవతీ చైవ ప్రథమార్తావిదంఫలం॥ టీ॥ మేషే-మేషలగ్నమునందైతే-వ్యభిచారం వ్యభిచారమున్ను-వృషభే-వృషభలగ్నమునందు-సౌఖ్యవర్ధనం సౌఖ్యాభివృద్ధియును-స్యాతు-అగును-మిథునే-మిథునలగ్నమునందు పుత్రవతీ-పుత్రసంతానవతియును-కర్కటే చ-కర్కటలగ్నమునందును-అన్యజారిణీ-మిక్కిలిజారసాంగత్యము గలిగినదియును-స్యాతు-అగుచున్నది-సింహే-సింహలగ్నమునందును-నారీ రజస్వలయైన స్త్రీ-పుత్రవతీ-పుత్రవంతురాలున్ను-కన్యాయాం-కన్యాలగ్నమునందు-శ్రీమతీ-సంపద్యుక్తురాలున్ను-భవేతు-అగుచున్నది-తులాయాం-తులాలగ్నమునందు-భాగ్యయుక్తా-భాగ్యవంతురాలున్ను-వృశ్చికే-వృశ్చికలగ్నమునందు-వ్యభిచారిణీ-వ్యభిచారముగలదియును-స్యాతు అగుచున్నది-ధనుఃపూర్వే-ధనుర్లగ్నముయొక్క పూర్వభాగమునందు-దుశ్చరీ-జారిణియును-అపరేతు-ధనుస్సుయొక్కయు పరభాగమునందైతే-పతివ్రతా-పాతివ్రత్యముగలిగినదియును-మకరే-మకరలగ్నమునందు-మానహీనా మానాభిమానములేనిదియును-స్యాతు-అగును-కుంభే-కుంభరాశియందు-ధనవతీ-ధనధాన్యసమృద్ధిగలిగినదియును-మీనే-మీనలగ్నమునందు-పుత్రవతీ పుత్రసంతానము గలదియును-భవేతు-అగుచున్నది-ప్రథమార్తవే-ప్రథమరజస్సునందు-ఇదంఫలం-ఈపూర్వోక్తప్రకారంబైనఫలంబుగలుగుననుట॥

గ్రంథాంతరే.

శ్లో॥ మేషేపిసింహేపిచకన్యకాయాం గ్రామస్యబాహ్యేప్రథమార్తవంస్యాత్। వృషేచగోష్ఠేధనుషిస్వగేహే గ్రామేఘటేన్యస్యగృహేంగనాయాః। మీనేమృగేకర్కటకేఘటేంబుతీరేన్యయుగ్మేతుదిగంబరాస్యాత్। వనేచమధ్యేపృథవృశ్చికేచగర్గాదయోహ్యేవమునీరయంతి॥ టీ॥ మేషే చ-మేషమందును-సింహేపి చ-సింహరాశియందును-కన్యాయాం-కన్యారాశియందును-గ్రామస్య-గ్రామమునకు-బాహ్యే-బయలున-ప్రథమార్తవం ప్రథమరజోదర్శనము-స్యాత్-అగుననిపృచ్ఛకునకుదైవజ్ఞుండు చెప్పవలసినది-వృషే చ-వృషభలగ్నమందు-గోష్ఠే-గోస్థానమందనియు-ధనుషి-ధనుర్లగ్నమునందు-స్వగేహే-తనయింటిలోననియు-ఘటే-తులయందు-అంగనాయాః-కన్యకకు-గ్రామే-స్వగ్రామమునందు-అన్యస్యగృహే-మరియొకనియింటిలోననియు-మీనే-మీనరాశియందును-మృగే-మకరమందును-

కర్కటకే-కటకరాశియందును- ఘటే కుంభరాశియందును - అంబుతీరే-జలసమీపంబునందనియు-నృయుగ్మేతు - మిథునమందైతే-రజస్వలయైనస్త్రీ దిగంబరా-దిసమొలగలది స్యాత్ - అగుననియు- అథ-పిమ్మట-వృశ్చికేవ-వృశ్చికరాశియందు-వనే వమధ్యే- అరణ్యమధ్యంబునందనియు-జెప్పవలయు ఏవం-యీప్రకారమే-గర్గాదయోపి - గర్గాదు మొదలగుమహామునులు ఉదీరయంతి-చెప్పుచున్నారనుట॥ ... ...*

రజోదర్శనస్థానఫలమ్.

శ్లో॥ గ్రామబాహ్యేపరగ్రామే సా స్త్రీస్యాద్వ్యభిచారిణీ। పతివ్రతాపశుస్థానే సుజీవా గృహమధ్యమే। గ్రామమధ్యే సువృద్ధిస్స్యాద్విధవా స్యాద్దిగంబరా। అన్యస్యగేహే దుశ్శీలా దీర్ఘాయుర్జలసన్నిధౌ। వనమధ్యేతు సౌభాగ్యధనధాన్యసమన్వితా॥ టీ॥ గ్రామబాహ్యే - గ్రామంబునకు బహిః ప్రదేశమునందును- పరగ్రామే-అన్యగ్రామమునందు- మయా - ఏకన్యక-రజస్వలా-రజోవతియగునో-సాస్త్రీ - ఆచిన్నది-వ్యభిచారిణీ- వ్యభిచారము కలది-స్యాత్ -అగును-పశుస్థానే-గొడ్లదొడ్డియందు-పతివ్రతా- పాతివ్రత్యము గలిగినదియు-గృహమధ్యమే-స్వకీయగృహాభ్యంతరమునందు-సుజీవా-సమీచీనంబైనజీవనంబు గలిగినదియును - గ్రామమధ్యే - స్వగ్రామమధ్యమునందు-సువృద్ధిః-మిక్కిలివృద్ధిచేతనొప్పుచుండునదియును- దిగంబరా- దిసమొలతోరజస్వలయైనసతి-విధవా-వైధవ్యమునుబొందునది-స్యాత్-అగుననియు - అన్యగేహే పరగృహమందు - దుశ్శీలా - దుష్టస్వభావముగలిగినదియనియు-జలసన్నిధౌ-జలసమీపంబున - దీర్ఘాయుః - దీర్ఘాయుష్మంతురాలనియు- వనమధ్యేతు - ఆరణ్యమధ్యంబునందైతే- సౌభాగ్యధనధాన్యసమన్వితా - ధనధాన్యైశ్వర్యముతోడ గూడి యుండునదియు నని చెప్పవలయుననుట॥ ....*

ఆర్తవనక్షత్రే గ్రహప్రయుక్తఫలమ్.

శ్లో॥ ప్రథమార్తవనక్షత్రే సమహీజే మృతప్రజా। జ్ఞశుక్రసహితే వంధ్యా నగురౌ స్యాత్తపస్వినీ। సాదిత్యేతు పతిఘ్నీ స్యాద్రాహుయుక్తేతు జారిణీ। శనౌ తిష్ఠతి చేద్దాసీ గ్రహహీనే సువాసినీ॥ టీ॥ ప్రథమార్తవనక్షత్రే - ప్రథమరజోనక్షత్రము-సమహీజే సతి - అంగారకసహితంబగుచుండగా- మృతప్రజా-చచ్చిపోయినసంతానముగలిగినదియు - జ్ఞశుక్రసహితే- బుధశుక్ర

సమేతంబగునక్షత్రమునందు-వంధ్యా - గొడ్డుబోతురాలును-సగురౌ - బృ
హస్పతియున్ననక్షత్రంబునందు - తపస్వినీ - తపోవంతురాలును - స్యాత్ -
అగుచున్నది-సాదిత్యే - సూర్యాధిష్ఠితంబైననక్షత్రంబునందైతే- పతిఘ్నీ-
పెనిమిటినిజంపునదియును-రాహుయుక్తేతు - రాహుసంయుక్తనక్షత్రం
బునందైతే-జారిణీ-జారులుగలిగినదియును-శనౌ-శనైశ్చరుండు-స్థితిచేత్ -
ఆవర్తనక్షత్రమునందుండినట్టులాయనా-దాసీ-దాస్యముసేయునదియు-గ్ర
హహీనే - గ్రహములేకయుండునక్షత్రమునందు-సువాసినీ- దీర్ఘసౌమం
గల్యముగలిగినదియు-స్యాత్ - అగుచుండుననుట॥ ... ... *

రజస్వలాచక్రమ్.

శ్లో॥ రజస్వలాయాంకన్యాయాందిక్చక్రేభానివిన్యసేతు - ప్రాచ్యా
దిదిక్షుచత్వారి త్రీణిత్రీణి విదిక్షుచ॥ టీ॥ కన్యాయాం - కన్యక- రజస్వలా
యాంసత్యాం- రజోవతియగుచుండగా- దిక్చక్రే- దిగాకారంబుగాచక్రం
బు నేర్పఱచియుండవలె - ప్రాచ్యాదిదిక్షు- ప్రాగ్దక్షిణపశ్చిమోత్తరదిక్కు
లయందు-చత్వారి సూర్యుడున్ననక్షత్రము మొదలుకొనినాలుగేసినక్షత్ర
ములను-విదిక్షుచ - ఆగ్నేయాదిదిక్కులయందు - త్రీణిత్రీణి-మూడుమూ
డేసినక్షత్రంబులను-విన్యసేతు-న్యసించవలయుననగాలిఖించవలయుననుట॥

శ్లో॥భానుభాచ్చంద్రనక్షత్రపర్యంతంగణయేత్క్రమాత్ - ఆయుస్సం
పద్వైధవ్యపుత్రాన్దిక్షునిర్దిశేత్ -విదిక్షుక్షతరోగార్తిమరణానివదేత్క్ర
మాతు॥టీక॥భానుభాతు-సూర్యుడున్ననక్షత్రము మొదలుకొని - చంద్రనక్ష
త్రపర్యంతం-చంద్రాధిష్ఠితనిత్యనక్షత్రపర్యంతమున్ను-క్రమాతు-వరుసగా
గణయేత్ -లెక్కించవలయు-దిక్షు- ప్రాగాదిదిక్కులయందు-క్రమాత్క్ర
మముగా- ఆయుస్సంపద్వైధవ్యపుత్రాన్ - ఆయుష్యము-సంపదను విధ
వరికము-లేకపోవుటయును - పుత్రాన్ - పుత్రసంతానమును - వినిర్దిశే
తు - నిర్దేశింప వలశినది - విదిక్షు - విదిక్కులయందు - క్రమాత్క్రమము
గా-క్షతరోగార్తిమరణాని-క్షత-గాయమును-రోగ-వ్యాధినిన్ని - ఆర్తి-పీడ
నున్ను-మరణాని-మృతినిన్ని - వదేతు-చెప్పవలయుననుట॥ ... .*

రజస్వలాశుద్ధిః

శ్లో॥ ప్రథమేహని చండాలీద్వితీయేపతితాస్మృతా-తృతీయేరజకీప్రో
క్తాచతుర్థేశూద్రికాభవేత్॥ టీక॥ రజస్వలా-రజోవతియైనకన్యక-ప్రథమే

హాని - మొదటిదినమునందు - చండాలీ-చండాలస్త్రీతుల్యంబైనది-ద్వితీయె రెండవదినమునందు-పతితా-మహాపాతకాభిశస్త నెలతతోసరియైనదియని స్మృతా - స్మరింపబడినది-తృతీయే - మూడవదినమునందు-రజకీ - చాకలవెలం దుకతోసమానమని-ప్రోక్తా-చెప్పంబడినది-చతుర్థేనాలవదినమునందు-శూ ద్రీకా.శూద్ర స్త్రీసమురాలు భవేతు - అగుననుట॥ ... .*

శ్లో॥ పంచమేహనిశుద్ధాస్యాద్ధవ్యకవ్యాదికర్మసు। చతుర్థేహని భర్తు స్స్యాచ్ఛుద్ధాసంభోగకర్మణి॥టీ॥ రజస్వలా - ప్రథమరజోవతియైనకన్యక-పం చమేహని - ఐదవదినమునందు - హవ్యకవ్యాదికర్మసు- దేవకార్య పితృకర్మ ములవిషయమై-శుద్ధా-పరిశుద్ధురాలు- స్యాతు - అగును-చతుర్థేహని-నా లుగవదినమునందు-భర్తుః - పెనిమిటికి - సంభోగకర్మణి-సురతకర్మయందు శుద్ధా-స్నానముచేతశుచిర్భూతురాలు-స్యాతు - అగుననుట॥ ... ... *

నారదీయె.

శ్లో॥ రజస్వలాయదిస్నాతాపునరేవరజస్వలా। అష్టాదశదినాదర్వాగ శుచిత్వంనవిద్యతే॥టీ॥ రజస్వలా- బహిష్టయైనస్త్రీ- స్నాతా-స్నానముచే తశుచియై-పునరేవ-తిరుగ-రజస్వలాయది-రజస్సుచేనొందినట్లైతే - అష్టాద శదినాదర్వాక్- పదునేనిమిదిదినంబులలోగా - అశుచిత్వం - అపవిత్రత- నవిద్యతే - లేకపోవుచున్నది యనగా బహిష్టయైనస్త్రీ దిరుగబదునేనిమి దిదినములలోగా బయిటనుండెనేనియు - వాచిన్నది- స్నానమాత్రముచేత బవిత్రురాలగుచుండుగానియపవిత్రురాలుగాదనితాత్పర్యము॥ ... ...*

శ్లో॥ ఏకోనవింశతేరర్వాగేకాహంస్యాత్తదూర్ధ్వతః। వింశత్యుత్తరకా లేతుత్రిరాత్రంతుశుచిర్భవేతు॥టీ॥ ఏకోనవింశతేరర్వాక్-పందొమ్మిదిదిన ములలోపలవైతె - ఏకాహం ఒకదినము-స్యాతు - అగును-తదూర్ధ్వతః- అ పందొమ్మిదిదినములకుపైనను-వింశత్యుత్తరకాలేతు- ఇరువదిదినంబులకుమి గిలినకాలంబునందైతే - త్రిరాత్రం- మూడుదినములయందు- శుచిః- పరిశు ద్ధురాలు-భవేతు - అగుచున్నది- అనగాబందొమ్మిదిదినములలోగా దిరుగర జోవతియయ్యెనేనియొక దినముచేతఁ బరిశుద్ధురాలగుననియు నిరువదిది నంబులకనంతరకాలంబునం దయ్యెనేనిమూడురాత్రులచే శుచిర్భూతురాల గుననియునెరుంగవలయుననుట॥ ... ... *

నిషేక ప్రకరణమ్.

శ్లో॥ విష్ణుప్రజేశరవిమిత్రసమీరపౌష్ణమూలోత్తరావరుణభాని నిషేకకార్యే । పూజ్యాని పుష్యవసుశీతకరాశ్వి చిత్రాదిత్యాశ్చ మధ్యమఫలా విఫలాస్స్యురన్యే ॥ టీక ॥ నిషేకకార్యే-పునస్సంధానప్రయోజనమునందు-విష్ణుప్రజేశరవిమిత్రసమీరపౌష్ణమూలోత్తరావరుణభాని-శ్రవణరోహిణీహస్తానూరాధాస్వాతీరేవతీమూలోత్తరోత్తరాషాఢోత్తరాభాద్ర శతభిషఙ్నక్షత్రములు-పూజ్యాని-పూజింపతగినవి-యనగా మంచినక్షత్రంబులు-పుష్యవసుశీతకరాశ్విచిత్రాదిత్యాశ్చ-పుష్యధనిష్ఠమృగశీర్షాశ్వినీ చిత్తాపునర్వసు-నక్షత్రంబులు-మధ్యమఫలాః మధ్యమఫలదాయకంబులు అనగా మధ్యమనక్షత్రంబులు-అన్యే-తత్పూర్వోక్తనక్షత్రంబులన్నియు-విఫలాః-విగతఫలంబులుగలవి-యనగా నధమనక్షత్రంబులనుట ॥... ... ... *

శ్లో॥ షష్ఠ్యష్టమీ పంచదశీశ్చతుర్థీం చతుర్దశీమప్యుభయత్ర హిత్వా శేషాశ్శుభాస్స్యుస్తిథయో నిషేకే వారాశ్శశాంకార్యసితేందుజానామ్ ॥ టీక॥ షష్ఠ్యష్టమీ-షష్ఠ్యష్టములను-పంచదశీ-పూర్ణిమను-చతుర్థీం-చవితిని-చతుర్దశీమపి-చతుర్దశినిన్ని-ఉభయత్ర-శుక్లకృష్ణపక్షంబులు రెంటియందును-హిత్వా-పరిత్యజించి-శేషాః-మిగిలిన-తిథయః-తిథులున్ను-శశాంకార్యసితేందుజానాం-చంద్రగురుశుక్రబుధులయొక్క-వారాశ్చ-వారములున్ను నిషేకముహూర్తమునందు శుభాః-శుభకరంబులు-స్యుః-అగుచున్నవి॥

శ్లో॥ వృషమిథునకుళీరసింహకన్యాతులఘటచాపఝషాశ్శుభం వహంతి యాతి శుభంఫలశాలినోనుకూలే నిధనవిశుద్ధియుతే నిషేకకార్యే ॥ టీ॥ నిషేకకార్యే నిషేకప్రయోజనమునందు-నిధనవిశుద్ధియుతే-అష్టమశుద్ధితోగూడిన ముహూర్తము-అనుకూలేయది-అనుగుణంబైనటులైతె శుభఫలశాలినః-శుభఫలంబులచేతనొనరుచుండు-వృషమిథునకుళీరసింహకన్యాతులఘటచాపఝషాః-వృషభమిథునకర్కటకసింహకన్యాతులాకుంభధనుర్మీనరాసులు శుభమ్-మంగళములువహింపవహించుచున్నవి-యనగా నీచెప్పబడినలగ్నంబులు నిషేకముహూర్తవిషయమై శుభకరంబులనియెరుంగవలయుననుట॥

పుంసవనమ్.

శ్లో॥ కుర్యాత్పుంసవనప్రసిద్ధవిషయే మాసే తృతీయేథవా పశ్యంస్త్రీతతనౌ తు పౌరకిరణే పుష్యేథవా వైష్ణవే । హిత్వా కర్కటకన్యయుగ్మ మఖిలే

వ్యాన్యేష్వరిక్తే౽థాశుద్ధే నైధనధామ్ని శుక్రశశభృద్విజ్ఞ్యంత్రిణావాసరే॥
టీ॥ ప్రసిద్ధవిషయే - స్పష్టగర్భచిహ్నయైన - తృతీయేమాసే మూఁడవమా
సమునందు - కుహాంతికరణే - చంద్రుఁడు - పుష్యే - పుష్యమీ - నక్షత్రమం
దైనను - అథవా అటుగాకయుండినన్ వైష్ణవే - శ్రవణమందైనను - స్థితత
నౌసతి - ప్రకాశించుచుండుశరీరముగలవాఁడగుచుండగా - కర్కటకన్యాయు
గ్మం కటకకన్యామిథునరాసులను - హిత్వా - విడిచి - అన్యేషు - ఇతరములై
న - అఖిలేషు - సమస్త రాసులయందును - నైధనధామ్ని - లగ్నాపేక్ష -
చే నెనిమిదవస్థానము శుద్ధే సతి - గ్రహవర్జితంబగుచుండగా - అరిక్తే తిథౌ
అరిక్తతిథులయందును - శుక్రశశభృద్విజ్ఞ్యంత్రిణాంవాసరే - శుక్ర సోమ -
బుధగురువారములయందును ధవః - పెనిమిటి - పశ్యన్ - చూచుచున్నవా
డగుచును - పుంసవనం - పుంసవనంబను కర్మ - కుర్యాత్ - చేయవలసినది॥

సీమంతమ్

శ్లో॥ చతుర్థషష్ఠాష్టమమాసభేదే భర్త్రాద్యగర్భే ప్రథమం విధేయమ్ సీ
మంతకర్మ ద్విజభామినీనాం మాసేష్టమే విష్ణుబలం చ కుర్యాత్ ॥ టీ॥ ఆద్యగ
ర్భే - ప్రథమగర్భంబునందు - చతుర్థషష్ఠాష్టమమాసభేదే నెలనాలవదైనను - ఆ
రవనెలదైనను - యెనిమిదవనెలదైనను - భర్త్రా - పెనిమిటిచేత - సీమంతక
ర్మ - సీమంతంబనుకర్మము ప్రథమం - ముఖ్యముగా - విధేయం చేయఁదగినది -
అష్టమేమాసే ఎనిమిదవమాసమునందు - ద్విజభామినీనాం - బ్రాహ్మణస్త్రీ
లకు - విష్ణుబలించ గర్భసంరక్షణార్థంబుగా విష్ణుదేవతాబలినిన్ని - కు
ర్యాత్ - సేయవలయుననట॥ ... ... *

నక్షత్రవారాదయః

శ్లో॥ సీమంతే౽దితిహస్తాదితిహరిశశభృత్త్వాష్ట్రమూలోత్తరాఖ్యాః | పక్ష
చ్ఛిద్రాంశ్చరిక్తాః పితృతిథిమపహాయాథవారాస్త్వశస్తాః | సింహాళిధ్వ
జయుత్వాశుభఫలబహుళా రాశయోవ్యంశకాని క్రూరాస్సుస్త్రీతరోచి
ర్గురుబుధధిషణానాంశుభద్రేక్కాణే॥ టీ॥ సీమంతే - సీమంతకర్మంబునందు తి
ష్యహస్తాదితిహరిశశభృత్త్వాష్ట్రమూలోత్తరాఖ్యాః - పుష్యహస్త - పునర్వసు
శ్రవణమృగశీర్ష - రేవతీ రోహిణ్యుత్తరాత్రయ మూల ఉత్తరాషాఢ నక్షత్రంబులును -
పక్షచ్ఛిద్రాంశ్చ - పక్షచ్ఛిద్రతిథులును - రిక్తాః రిక్తతిథులును - పితృతిథిం
అమావాస్యను - అపహాయ - విడిచి - అపరాః శేషములైన తిథులు ప్రశస్తాః -

ప్రసిద్ధంబులైనవి-స్యుః-అగుచున్నవి-సింహాళీ-సింహవృశ్చికరాసులను-వర్జయిత్వా-పరిత్యజించి-అన్యే-ఇతరములైనశుభఫలబహులా-శుభఫలంబుల చేతనధికంబులగు-గోళయోపి-రాసులను-అంశకాన్ని ఈ చెప్పినరాశ్యంశములున్ను-సీతరోచిర్వర్గాకుబుధధిపణానాం-సోమశుక్రబుధగురుసంబంధములైనవారములున్ను-అష్టమేవిశుద్ధేపి-సీమంతలగ్నంబునకెనిమిదవయిల్లు గ్రహవర్జితంబగుచు నుండగా-శ్రేష్ఠాః-ఉత్తమంబులు-స్యుః-అగుచున్నవియనుట॥ ... ...*

శ్లో॥ శుభగ్రహేషు ధీధర్మకేంద్రేష్వరిభవత్రిషు। పాపేషు షట్సుచంద్రోంత్యనిధనాత్మాదివర్జితః॥ టీ॥ శుభగ్రహేషు-సౌమ్యగ్రహములు-ధీధర్మకేంద్రేషు-కోణకేంద్రములందుండగాను-పాపేషు-క్రూరగ్రహమును-అరిభవత్రిషు-షష్ఠలాభతృతీయస్థానములయందుం బొందియుండగానున్ను-చంద్రః-చంద్రుడు-అంత్యనిధనాత్మాదివర్జితః-ద్వాదశాష్టమజన్మములయందుండనివాడై షట్సుం-ఈ వెనకం జెప్పినకేంద్రకోణతృతీయషష్ఠలాభస్థానంబులయందుండవలయు ననుట॥ ... ...*

శ్లో॥ సీమంతలగ్నాదేకోపి క్రూరః పంచాష్టరిఃఫగః। యదిసీమంతినీం హన్యాత్తద్గర్భం వానసంశయః॥ టీక॥ సీమంతలగ్నాత్-సీమంతలగ్నమువల్ల-ఏకః-క్రూరోపి-ఒకానొక-క్రూరగ్రహంబున్ను-పంచాష్టరిఃఫగోయది-పంచమాష్టమద్వాదశస్థానంబులనొంది యుండెనేని-సః-ఆపాపగ్రహము-సీమంతినీమ్-గర్భిణిస్త్రీనైనను-తద్గర్భంవా-ఆగర్భిణీగర్భంబునైనను-హన్యాత్-కొట్టుచున్నది-నసంశయః-సంశయంబు లేదనుట॥ ... ...*

ఏకవింశతిమహాదోషనిర్ణయః.

శ్లో॥ ఆద్యః పంచాంగశుద్ధిస్స్యాద్ద్వితీయ స్సూర్యసంక్రమః। తృతీయః కర్తరీదోషశ్చంద్రష్టష్టాష్టరిఃఫగః। ఉగ్రయో ద్వాస్తంగే యోగశుద్ధిరహితో దుర్ముహూర్తజః। గండాంతంపాపషడ్వర్గం భృగుషట్కం చజాష్టమమ్। దంపత్యోరష్టమంలగ్నం రాశౌవిషఘటీభవేత్। దునవాంశో వారదోషః ఖార్జూరికసమాంఘ్రికమ్। గ్రహణోత్పాతభం క్రూరవిద్ధర్క్షం క్రూరసంయుతమ్। అకాలగర్జితంవృష్టిర్మహాపాతస్తథైవచ। మహాదోషా అమీచైషాం ఫలవక్ష్యే పృథక్పృథక్॥ టీ॥ పంచాంగశుద్ధిః పంచాంగశుద్ధియనుపేరుగలదోషంబు ఆద్యః ౧ = సూర్యసంక్రమః - సూర్యసంక్రమణము - ద్వితీయః - కర్త

రిదోషః -కర్తరిదోషముతృతీయః - ౩ శంద్రషష్ఠాష్టరిషగః -షష్ఠాష్టరిషగ చంద్రదోషము -౪ ఉదయాస్తాంశశుద్ధి - ఉదయాస్తశుద్ధియనుదో షము -౫ దుర్ముహూర్తజః-వారజనితదుర్ముహూర్తదోషము - ౬ గండాం తం -గండాంతదోషము- ౭ పాపషడ్వర్గం- క్రూరగ్రహషడ్వర్గము - ౮ భృగుషట్కం భృగుషట్కము ౯ కుజాష్టమం - కుజాష్టమము ౧౦ దంపత్యో రష్టమంలగ్నం - దంపత్యష్టమలగ్నదోషము-౧౧ రాశిర్విపర్ఘటి-రాశివిష ఘటికా॥ దోషము - ౧౨ కునవాంశ -కునవాంశము -౧౩ - వారదోషః- వారజనితదోషము-౧౪ -ఖార్జూరికసమాంఘ్రిభమ్-ఖార్జూరచక్రసమాం ఘ్రిభదోషము ౧౫ గ్రహణోత్పాతభం - గ్రహణోత్పాతదోషము -౧౬- క్రూరవిద్ధర్క్షం - క్రూరగ్రహవిద్ధనక్షత్రదోషము - ౧౭ -క్రూరసం యుతం- క్రూరసంయుతదోషము-౧౮- అకాలగర్జితంవృష్టి - అకాలగర్జి తవృష్టిదోషము-౧౯ మహాపాతః - వ్యతీపాతవిర్గమాదిమహాపాతాదిదోషము- ౨౦-వైధృతి -వైధృతిదోషము - ౨౧ - అమీ -ఈచెప్పినదోషము -మహాదో షాః- ఏకవింశతి మహాదోషంబులు- ఏషాం-ఇట్టియేకవింశతి మహాదోషం బులయొక్క - ఫలం - ఫలమును పృథక్ పృథక్ - వేరువేరుగా - వక్ష్యే- ముందు చెప్పంబోవుచున్నానని గ్రంథకర్తకన్వయంబనుట॥ .. ..*

పంచాంగశుద్ధిదోషస్వరూపం.

శ్లో॥ తిథివారంచనక్షత్రంయోగంచకరణంతథా-ఏతత్పంచశుభంచైవ పంచాంగంశుద్ధిముద్భవేత్ -యస్మిన్పంచాంగజోదోషసలగ్నంపరివర్జయేత్॥ టీక॥ తిథివారంచ - తిథివారములున్ను -నక్షత్రనక్షత్రమున్ను - యోగంచ యోగమున్ను - తథా అప్రకారము -కరణం -కరణమున్ను-ఏతత్పంచ-యీ యైదును -శుభంచైవ -శుభకరములైతే - పంచాంగం అశుభతిథివారన క్షత్రయోగకరణస్వరూపంబైనపంచాంగము - శుద్ధిమత్ -శుద్ధిగలది-భవే త్ -అగుచుండును -యస్మిన్ ఏముహూర్తంబునందు పంచాంగజోదోషః- పంచాంగదోషముసంప్రాప్తంబగునో-తల్లగ్నం -అపంచాంగదోషగ్రస్తం బైనలగ్నము-పరివర్జయేత్ విడవవలెను చున్నది యనగా - తిథివారనక్ష త్రయోగకరణంబులెప్పుడు శుభకరంబులుగావలెయుననట .. *

శ్లో॥ దినమాత్రిద్యుస్పృకే వేధేక్రాంతిలెప్పైప్ర స్తథైవచ। ఏతేపంచవి ధాదోషాఃపంచాంగదశదోషజాః॥ టీ॥ దినమాత్రిద్యుస్పృకే - దినత్రయం

త్రిమృత్యుప్రభృతులున్ను - వేధే - వేధలున్ను - క్రాంతే - క్రాంతలున్ను - తథై
వ - ఆప్రకారము - ప్రై ప్రశ్చ - వై ప్రయును - ఏతే - ఈ చెప్పిన - పంచవిధాః -
ఐదువిధంబులైన - దోషాశ్చ - దోషములున్ను - పూర్వశ్లోకమునందు జెప్ప
బడినయైదుదోషములున్ను గల యీవుపడియున్ను - పంచాంగదశదోషజాః - పం
చాంగదోషంబులని పేరొనంబడుచుండునవియనుట॥ ... ...*

సూర్యసంక్రాంతిదోషః.

శ్లో॥ త్యాజ్యాస్సూర్యస్యసంక్రాంతేః పూర్వతః పరతస్సదా। వివాహా
దిషు కార్యేషు నాడ్యష్షోడశషోడశ॥ టీ॥ సూర్యసంక్రాంతేః - సూర్యసంక్ర
మణప్రవేశకాలంబునకు - పూర్వతః - పూర్వమందును - పరతఃపరమునందును
షోడశషోడశ - పదియాఱుపదియాఱయిన - నాడ్యః - ఘటికలు వివాహాదిష్వ -
వివాహము మొదలైన, కార్యేషు - సకలశుభ కార్యంబులయందును - సదా
ఎల్లప్పుడు - త్యాజ్యాః - పరిత్యజింపఁదగినవి యనగా నిది సూర్యసంక్రమణ
దోషంబనుట॥ ... . *

కర్తరీదోషః.

శ్లో॥ లగ్నాంతముఖయోః పాపవక్రయోశ్శుభయోనయోః। సాకర్తరీ
తివిజ్ఞేయా సంపత్కోశక్షయకరీ॥ టీ॥ లగ్నాంత్యముఖయోః - వివాహముహూ
ర్తంబునకు ద్వాదశద్వితీయస్థానంబులయందు - పాపవక్రయోః - వక్రించిన
క్రూరగ్రహంబులు - శుభయోనయోః - శుభగ్రహసంబంధముగలిగినప్పటి
కిన్ని - స్థితయోశ్చేత్ - ఉండెనేని - సా - అది - కర్తరీతి - కర్తరిదోషమునంబడు
నట్టిదోషము సంపత్కోశః - వధూవరులకు - క్షయకరీ - క్షయముగల్గించెడు
కర్తరియని - జ్ఞేయా - తెలియందగినదియనుట॥ .. .. *

శ్లో॥ కర్తరీదోషదుష్టంయల్లగ్నంతత్పరివర్జయేత్ - యదిసౌమ్యగ్రహై
ర్యుక్తంగుణైస్సర్వైస్సమన్వితమ్॥ టీ॥ కర్తరీదోషదుష్టం - కర్తరిదోషము
చేతదూషింపంబడిన - యల్లగ్నం - ఏలగ్నమో - తత్ - ఆలగ్నము - సౌమ్య
గ్రహైర్యుక్తంయది - శుభగ్రహంబులంగూడియుండెనప్పటికిని - సర్వైః - సమ
స్తంబులైన - గుణైః - గుణంబులుతోడ సమన్వితంయది - సంయుక్తంబైనప్ప
టికిని పరివర్జయేత్ - వివాహాదిశుభకార్యములయందు - బరిత్యజింపవల
యుననుట॥ ... ... *

షష్ఠాష్టరిఃఫగచంద్రదోషః.

శ్లో॥ షడష్టరిఃఫగే చంద్రే లగ్నే దోషస్స్వసంజ్ఞితః। తల్లగ్నం వర్జయేద్యత్నా జ్జీవశుక్రసమన్వితమ్॥ టీ॥ యస్మిన్ కాలగ్నే - ఏలగ్నమునందు - చంద్రే - చంద్రుండు - షడష్టరిఃఫగే సతి - షష్ఠాష్టమవ్యయస్థానంబుల నొంది యుండగా - స్వసంజ్ఞితః - తవసంజ్ఞగల - దోషః - దోషంబుగలుగుచున్నదో - తల్లగ్నం - అట్టి చంద్రషష్ఠాష్టరిఃఫగదోషగ్రస్తంబైన లగ్నమును - జీవశుక్రసమన్వితమపి - గురుశుక్రసహితంబైనప్పటికిన్ని - యత్నాత్ - ప్రయత్నమువల్ల - వర్జయేత్ పరిత్యజించవలయుననుట॥ ... .*

సగ్రహచంద్రదోషః.

శ్లో॥ శశాంకే గ్రహసంయుక్తే దోషస్సగ్రహసంజ్ఞితః। తస్మింత్సగ్రహదోషే తు వివాహం నైవ కారయేత్॥ టీ॥ శశాంకే చంద్రుండు - గ్రహసంయుక్తే - శుభపాపగ్రహాన్యతరగ్రహంబులతోడ గూడియుండెనేని - సగ్రహసంజ్ఞితః - చంద్రసగ్రహంబనుపేరుగలదోషః - దోషము - తస్మిన్ - సగ్రహదోషే తు - ఆ సగ్రహదోషమునందైతే - వివాహం - ఉద్వాహముం - నైవ కారయేత్ - చేయవలయునది గాదనుట॥ .. .. *

ఉదయాస్తశుద్ధిః.

శ్లో॥ లగ్నలగ్నాంశకౌ స్వస్వపతినా వీక్షితౌ యుతౌ। న చేదన్యోన్యపతినా శుభమిత్రేణ వా తథా॥ వ్యత్యయశ్చేత్తథా మృత్యుస్తాభ్యాం సప్తోదయాంశకా। ఏవం యుతౌ మృత్యుకరౌ క్రూరగ్రహయుతౌ యథా॥ టీ॥ లగ్నలగ్నాంశకౌ - వివాహలగ్నమున్ను లగ్ననవాంశమున్ను - స్వస్వపతినా - స్వస్వలగ్ననవాంశాధిపతులచేత వీక్షితౌ - చూడబడినట్టైనన్ను - యుతౌ - కూడుకొనినట్టైనను ండవలయు - తథా - ఆ ప్రకారము - న చేత్ - కాకయుండిన - అన్యోన్యపతినా - పరస్పరాధిపతులచేతనైన - శుభమిత్రేణవా - శుభగ్రహములచేతనైన - మిత్రులచేతనైనను - వీక్షితయుతమ్ములైయుండవలయు - వ్యత్యయశ్చేత్ - పూర్వముకంటె విపరీతమంబైనట్లైతే - తదా - అప్పుడు - తాభ్యామ్ - ఆలగ్ననవాంశములవల్ల - మృత్యుః - మృత్యువు సంభవించుచున్నది - సప్తోదయాంశకా - వివాహలగ్నంబునకు సప్తమలగ్న తన్నవాంశంబులు - ఏవం యుతౌ - వెనుక చెప్పినరీతిగా శుభమిత్రాదిగ్రహంబులతోడం గూడియుండెనేని - క్రూరగ్రహయుతౌ యథా - పాపగ్రహయుక్తములైన వానివంబలె - మృత్యుకరౌ

మృత్యుప్రకంబులైనవి -భవేత్ - అగుచున్నవి అనగా వివాహలగ్నవిషయ
మైలగ్నాధిపతిబలవంతుడై లగ్నమందుండవలయునట్లు గాకుండినా శుభమి
త్రగ్రహంబులలో నేదియైననొకటి లగ్నమందుండినగాని లేక చూచిగాని
యుప్పియుండవలసినది - ఆప్రకారమైన ప్రథమాధిపతియును బలములైనస్థాన
ములయందుండవలయు లేదాయుచ్చమిత్రస్వక్షేత్రాదులయందైననొకరి
యుండవలయునని తాత్పర్యము॥ ... ... *

దుర్ముహూర్తవిషయః.

దివాముహూర్తాని

శ్లో॥ రుద్రాహిమిత్రపితరో వసువారివిశ్వే వేదోవిధిశ్శతమఖః పురు
హూతవహ్నీ-నక్తంచరాఖ్యవరుణార్యమయోనయశ్చ ప్రోక్తం దినస్యదశ
పంచదివాముహూర్తమ్ ॥ టీ॥ రుద్రాహిమిత్రపితరః రుద్రాహిమిత్రపితృ
సంజ్ఞికంబులనియు వసువారివిశ్వే-వసువారివిశ్వేదేవతలనియు వేదం బనియు
విధిః విధియనియు -శతమఖః -శతమఖంబనియు పురుహూతవహ్నీ పురుహూ
తవహ్నులనియు -నక్తంచ రాఖ్య వరుణార్యమయోనయశ్చ -రాక్షసవా
రుణార్యమాగంబులనియు -దశపంచ -ఈపదియేనున్ను -దినస్య-దినము యొక్క-
దివా-పగటియందు -ముహూర్తంబులనియెరుంగునది ... ... *

రాత్రిముహూర్తాని.

శ్లో॥ నిశాముహూర్తాగిరిశాజపాదాహిర్బుధ్న్యపూషాశ్వియమాగ్న
యశ్చ విధాతృచంద్రాదితిజీవవిష్ణుతిగ్మద్యుతిత్వష్టృసమీరణాశ్చ॥ టీ॥ గిరిశా
జపాదాహిర్బుధ్న్యపూషాశ్వియమాగ్నయశ్చ - గిరిశాజపాదాహిర్బు
ధ్న్యపూషాశ్వియ మాగ్నినామకంబులనియు - విధాతృచంద్రాదితిజీవవి
ష్ణుతిగ్మద్యుతిత్వష్టృసమీరణాశ్చ-విధాతృచంద్రాదితిజీవవిష్ణుతిగ్మద్యుతిత్వ
ష్టృసమీరణంబులనియు- నీపదియేనును నిశాముహూర్తాని రాత్రిముహూర్తం
బులగుచున్నవి-యనగా రెండుఘటికల కాలము ముహూర్తంబని యెరింగివె
న్నిటుండి యీలెక్క ముహూర్తంబు నిశ్చయించవలసియుండునో యీకాలంబున
వరుసగా వెనుక చెప్పిన లెక్క ప్రకారం బెంచగా నైనముహూర్తంబుఫలాని
ముహూర్తంబని తెలిసియట్టి ముహూర్తంబులలో భగణం బ్రాగ్నిఅహిర్దైత్యా
ష్పరౌద్ర పిత్ర - ఈయారు ముహూర్తంబులు కొరగానివియనియు-కడమము
హూర్తంబులు శుభంబులనియు రాత్రిముహూర్తంబులలో రౌద్ర అజాం

ఘ్రియకు అగ్ని - యీనాలుగుముహూర్తంబుల మంచివి గావని మిగిలినవి దనకొంకుముహూర్తములు మంచివియనియు తెలియవలయుననుట॥ .. *

వారజనితదుర్ముహూర్తాః.

శ్లో॥ అర్యమ్ణో ర్కే తుహినకిరణే రాక్షసబ్రహ్మసంజ్ఞౌ పిత్రాగ్నేయౌ క్షితిసుతదినే చంద్రపుత్రే భిజిచ్చ। పైత్ర-బ్రాహ్మౌ భృగుసుతదినే రాక్షసాప్యౌచ జీవే। భౌజంగేశౌ సవితృజదినే వర్జనీయా ముహూర్తాః ॥ టీ ॥ అర్కే-ఆదివారమునాడు-అర్యమ్ణః-అర్యమముహూర్తమును-తుహినకిరణే సోమవారమునాడు - రాక్షసబ్రహ్మసంజ్ఞౌ - రాక్షస బ్రాహ్మముహూర్తంబులు రెండును -క్షితిసుతదినే - అంగారకవారమునాడు పిత్రాగ్నేయౌ-పితృవహ్ని ముహూర్తంబులు రెండును - చంద్రపుత్రే - బుధవారమునాడు-అభిజిచ్చ అభిజిన్ముహూర్తమున్ను-జీవే-గురువారమునాడు -రాక్షసాప్యౌచ -రాక్షసోదకముహూర్తంబులు రెండును - భృగుసుతదినే - శుక్రవారమ్మునాడు పైత్రబ్రాహ్మౌ పితృబ్రహ్మముహూర్తంబులు రెండును సవితృజదినే- శనివారంబున-భౌజంగేశౌ-భుజంగేశాన ముహూర్తంబులు రెండును-ఇవిముహూర్తాః-వారజనితదుర్ముహూర్తంబులుగాన వియన్నియువర్జనీయాః వివాహాదిశుభకార్యములయందు విడిచిపెట్టఁదగినవియనియెరుంగవలయు॥ ... *

శ్లో॥ అహస్సు-రాదివారేషు యే ముహూర్తాస్తు నిందితాః। వివాహాదిషు తే వర్జ్యా అపి లక్షగుణైర్యుతాః ॥ టీ ॥ అహస్సు-రాదివారేషు -భానువారాదివారములయందు -యేముహూర్తాస్తు - ఏముహూర్తంబులైతే-నిందితాః-నిందింపబడినవో తే ఆదుర్ముహూర్తంబులు-లక్షగుణైర్యుతాఅపి-లక్షగుణంబులతోడఁ గూడియున్నప్పటికి - వివాహాదిషు - పాణిగ్రహణాదులయందు వర్జ్యాః విడువఁదగినవియనుట॥ ... ... *

గండాంతదోషతిథిగండం

శ్లో॥ పూర్ణానందాఖ్యయోస్తిథ్యోస్సంధౌ నాడీచతుష్టయమ్। గండాంతం మృత్యుదం జన్మయాత్రోద్వాహవ్రతాదిషు॥ టీ॥ పూర్ణానందాఖ్యయోః- పూర్ణనందల- నుపేరుగల-తిథ్యోః- తిథులయొక్క- సంధౌ-సంధియందు - నాడీచతుష్టయమ్ పూర్ణతిథ్యంతంబునందు రెండుగడియలును-నందతిథ్యాదియందు - రెండుగడియలున్నుగలసి నాలుగుగడియలపర్యంతంబైన

సంధికాలంబు - గండాంతం గండాంతదోషంబనంబడు నట్టిదోషము- జన్మయాత్రోద్వాహవ్రతాగమ జనన యానవివాహోపనయనాదులయందు మృత్యుప్రదమ్ మృత్యుప్రదంబు-అసంగా- నట్టిగండాంతకాలమునందు నెట్టి శుభకార్యములు చేయవలదు సుమనుట॥ .. .. *

లగ్నగండం,

శ్లో॥ కుళీరసింహయోః కీటచాపయోర్మీనమేషయోః। గండాంతమంతరాళం స్యాద్ఘటికార్ధం మృతిప్రదమ్॥ టీ॥ కుళీరసింహయోః-కటకసింహంబుల యొక్కయు- కీటచాపయోః- వృశ్చిక ధనుస్సుల యొక్కయు - మీనమేషయోః -మీనమేషములయొక్కయు- అంతరాళం-మధ్యమము -ఘటికార్ధ గడియన్నరయగు కాలము-గండాంతం-లగ్నగండాంత దోషమనంబడు- ఇట్టి దోషము మృతిప్రదం- శుభకార్యంబులయందు మరణకరంబనుట॥ .. *

నక్షత్రగండాని.

శ్లో॥ సార్పేంద్రపౌష్ణభేష్వంత్యషోడశాంశా భసంధయః। తదగ్రభేష్వాద్యపాదే పంచగండాంతసంజ్ఞకాః॥ టీ॥ సార్పేంద్రపౌష్ణభేషు-ఆశ్రేష జ్యేష్ఠ -రేవతీనక్షత్రంబులయందలి- అంత్యే- నాలవపాదములయందును తదగ్రభేషు - ఆనక్షత్రంబులకు మొదటివియైన- మఖమూలాశ్వినీ తారలయందలి - ఆద్యపాదే- ప్రథమపాదములయందును - షోడశాంశాః-నాలుగు గడియల పరిమితంబులైన భసంధయః నక్షత్రసంధికాలములు పంచగండాంతసంజ్ఞకాః- పంచగండాంతంబులను సంజ్ఞలచే నొప్పుచుండుననుట॥ ... *

షష్ట్యంశ లక్షణము పూర్వమందుఁ జెప్పబడి యున్నదిగనుకనిచ్చట దానిని వివరించలేదు వివాహాదులయందు పాపషష్ట్యంశంబు గాక శుభగ్రహషష్ట్యంశంబునగ్రహింపవలయుననుట॥ .. .. *

భృగుషట్కః-

